RNI NO.APTEL / 2013 /50370

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

# జనంసాక్షి

www.janamsakshi.org

31.05.2024 శుక్రవారం | సంపుటి : 10 సంచిక : 321 | పేజీలు : 12 వెల: రూ. 4/-

Follow :

తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్




ప్రకటనల కోసం సంప్రదించండి
9848 328 698









## మరో ఉపద్రవం

- చైనాలో మరో కొత్త వైరస్.. !
- సోకితే 3 రోజుల్లోనే మరణం!!
- హెబీ మెడికల్ యూనివర్శిటీ శాస్త్రవేత్తలు వెల్లడి

*2020లో కరోనా మహమ్మారి ప్రపంచమంతా వణికించింది. ఈ వైరస్ తో లక్షలాది మంది ప్రాణాలు కోల్పోయారు. కొంతమంది శాస్త్రవేత్తలు ముందుకు వచ్చి చైనాలోని వుహాన్ ల్యాబ్ నుండి కరోనా వైరస్ ఉద్భవించిందని చెప్పారు.*

11



## జమ్ము-కాశ్మీర్‌లో ఘోర ప్రమాదం

- 150 అడుగుల లోయలో పడిపోయిన బస్సు!
- 22 మంది మృతి, 40 మందికి తీవ్ర గాయాలు
- రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని మోదీ దిగ్భ్రాంతి
- మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి

9



## నైరుతి బిరబిర

- కేరళతో పాటు ఈశాన్యంలో నైరుతి ప్రవేశం
- కేరళలో మొదలైన భారీ వర్షాలు...
- 14 జిల్లాల్లో ఎల్లో అలర్ట్
- వారంలోగా తెలుగు రాష్ట్రాల్లోకి
- ఈ ఏడాది సమృద్ధిగా వర్షాలు
- చల్లటి కబురు అందించిన వాతావరణ శాఖ

# తెలంగాణ అవతరణ ఉత్సవాలకు సోనియా





## సోనియా కార్యాలయం నుంచి సీఎం ఆఫీసుకు సమాచారం

### రాష్ట్రాన్నిచ్చిన నేత రాక కోసం ఘన ఏర్పాట్లు

హైదరాబాద్ మే 30 (జనంసాక్షి) :
తెలంగాణ రాష్ట్ర దశాబ్ది వేడుకలకు కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీ హాజరుకానున్నారు. ఈ మేరకు సోనియాగాంధీ కార్యాలయం నుంచి సీఎం కార్యాలయానికి సమాచారం అందినట్లు కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. రాష్ట్ర అవతరణ వేడుకలకు హాజరు కావాలని ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా ఢిల్లీ వెళ్లి సోనియాగాంధీని ఆహ్వానించారు. అయితే సోనియాగాంధీ పర్యటనకు సంబంధించిన పూర్తి షెడ్యూల్ రావాల్సి ఉందని కాంగ్రెస్ నాయకులు చెబుతున్నారు. దశాబ్ది ఉత్సవాలకు హాజరుకానున్నట్లు సోనియాగాంధీ ప్రభుత్వానికి సమాచారం ఇచ్చినట్లు తెలుస్తోంది.

**అమరవీరుల స్థూపం వద్ద నివాళులు**

జూన్ 2న ఉదయం 10.30కి పరేడ్ గ్రౌండ్‌లో జరిగే కార్యక్రమానికి కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ హాజరుకానున్నారు. ముందుగా బేగంపేట విమానాశ్రయంలో దిగిన తరువాత నేరుగా అమరవిరుల స్థూపం వద్దకు చేరుకుని నివాళులు అర్పించనున్నారు. ఆ తరువాత పరేడ్ గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేసిన రాష్ట్ర అవతరణ దినోత్సవంలో పాల్గొననున్నారు. సోనియా గాంధీ రాక నేపథ్యంలో భద్రతాపరమైన ఏర్పాట్లను అధికారులు పరిశీలిస్తున్నారు.



# 'జయ జయహే తెలంగాణ'కు జైకొట్టిన విపక్షాలు

## ఉద్యమంలో మార్మోగిన గీతానికి పదేళ్ల తర్వాత పట్టం

- 13 చరణాలు.. 13.30 నిమిషాల నిడివితో పాట
- ఈ గేయాన్ని జాతికి అంకితం చేయనున్నట్లు సీఎం వెల్లడి
- కేబినెట్, అసెంబ్లీలో చర్చించాకే చిహ్నంపై నిర్ణయం

హైదరాబాద్ బ్యూరో, మే 30 (జనంసాక్షి) :
తెలంగాణ రాష్ట్ర గీతానికి ప్రభుత్వం ఆమోదం తెలిపిందని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. జూన్ 2న జయ జయహే తెలంగాణ గేయం జాతికి అంకితం చేస్తున్నట్లు తెలిపారు. 2.30 నిమిషాలు, 13.30 నిమిషాల నిడివితో జయ జయహే తెలంగాణ గేయం ఉంటుందన్నారు. మూడు చరణాలతో రెండున్నర నిమిషాల నిడివితో సంక్షిప్త గేయమని అన్నారు. ఈ రెండింటినీ రాష్ట్ర గీతంగానే పరిగణిస్తామని సీఎం స్పష్టం చేశారు. సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం, తెలంగామ జాగృత సమితి నేతలతో సమావేశమయ్యారు. సంగీత దర్శకుడు కీరవాణి, ఆయన బృందం జయ జయహే తెలంగాణ గీతాన్ని ఆలపించి వినిపించారు. గీతంలో చేసిన మార్పులను కవి అందె శ్రీ వివరించారు. 13 చరణాలతో ఉన్న పూర్తి గీతం 13 నిమిషాలు ఉంటుందని తెలిపారు. చరణాలు తగ్గించి 2.30 నిమిషాలతో రూపొందించిన గీతాన్ని కూడా వినిపించారు. రెండూ బాగున్నాయని సీపీఐ, సీపీఎం, టీజేఎస్ నేతలు తెలిపారు. ప్రభుత్వం ఖరారు చేసిన రాష్ట్ర అధికార గీతంపైనా కాంగ్రెస్, మిత్రపక్ష నేతలు సంతృప్తి వ్యక్తం చేశారు.

**ఖరారు కాని రాష్ట్ర అధికార చిహ్నం :**

మఖ్దూం మొహినుద్దీన్, కుమురం భీం, షేక్ బందగీ వంటి తెలంగాణ యోధుల పేర్లు కూడా చేర్చాలని కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం నేతలు సూచించగా పరిశీలించాలని కవి అందె శ్రీకి సీఎం సూచించారు. రాష్ట్ర అధికార చిహ్నాన్ని ఇంకా ఖరారు చేయలేదని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. చిహ్నంపై ఎలాంటి భేషజాలు, పంతాలు లేవన్నారు. అందరి సూచనలు తీసుకుంటామని, అవసరమైతే కేబినెట్‌లో, అసెంబ్లీలో కూడా చర్చించాకే మిగతా 2లో..

### వైభవంగా తెలంగాణ

# దశాబ్ది ఉత్సవాలు

- ఉదయం గన్‌పార్క్‌లో అమరులకు నివాళి
- సాయంత్రం ట్యాంక్‌బండ్‌పై కవాతు..లేజర్ షో
- అక్కడే అందెశ్రీ గీతం జయజయహే ఆవిష్కరణ



సర్వాంగ సుందరంగా ట్యాంక్‌బండ్

హైదరాబాద్, మే 30 (జనంసాక్షి) :
తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించ నున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఈసారి ఉదయం, సాయంత్రం రెండు పూటలా ఘనంగా వేడుకలకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. జూన్ 2న ఉదయం 9.30గంటలకు గన్‌పార్క్ లో అమర వీరుల స్థూపం వద్ద తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరులైన వారికి సీఎం రేవంత్ రెడ్డి నివాళులు అర్పిస్తారు. ఉదయం 10 గంటలకు పెరేడ్ గ్రౌండ్‌లో జాతీయ పతాకావిష్కరణ చేస్తారు. పోలీసు బలగాల పెరేడ్, మార్చ్ ఫాస్ట్, వందన స్వీకార కార్యక్రమం ఉంటుంది. తెలంగాణ రాష్ట్ర అధికారిక గీతాన్ని ఆవిష్కరిస్తారు. అనంతరం సోనియా గాంధీ ప్రసంగం, సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగిస్తారు. పోలీసు సిబ్బందికి, ఉత్తమ కాంటింజెంట్లకు అవార్డులను మిగతా 2లో..

## చార్మినార్‌ను చెరిపేయొద్దు

రేవంత్ సర్కార్ మూర్ఖత్వపు నిర్ణయమే : కెటిఆర్




2

### 48 గంటల్లోగా ఇండియా కూటమి

# ప్రధాని అభ్యర్థి ఎంపిక!

**272 సీట్ల కంటే కూటమి ఎక్కువ స్థానాలు గెలుస్తుంది**

**కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్**



న్యూఢిల్లీ, మే 30 (జనంసాక్షి) :
లోక్‌సభ ఎన్నికల్లో ఇండియా కూటమికి ప్రభుత్వ ఏర్పాటుకు కావాల్సిన మెజార్టీ వస్తుందని, 48 గంటలకంటే తక్కువ సమయంలోనే ప్రధాని ఎవరనేది నిర్ణయిస్తామని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ తెలిపారు. ఇండియా కూటమిలో ఎక్కువ సీట్లు గెలుచుకున్న పార్టీ ప్రధాని పదవికి సహజ హక్కుదారుగా ఉంటుందని అభిప్రాయపడ్డారు. ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో జైరాం రమేశ్ పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'ఇండియా కూటమి మెజారిటీకి అవసరమైన 272 సీట్లు కంటే ఎక్కువ స్థానాలను గెలుచుకుంటుంది. కూటమికి మెజార్టీ వచ్చిన తర్వాత, కొన్ని ఎన్ డీఏ పార్టీలు సంకీర్ణం ప్రభుత్వంలో చేరవచ్చు. ఆ పార్టీలను కూటమిలో చేర్చుకోవాలా? వద్దా? అనేది కాంగ్రెస్ మిగతా 2లో..

# దశాబ్ది ఉత్సవాలకు మీరూ.. రండి!

- కేసీఆర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ ఆహ్వానం
- వ్యక్తిగతంగా లేఖ, అధికారులకు ఆదేశం



హైదరాబాద్, మే 30 (జనంసాక్షి) :
మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను జూన్ 2వ తేదీన నిర్వహించనున్న తెలంగాణ దశాబ్ది ఉత్సవాలకు సీఎం రేవంత్ రెడ్డి ఆహ్వానించారు. వ్యక్తిగతంగా లేఖ రాయడంతో పాటు ఆహ్వానాన్ని కూడా ఆయనకు పంపారు. ప్రభుత్వ ప్రొటోకాల్ సలహాదారు హర్కర్ వేణుగోపాల్, డైరెక్టర్ అరవింద్ సింగ్‌లు సీఎం సూచన మేరకు ఆహ్వాన లేఖ, ఆహ్వాన పత్రిక రెండింటినీ తీసుకుని ఫామ్ హౌస్‌కు వెళ్లినట్లు తెలిసింది. జూన్ 2న ఉదయం 10 గంటలకు పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించనున్న తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో పాల్గొనాలంటూ కేసీఆర్‌ను ఆహ్వానించనున్నారు. ప్రభుత్వ ప్రొటోకాల్ సలహాదారుడు హర్కర్ వేణుగోపాల్ ఫామ్‌హౌస్‌కు వెళ్లి స్వయంగా ఆహ్వానాన్ని, సీఎం రేవంత్ రాసిన లేఖను అందజేయనున్నారు.



### విత్తనాలు బ్లాక్ మార్కెట్ చేస్తే

# పిడి చట్టం ప్రయోగం

- గతేడాదికన్నా మించి అందుబాటులో విత్తనాలు
- కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు
- రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా తెలంగాణ అవతరణోత్సవాలు
- కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో సిఎస్ శాంతికుమారి

హైదరాబాద్, మే 30 (జనంసాక్షి) :
రాష్ట్రంలో విత్తనాలను బ్లాక్ మార్కెట్‌లకు తరలించి, కృత్రిమ కొరతను సృష్టించే వ్యాపారులపై పీడీ చట్టం కేసులను నమోదు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి కలెక్టర్లను ఆదేశించారు. రాష్ట్రంలో వానాకాలం పంటలకు విత్తనాల సరఫరా, జూన్ 2వ తేదీన జరిపే రాష్ట్ర అవతరణ ఉత్సవాల నిర్వహణపై జిల్లా కలెక్టర్లతో గురువారం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రస్తుత వానాకాలం సీజన్‌కు సంబంధించి గత సంవత్సరం కన్నా అధిక మొత్తంలో వివిధ రకాల పంట విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉన్నాయని సీఎస్ శాంతికుమారి తెలిపారు. విత్తనాల పంపిణీలో మిగతా 2లో..

# బడికి పోదాం

జూన్ 3 నుంచి19 వరకు బడిబాట

తేదీలను రీ షెడ్యూల్ చేసిన విద్యాశాఖ

ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లు పెరిగేలా చర్యలు



హైదరాబాద్, మే 30 (జనంసాక్షి) :
తెలంగాణ రాష్ట్రము లో బడిబాట కార్యక్రమాన్ని తొలుత జూన్ 1 నుంచి 11వ తేదీ వరకు నిర్వహించాలని భావించింది. కానీ ఈ తేదీలను విద్యాశాఖ రీ షెడ్యూల్ చేసింది. బడి బాటలో భాగంగా స్కూల్ ఏజ్ పిల్లలను గుర్తించి వారిని పాఠశాలల్లో చేర్చేలా చూడాల్సి ఉంటుంది. ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లు పెరిగేలా చూడాల్సి ఉంటుంది. చిన్నారుల ను మిగతా 2లో..

# దేశవ్యాప్తంగా ముగిసిన పార్లమెంటు ఎన్నికల ప్రచారం

## జూన్ 1న జరగనున్న చివరిదశ ఎన్నికలు

- 57 లోక్ సభ నియోజకవర్గాలకు పోలింగ్
- దశాబ్దాల తరవాత పూర్తి మెజార్టీ ప్రభుత్వం
- ఆధ్యాత్మిక గురువు రవిదాస్ తనకు ప్రేరణ
- పంజాబ్ హోషియార్‌పూర్ ప్రచారంలో ప్రధాని మోడీ



న్యూఢిల్లీ, మే 30 (జనంసాక్షి) :
లోక్ సభ ఎన్నికల ప్రచారం ముగిసింది. లోక్ సభ ఎన్నికల 7వ దశ పోలింగ్ జూన్ 1న జరగనున్నది. ఇదే చివరి దశ పోలింగ్. ఎనిమిది రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో 57 లోక్ సభ నియోజకవర్గాలకు పోలింగ్ జరగనున్నది. ఈ ఎన్నికల్లో ప్రధాని మోదీ సహా పలువురు ప్రముఖులు కూడా బరిలో ఉన్నారు. ప్రధాని మోదీ వారణాసి నుంచి పోటీ చేస్తున్నారు. కాగా,గురువారం ప్రధాని మోదీ వారణాసి ఓటర్లకు వీడియో సందేశం పంపించిన విషయం మిగతా 2లో..

# చార్మినార్‌ను చెరిపేయొద్దు



**హైదరాబాద్,మే 30 (జనంసాక్షి) :** తెలంగాణ ప్రభుత్వం తలపెట్టిన కొత్తలోగోలో చార్మినార్ తొలగించడాన్ని నిరసిస్తూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటి రామారావు ఆందోళనకు దిగారు. పార్టీ శ్రేణులతో కలసి చార్మినార్ వద్దనిరసన చేపట్టారు. రాష్ట్ర అధికారిక చిహ్నంలో మార్పుల నేపథ్యంలో మాజీ మంత్రులు పద్మారావు గౌడ్, రాజయ్య, ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్, పార్టీ నాయకులతో కలిసి చార్మినార్ వద్ద కేటీఆర్ నిరసన వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నగర ప్రగతి కనిపించ కుండా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తోందని విమర్శించారు. రాష్ట్ర అధికారిక చిహ్నంలో మార్పుల ప్రతిపాదన దృష్ట్యా భారాస నేతలు చార్మినార్ వద్దకు వెళ్లి నిరసన తెలిపారు. కేసీఆర్ పేరు కనిపించ కుండా ప్రభుత్వం మూర్ఖపు నిర్ణయాలు తీసుకుంటోంది. రాజకీయ కక్షతోనే మార్పు చేస్తోంది. రాష్ట్ర చిహ్నంలో చార్మినార్‌ను తొలగించ డం హైదరాబాదీలను విస్మరించడమే. అమరవీరుల స్థూపం, తెలంగాణ సాంస్కృతిక చిహ్నాలను చేర్చితే అభ్యంతరం లేదు. చిహ్నంలో కాకతీయ తోరణం, చార్మినార్‌ను తొలగించడం మూర్ఖపు నిర్ణయమే కాగలదని విమర్శించారు. హైదరాబాద్ ఐకాన్‌గా చార్మినార్ ప్రపంచవ్యాప్త గుర్తింపు పొందింది. తెలంగాణ ఉద్యమం లో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొనలేదు. అందుకే కేసీఆర్ పెట్టిన గుర్తులు మార్చాలని ఆయన చూస్తున్నారు. లోగో మార్పుపై భారాస తరఫున నిరసన కార్యక్రమాలు చేపడతాం అని కేటీఆర్ తెలిపారు.
కాంగ్రెస్ ప్రభుత్వం మూర్ఖపు నిర్ణయాలు తీసుకుంటున్నదని, వాటిని అంగీకరించేది లేదని కేటీఆర్ అన్నారు. ఎన్నో పోరాటాలు, త్యాగాలతో తెలంగాణ సాధించుకున్నామని చెప్పారు. పదేండ్లలో సాధించిన ప్రగతిని కాదని కాంగ్రెస్ సర్కార్ మొండి వైఖరి అవలంబిస్తున్నదని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..లోగో నుంచి కాకతీయ కళాతోరణం, చార్మినార్‌ను తొలగించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ సర్కార్ ఉద్దేశ పూర్వకంగా రాజముద్రను మారుస్తున్నదని చెప్పారు. హైదరాబాద్ అంటే అందరికీ గుర్తొచ్చేది చార్మినారని తెలిపారు. ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా వ్యవహరించొద్దని సూచించారు. కాగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్షతోనే మార్పు చేస్తున్నదని తెలిపారు. రాజముద్రను ఇంత అత్యవసరంగా మార్చాల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రశ్నించారు. లోగోలో చార్మినార్‌ను తొలగించడం అంటే హైదరాబాదీలను అవమానించడమేనన్నారు. అధికారిక చిహ్నంలో మార్పు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా నిరసన చేపడతామని హెచ్చరించారు.
అమర వీరుల స్థూపాన్ని రాజముద్రలో పెట్టినంత మాత్రాన.. కాంగ్రెస్ పార్టీ వల్ల అమరులైన వారి తల్లిదండ్రులు సంతోష పడరని చెప్పారు. సోనియా గాంధీ బలి దేవత అని చెప్పిన రేవంత్ రెడ్డి.. కాంగ్రెస్ పార్టీ రేపటి రోజున ఎన్ని కార్యక్రమాలు పెట్టినా మర్చిపో లేని విషయం ఏంటంటే వేలాది మంది మృతులకి కారణమైన ఆ పార్టీని ప్రజలు క్షమించరని స్పష్టంచేశారు. ఇకపోతే తెలంగాణ అధికారిక చిహ్నంలో మార్పులు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించింది.. చిహ్నంలో మార్పులు చేర్పులపై కసరత్తులు జరుగుతున్నాయి.. ప్రజలు, ప్రజాజీవితం, ప్రజాస్వామ్యం, తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి, అమరుల త్యాగం తదితర అంశాలు ప్రతిబింబించేలా దీనిని రూపొందించేందుకు రేవంత్ సర్కార్ నిర్ణయించింది.. అయితే, అంతకుముందున్న చిహ్నంలోని చార్మినార్, కాకతీయ కళాతోరణాన్ని తొలగిస్తారనే ప్రచారం జరుగుతుండటంతో బీఆర్ఎస్ నిరసనలకు పిలుపునిచ్చింది. తెలంగాణ చిహ్నం మార్పుపై గురువారం రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ నిరసనలు తెలుపుతోంది. హైదరాబాద్ చార్మినార్ దగ్గర జరిగిన నిరసనలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొన్నారు. అంతకుముందు రాష్ట్ర చిహ్నం నుంచి చార్మినార్ ను తొలగించడంపై కేటీఆర్ ఎక్స్ వేదికగా స్పందించారు. చార్మినార్ దశాబ్దాల తరబడి హైదరాబాద్‌కు ఐకాన్‌గా ప్రపంచంలోనే గుర్తింపు పొందిందని.. నగరం గురించి ఎవరైనా ఆలోచిస్తే వారు ప్రపంచ వారసత్వ హోదా పొందేందుకు అన్ని అర్హతలున్న చార్మినార్ గురించి ఆలోచించకుండా ఉండలేరని చెప్పారు. కానీ ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం పనికిరాని కారణాలను సాకుగా చూపుతూ చార్మినార్‌ను రాష్ట్ర అధికారిక ముద్ర నుంచి తొలగించాలని భావిస్తోందంటూ ఎక్స్ లో రాశారు

## బడికి పోదాం

అంగన్ వాడీ కేంద్రాల్లో కూడా చేర్పించాలని పేర్కొంది. కాగా బడిబాటలో భాగంగా కలెక్టర్ల నుంచి మొదలు డీఈవో, ఎంఈఓ, హెడ్ మాస్టర్, టీచర్ వరకు ప్రతి ఒక్కరికి ఒక్కో బాధ్యత అప్పగించారు. ఇదిలా ఉండగా జూన్ 3 నుంచి జూన్ 11 వరకు బడి బాటలో భాగంగా ఉదయం 7 గంటల నుంచి 11 గంటల వరకు వీరు పాల్గొనాల్సి ఉంటుంది. జూన్ 12 నుంచి పాఠశాలలు పున:ప్రారంభం కానున్న నేపథ్యంలో 11 వరకు కీలకంగా మారనుంది. జూన్ 3న బడి బాటలో భాగంగా గ్రామాల్లో పలు ఆర్గనైజేషన్లతో సమావేశాలు నిర్వహించి అడ్మిషన్లు పెరిగేలా చూడాల్సిన బాధ్యత సెల్ఫ్ హెల్ప్ గ్రూపులు, ఏఏపీసీ మెంబర్లు, హెచ్ఎం, టీచర్లు, పేరెంట్స్ పై ఉండనుంది. వచ్చే నెల 4న గ్రామాల్లో డోర్ టు డోర్ ప్రచారం చేపట్టి అడ్మిషన్లు జరిగేలా చేపట్టాల్సి ఉంటుంది. వచ్చేనెల 5 నుంచి 10 వరకు డోర్ టు డోర్ క్యాంపెయిన్ చేపట్టి అంగన్‌వాడీతో పాటు ప్రభుత్వ స్కూళ్లలో అన్ని క్లాసుల వారీగా అడ్మిషన్లు పొందేలా చర్యలు చేపట్టాల్సి ఉంటుంది. జూన్ 11న గ్రామ సభ నిర్వహించి పాఠశాల మానేసిన పిల్లలను తిరిగి పాఠశాలలో చేర్చడం వంటి అంశాలపై దృష్టి పెట్టాల్సి ఉంటుంది. ఇదిలా ఉండగా వచ్చే నెల 12న పాఠశాల పున:ప్రారం భం కానుంది. 13న ఫౌండేషన్ లిటరసీ ప్రోగ్రామ్, లెర్నింగ్ ఇంప్రూవ్ మెంట్ ప్రోగ్రామ్, 14న సామూహిక అక్షరాభ్యాసం, 15న ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ డే అండ్ గర్ల్స్ ఎడ్యుకేషన్ డే, 18న డిజిటల్ క్లాసులు, ప్లాన్‌టేషన్‌పై అవేర్‌నెస్ కల్పించను న్నారు. 19న స్పోర్ట్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.

## వైభవంగా తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు

ప్రదానం చేస్తారు. అవార్డు స్వీకర్తలతో ఫోటో సెషన్ అనంతరం కార్యక్రమం ముగుస్తుంది. జూన్ 2వ తేదీ సాయంత్రం ట్యాంక్ బండ్‌పై తెలంగాణ ఆవిర్భావ వేడుకలు ప్రారంభమవుతాయి. తెలంగాణకు సంబంధించిన హస్తకళలు, ప్రత్యేక ఉత్పత్తులు, వివిధ రకాల ఫుడ్ స్టాల్స్ ట్యాంక్ బండ్‌పై ఏర్పాటు చేస్తున్నారు. సాయంత్రం 6.30కు సీఎం ట్యాంక్ బండ్‌కు చేరుకొని అక్కడ ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను సందర్శిస్తారు. అనంతరం తెలంగాణ కళారూపాల అద్భుత ప్రదర్శనకు అద్దం పట్టే కార్నివాల్ నిర్వహిస్తారు. దాదాపు 700 మంది కళాకారులు ఇందులో పాల్గొంటారు. అనంతరం ట్యాంక్ బండ్ ఏర్పాటు చేసిన వేదికపై 70 నిమిషాల పాటు వివిధ సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు ఉంటాయి. స్టేజ్‌షో అనంతరం జాతీయ జెండాలతో ట్యాంక్‌బండ్‌పై ఇటు చివర నుంచి అటు చివరి వారకు భారీ ఫ్లాగ్ వాక్ నిర్వహిస్తారు. దాదాపు 5 వేల మంది ఇందులో పాల్గొంటారు. ఈ వాక్ జరుగుతున్నంత సేపు జయ జయహే తెలంగాణ ఫుల్ వర్షన్ గీతాన్ని విడుదల చేస్తారు. అదే వేదికపై తెలంగాణ కవి శ్రీ అందెశ్రీ, సంగీత దర్శకుడు ఎం.ఎం. కీరవాణికి సన్మానం చేస్తారు. రాత్రి 8.50 గంటలకు పది నిమిషాల పాటు హుస్సేన్ సాగర్ మీదుగా ఆకాశంలో రంగులు విరజిమ్మేలా బాణాసంచా కార్యక్రమంతో వేడుకలను ముగిస్తారు. సచివాలయంలో గురువారం శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్? రెడ్డి, దామోదర రాజనర్సింహ, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు, సీతక్క, కొండా సురేఖతో పాటు మాజీ మంత్రి జానారెడ్డి, ప్రొఫెసర్ కోదండరాంతో పాటు కవి అందెశ్రీ, సంగీత దర్శకులు కీరవాణి, సీపీఐ ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావు, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రంతో పాటు ఎంపీలు, ఎమ్మెల్యేలు, తెలంగాణ బిల్లును ఆమోదించినప్పుడు సభలో ఉన్న మాజీ ఎంపీలు, ఉద్యమంలో క్రియాశీల పాత్ర పోషించిన పార్టీల ప్రతినిధులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు.జూన్ 2న ఉదయం 9.30గంటలకు గన్ పార్క్‌లో అమర వీరుల స్థూపం వద్ద ముఖ్యమంత్రి తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరులైన వారికి నివాళులు అర్పిస్తారు. ఉదయం 10 గంటలకు పరేడ్ గ్రౌండ్‌లో ముఖ్యమంత్రి జాతీయ పతాకావిష్కరణ చేస్తారు. పోలీసు బలగాల పరేడ్, మార్చ్ ఫాస్ట్, వందన స్వీకార కార్యక్రమం ఉంటుంది. తెలంగాణ రాష్ట్ర అధికారిక గీతాన్ని ఏఐసీసీ అగ్రనేత సోనియాగాంధీ ఆవిష్కరిస్తారు. అనంతరంసోనియాగాంధీ ప్రసంగం, ఆ తర్వాత ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి ప్రసంగిస్తారు. పోలీసు సిబ్బందికి, ఉత్తమ కాంటింజెంట్లకు అవార్డులను ప్రదానం చేస్తారు.

## ఉపాధి కూలీకి వెండినాణాలు లభ్యం

- మట్టి తవ్వుతుండగా రాతిపాత్రలో నాణాలు
- సమాచారం తెలుసుకుని స్వాధీనం చేసుకున్న అధికారులు

**సిద్దిపేట:** ఉపాధి పనులు చేస్తున్న ఓ కూలీకి పురాతన కాలం నాటి వెండినాణాలు లభించాయి. మట్టి తీవ్వుతుండగా ఓ చిన్న డబ్బాలాంటిది దొరి కింది. దానిని తెరిచి చూడగా అందులో పాత నాణాలు ఉన్నాయి. సిద్దిపేట జిల్లా మద్దూరు మండలం నర్సాయిపల్లి గ్రామంలో బుధవారం ఈ ఘటన చోటు చేసుకుంది. ఉపాధి హామీ పథకంలో భాగంగా పనులు చేస్తున్న కూలీలకు ఓ రాతి పాత్ర దొరికింది. దీంతో తొలుత రాతి పాత్రను ఓపెన్ చేసేందుకు కూలీలు భయ పడ్డారు. కొంతమంది కూలీలు దానిని తెరిచి చూశారు. ఆ పాత్రలో పురాతన కాలం నాటి 25 వెండి నాణెళిలు, రెండు వెండి ఉంగరాలు లభ్యమయ్యాయి. పురాతన నాణెములు దొరికిన విషయాన్ని గ్రామస్తులు బహిర్గతం చేయగా చేర్యాల సీఐ శ్రీను, మద్దూరు తహసీల్దార్ అనంతరెడ్డి, ఎంపీడీవో రామ్మోహన్ తదితర అధికారులు గ్రామానికి చేరుకొని, కూలీలకు దొరికిన నాణెళిలను పరిశీలించారు. ఇవి నిజాం కాలం నాటి నాణెములుగా భావిస్తున్నట్లు తెలిపారు. వాటిని వెంటనే స్వాధీనం చేసుకు న్నారు. ఈ నాణెములు, ఉంగరాలను పురావస్తు శాఖకు పంపించనున్నట్లు అధికారులు తెలిపారు.

# ఫోన్‌ట్యాపింగ్‌పై సిబిఐ విచారణ

- కేంద్రానికి విన్నవించిన బిజెపి నేత
- రాష్ట్రమే సిబిఐ విచారణ కోరాలి
- ఢిల్లీలో బిజెపి నేత ఎన్వీఎస్ ప్రభాకర్ డిమాండ్



**న్యూఢిల్లీ, ,మే 30 (జనంసాక్షి) :**
తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై కేంద్ర హోంమంత్రికి రాష్ట్ర బీజేపీ నేతలు ఫిర్యాదు చేయనున్నారు. తెలంగాణలో బయటపడుతున్న గత ప్రభుత్వ కుంభకోణాలపై సీబీఐతో దర్యాప్తు జరపాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గురువారం ఆయన ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ.. వ్యవహారాన్ని సిబిఐకి అప్పగించేలా రేవంత్ సర్కార్ కేంద్రాన్ని కోరాలని డిమాండ్ చేశారు. ఇంత జరుగుతున్నా ఎందుకు మీనమేషాలు లెక్కిస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ సీఎం కేసీఆర్ కుంభకోణాలను అడ్డుపెట్టుకుని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను లాక్కునే ప్రయత్నం కాంగ్రెస్ చేస్తున్నట్లు కనిపిస్తోందన్నారు. తెలంగాణలో ప్రతి వారం ఒక్కో కుంభకోణం వెలుగులోకి వస్తోందన్నారు. గత ప్రభుత్వ కుంభకోణాలు బయట పడుతున్నా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడటం లేదని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ఫోన్ ట్యాపింగ్‌ను రాజకీయంగా ఉపయోగించుకునే అవకాశం ఉందని ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ అన్నారు. పౌరసరఫరాల శాఖలో జరిగిన అక్రమాలు వెలుగులోకి వస్తున్నాయన్నారు. అక్రమాలు, కుంభకోనాలు వెలుగులోకి వస్తున్నా సీబీఐ దర్యాప్తును రాష్ట్ర ప్రభుత్వం కోరకపోవడాన్ని ప్రభాకర్ తప్పుపట్టారు. సివిల్ సప్లైస్ కుంభకోణాన్ని సీబీఐతో దర్యాప్తు జరపాలన్నారు. అనేక ప్రముఖులు, జడ్జీలు ఫోన్ ట్యాపింగ్ అయ్యాయని వార్తలు వచ్చాయన్నారు. దుబ్బాక ఎన్నికల సందర్భంగా అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ట్యాపింగ్ చేశారని, డీజీపీపై ప్రస్తుత ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని సీఎం రేవంత్ రెడ్డి చాలా తేలికగా తీసుకున్నట్లు కనిపిస్తోందన్నారు. రాష్ట్ర అవతరణ వేడుక లకు సోనియాగాంధీని పిలవడంపై రాష్ట్ర బీజేపీ అభ్యంతరం వ్యక్తం చేస్తోందని ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ అన్నారు. వందల మంది బలిదానాలకు సోనియా గాంధీయే కారణమని, తెలంగాణ ప్రజలకు సోనియాగాంధీ క్షమాపణలు చెప్పి దశాబ్ది వేడుకలకు రావాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా వేడుకలు నిర్వహి స్తున్నపుడు అప్పటి ప్రధాని,పార్లమెంట్‌లో మద్దతు ఇచ్చిన పార్టీలను ఎందుకు ఆహ్వానించడం లేదని ఆయన ప్రశ్నించారు. తెలంగాణ ఏర్పాటుకు మద్దతు ఇచ్చిన పార్టీలను ఆహ్వానించనప్పుడు అది పార్టీ కార్యక్రమం అవుతుందన్నారు. బండి సంజయ్, కిషన్ రెడ్డి సహా అనేక మంది బీజేపీ నేతల ఫోన్లు కూడా ట్యాప్ అయ్యాయని, ఫోన్ ట్యాపింగ్‌పై సీబీఐ దర్యాప్తు లేదా సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలని డిమాండ్ చేశారు. గతంలో డ్రగ్స్,పేపర్ లీకేజీల, నయిమ్ వ్యవహారం వచ్చినపుడు వాటిని కేసీఆర్ రాజకీయంగా ఉపయోగించుకున్నారన్నారు. తెలంగాణ దశాబ్ది వేడుకలకు రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్షం, ఉద్యమకారులు, తెలంగాణ వాదులతో చర్చలు జరపలేదని విమర్శించారు. సోనియాను పిలవడం ఆపి మిగతా పక్షాలతో రాష్ట్ర ప్రభుత్వం చర్చలు జరపాలన్నారు. రాష్ట్ర చిహ్నం బయటకు వచ్చిన తరువాత రాష్ట్ర బీజేపీ నాయకత్వం సమావేశం ఏర్పాటు చేసి నిర్ణయం తీసుకుంటుందని ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ స్పష్టం చేశారు.

## 48 గంటల్లోగా ఇండియా కూటమి ప్రధాని అభ్యర్థి ఎంపిక!

హైకమాండ్ నిర్ణయి స్తుంది. ఎన్‌డీఏ, ఇండియా కూటమి పార్టీల మధ్య రెండు తేడాలు ఉన్నాయి. ఇమాందారీ (నిజాయితీ), ఇన్సానియత్ (మానవత్వం). ఇండియా కూటమి అధికారంలోకి వస్తే ప్రతీకార రాజకీయాలు ఉండవు. ప్రధాని మోదీ ప్రఖ్యాత వివేకానంద రాక్ మెమోరియల్‌కు వెళ్లి రెండు రోజులపాటు ధ్యానం చేస్తున్నారు. అదే వివేకానంద రాక్ మెమోరియల్ నుంచి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ 2022 సెప్టెంబర్ 7న భారత్ జోడో యాత్రను ప్రారంభించా రు. రాహుల్ ఎక్కడ నుంచి తన పాదయాత్రను ప్రారంభించారో, పదవీ విరమణ తర్వాత జీవితం ఎలా ఉండబోతుందనే దానిపై ప్రధాని మోదీ ధ్యానం అక్కడే చేయబోతున్నారని నేను అనుకుంటున్నాను' అని జైరాం రమేష్ పేర్కొన్నారు.

**2004 ఫలితాలు రిపీట్**


2004 సార్వత్రిక ఎన్నికల్లో కూడా బీజేపీ 'ఇండియా షైనింగ్' పేరిట ప్రచారం చేసినప్పటికీ కాంగ్రెస్ నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటైందని, అలాంటి ఫలితమే 2024లోనూ పునరావృతం అవుతుందని జైరాం రమేశ్ ధీమా వ్యక్తం చేశారు. రాజస్థాన్, కర్ణాటక, తెలంగాణ, మహారాష్ట్రలో కాంగ్రెస్ పార్టీ మంచి ఫలితాలు సాధిస్తుందని జోస్యం చెప్పారు. ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, అసోంలో హస్తం పార్టీకి సీట్లు పెరుగుతాయని అంచనా వేశారు. 2019 లోక్ సభ ఎన్నికల్లో ఉత్తర్ ప్రదేశ్ లో బీజేపీ 62, బంగాల్?లో 18, బిహార్ లో ఎన్?డీఏ 39 సీట్లు గెలిచిందని, వాటిని ఈసారి కాపాడుకోలేదని చెప్పారు.

## పిన్నెల్లి అనుచరులతో ప్రాణభయం

**అమరావతి:** ఏపీ సార్వత్రిక ఎన్నికల్లో బాగంగా పోలింగ్ రోజు, ఆ తర్వాత మాచర్లలో వైసీపీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఆయన సోదరుడు సృష్టించిన అరాచకం అంతా ఇంతా కాదు. పోలింగ్ కేంద్రాల్లో పిన్నెల్లి సోదరులు తెలుగుదేశం పార్టీ ఏజెంట్లపై హింసకు పాల్పడిన విషయం తెలిసిందే. అయితే టీడీపీ పోలింగ్ ఏజెంట్ నోముల మాణిక్యాలరావు పిన్నెల్లి చేతిలో తీవ్రంగా గాయపడ్డారు. గురువారం హైదరాబాద్‌లో టీడీపీ అధినేత నారాచంద్ర బాబు నాయుడును తన నివాసంలో కలిశారు. పిన్నెల్లి సోదరుల అరాచకాన్ని బయటపెట్టాక తనకు ప్రాణహాని ఉందని ఆందోళన వ్యక్తం చేశాడు. పిన్నెల్లి సోదరుల అరాచకాలపై మీడియాతో మాట్లాడటం, పోలీసులకు ఫిర్యాదు ఇచ్చినప్పటి నుంచి మరింత కక్షగట్టార ని చంద్రబాబుకు మాణిక్యాలరావు వివరించారు. ఎమ్మెల్యే, అతని సోదరుడు తనను, తన కుటుంబాన్ని అంతమొందించేందుకు ప్రైవేటు సైన్యాన్ని ఉసిగొల్పుతున్నారని ఆవేదన వ్యక్తం చేశాడు. ప్రాణభయంతో ప్రస్తుతం హైదరాబాద్‌లో తలదాచుకున్నానని అన్నారు. పిన్నెల్లి చేతిలో తనకు ప్రాణహాని ఉందని ఏపీ డీజీపీ హరీశ్ కుమార్ గుప్తాకు కూడా మొరపెట్టుకున్నానని వాపోయారు.

# టోల్‌ఛార్జీల బాదుడు తప్పదు

- ఐదు నుండి ఏడు శాతం పెంచడానికి కసరత్తు
- జూన్ నెలలోనే సిద్దంగా ఉన్న మోడీ సర్కార్




**న్యూఢిల్లీ, మే 30 (జనంసాక్షి) :** దేశంలో రోడ్ల కనెక్టివిటీని బాగా పెంచామని, జాతీయరహదారులను విస్తరించామని బిజెపి పదేపదే గొప్పలు చెప్పుకుంటోంది. ఈ క్రమంలో అందుకు తగ్గట్లుగానే పెట్రో ధరలను బాగానే పెంచింది. వాహన ఛార్జీలను పెంచారు. తాజాగా మరోమారు టోల్ వలిచేందుకు కేంద్రం సిద్దంగా ఉంది. వాహనదారులు కూడా అందుకు సిద్దపడాల్సిందే. దేశ ప్రజానీకంపై మరోమారు టోల్‌ఛార్జీ భారం పడనుంది. ప్రస్తుత ధరలపై ఐదు నుండి ఏడు శాతం పెంచడానికి కసరత్తు జరుగుతోందని సమాచారం. లారీ యజమానుల లెక్కల ప్రకారం అన్ని రోడ్లపై కలిపి ప్రతి ఏడాది టోల్‌గేట్ల రూపంలో రూ.17 వేల కోట్లు వసూలు అవుతోంది. దీని ప్రకారం ఐదుశాతం పెంచితే రూ.850 కోట్లు, ఏడుశాతం పెంచితే రూ.1190 కోట్లు భారం పడుతుందని లారీ యజమానుల సంఘం నాయకులు తెలిపారు. ఇది లెక్కల్లో కనిపించేదేనని, కనిపించని భారాలు ఇంకా ఉంటాయని వారు తెలిపారు. ఈ ఏడాది ఏప్రిల్‌లోనే టోల్ ఛార్జీలను బాదేయాలని చూసిన కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం సార్వత్రిక ఎన్నికల దరిమిలా ఆ నిర్ణయాన్ని వాయిదా వేసుకుంది. ఈ నేపథ్యంలో జూన్ మొదటి వారంలోనే టోల్ పెంపు నిర్ణయాన్ని అమలులోకి తీసుకువచ్చే అవకాశం ఉన్నట్లు సమాచారం. ప్రస్తుతం రాష్ట్రంలో 55 జాతీయ రహదారుల్లో 8683.15 కిలోమీటర్ల రోడ్లు ఉన్నాయి. వీటిపై సుమారు 72 వరకూ టోల్‌గేట్లు ఉన్నాయి. ఇచ్ఛాపురం నుండి తడ వరకూ ఉన్న 16వ నెంబరు జాతీయ రహదారిపై 16 టోల్‌ప్లాజాలు ఏర్పాటు చేశారు. 1997లో కిలోమీటర్లుకు రూ.1.50 పైసలు మాత్రమే వసూలు చేస్తామని కాంట్రాక్టర్లతో ఒప్పందం చేసుకున్న కేంద్రం లోని జాతీయ రహదారుల విభాగం ఇప్పుడు కిలోమీటరుకు లారీకి అయితే ఆరు నుండి ఎనిమిది రూపాయలు వరకూ వసూలు చేస్తోంది. కార్లు, బస్సులు, ఇతర వాహనాలకు వాటి స్థాయినిబట్టి కిలోమీటరుకు నాలుగు రూపాయల వరకూ వసూలు చేస్తున్నారు. టోల్‌గేటుకు టోల్‌గేటుకు మధ్య నియమిత దూరం ఉండాలనే నిబంధనను అధికారులు పాటించడం లేదు. కోన్నిచోట్ల టోల్‌గేట్లు 40 కిలోమీటర్ల లోపు ఉంటే కొన్ని చోట్ల 60 కిలోమీటర్ల లోపు ఉన్నాయి. కృష్ణాజిల్లాలో పొట్టిపాడు, కలపర్రు మధ్య 21 కిలోమీటర్లు మాత్రమే ఉంటుంది. రోడ్డు నిర్మాణ సమయంలో కాంట్రాక్టులకు తీసుకున్న వారికి ఏదోఒక స్థానంలో టోల్‌గేట్ కట్టబెట్టే పేరుతో ఇష్టారాజ్యంగా అప్పగించేశారు. దీనివల్ల లారీ యజమానులపై ఎక్కువభారం పడుతోంది. టోల్‌గేట్లు కూడా ఒక్క పద్ధతి ప్రకారం వసూలు ఉండటం లేదు. టోల్‌ట్యాక్స్‌కు సంబంధించి గతంలో కారు, లైట్, హెవీ వెహికల్ అని మూడు కేటగిరీలు మాత్రమే ఉండేవి. ఇలా అయితే ఎన్ని యాక్సిల్స్ ఉన్నా ఒకే ఫీజు ఉండేది. అయితే రోడ్డు అరుగుదల పేరుతో హెవీ వెహికల్స్‌ను నాలుగు రకాలుగా విభజించారు.

## విత్తనాలు బ్లాక్ మార్కెట్ చేస్తే పిడి చట్టం ప్రయోగం

ఏవిధమైన ఆందోళన చెందవద్దని రైతులకు విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో అధిక డిమాండ్ ఉన్న పత్తి, సోయా, మొక్కజొన్న హైబ్రిడ్ విత్తనాలు సరిపడా ఉన్నాయని తెలిపారు. వీటితోపాటు జీలుగ విత్తనాలు కూడా కావాల్సినంతగా అందుబాటులో ఉన్నాయన్నారు. వ్యవసాయ, రెవెన్యూ, పోలీస్ శాఖల అధికారులచే ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి విత్తన వ్యాపారుల గోదాములు, దుకాణాలను తనిఖీ చేయించాలని జిల్లా కలెక్టర్లను సీఎస్ ఆదేశించారు. గోదాములు, విత్తన విక్రయ కేంద్రాల వద్ద పర్యవేక్షణకు ప్రత్యేక బృందాలను అక్కడే నియమించాలని సూచించారు. జూన్ మాసాంతం వరకు విత్తన విక్రయాలు కొనసాగే అవకాశం ఉన్నందున, జిల్లా కలెక్టర్లు ప్రతి రోజూ విత్తన పంపిణీలపై సమీక్షించడంతోపాటు విధిగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించి స్టాక్ రిజిస్టర్లు, పంపిణీ విధానాన్ని పరిశీలించాలని ఆదేశించారు. రైతులతో సమావేశమై, సరిపడా విత్తనాలు అందుబాటులో ఉన్నాయని వారిలో విశ్వాసం కల్పించాలని సూచించారు. ఇతర రాష్ట్రాల నుంచి రైతులు వచ్చి ఇక్కడి విత్తనాలు కొనుగోలు చేయకుండా నివారించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. విత్తనాల లభ్యత సమాచారాన్ని రైతులకు ఎప్పటికప్పుడు తెలియ చేయాలన్నారు.
తెలంగాణా రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్బంగా జూన్ 2వ తేదీన రాష్ట్ర సాధన కోసం అమరులైన వారికి నివాళులు అర్పించిన అనంతరం జాతీయ పతాకావిష్కరణ చేయాలని జిల్లా కలెక్టర్లకు సీఎస్ శాంతికుమారి సూచించారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయాల్లో నిర్వహించే ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు, ఇతర ప్రముఖులు, జిల్లా అధికారులను ఆహ్వానించాలని సూచించారు. రాష్ట్ర స్థాయిలో పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగే కార్యక్రమానికి తెలంగాణ ఉద్యమంలో అమర వీరులైన వారి కుటుంబ సభ్యులకు, ఉద్యమ కారులకు జిల్లా కలెక్టర్ల ద్వారా ఆహ్వానం పంపుతున్నట్లు తెలియజేశారు.

## 'జయ జయహే తెలంగాణ'కు జైకొట్టిన విపక్షాలు



తుది నిర్ణయం తీసుకుంటామని నేతలకు సీఎం తెలిపారు. తెలంగాణ తల్లి రూపంపైనా తుదినిర్ణయం తీసుకోలేదన్నారు. అందరికీ ఆమోదయోగ్యమయ్యేలా.. రాష్ట్ర ప్రతిష్ఠను ఇనుమడించేలా, భావితరాలకు స్ఫూర్తిదాయకంగా ఉండేలా కార్యాచరణ ఉంటుందని సీఎం స్పష్టం చేశారు. ఈ సమావేశంలో శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, స్పీకర్ గడ్డం ప్రసాద్, చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్, కాంగ్రెస్ సీనియర్ నేత జానారెడ్డి, పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలతో పాటు తెలంగాణ జన సమితి నేత కోదండరాం, సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర అధికార గీతాన్ని జూన్ 2న అధికారికంగా ఆవిష్కరించాలని నిర్ణయించారు.

# దేశవ్యాప్తంగా ముగిసిన పార్లమెంటు ఎన్నికల ప్రచారం

తెలిసిందే. కాగా, బీహార్, హిమాచల్ ప్రదేశ్, యూపీ, పంజాబ్, ఒడిశా, పశ్చిమ బెంగాల్, జార?ండ్ మరియు కేంద్ర పాలిత ప్రాంతాల్లో పోలింగ్ జరగనున్నది. యూపీ, పంజాబ్ నుంచి 13 లోక్ సభ నియోజకవర్గాలకు, పశ్చిమ బెంగాల్ నుంచి 9 లోక్ సభ నియోజకవర్గాలకు, బీహార్ నుంచి 8 లోక్ సభ నియోజకవర్గాలకు, ఒడిశా నుంచి 6 లోక్ సభ నియోజకవర్గాలకు, హిమాచల్ ప్రదేశ్ నుంచి 4 లోక్ సభ నియోజకవర్గాలకు, జార్కండ్ నుంచి 3 లోక్ సభ నియోజకవర్గాలకు, చండీగఢ్ నుంచి ఒక లోక్ సభ నియోజకవర్గానికి పోలింగ్ జరగనున్నది. లోక్ సభ ఎన్నికలను మొత్తం ఏడు దశల్లో నిర్వహించాలని నిర్ణయించారు. ఇప్పటికే ఆరు దశల్లో లోక్ సభ ఎన్నికల పోలింగ్ ముగిసింది. ఇటీవలే జరిగిన 6వ దశలో 57 నియోజకవర్గాల్లో 61.98 శాతం పోలింగ్ నమోదు అయ్యింది. ఐదో దశలో 49 నియోజకవర్గాల్లో 62.2 శాతం పోలింగ్ నమోదు అయ్యింది. నాలుగో దశలో 96 నియోజకవర్గాల్లో 69.16 శాతం పోలింగ్ నమోదు అయ్యింది. మూడో దశ పోలింగ్ లో 94 నియోజకవర్గాల్లో 65.68 శాతం పోలింగ్ నమోదైంది. రెండో దశలో 88 నియోజకవర్గాల్లో 66.71 శాతం పోలింగ్ నమోదు అయ్యింది. ఇక మొదటి దశలో 102 నియోజకవర్గాల్లో 66.14 శాతం పోలింగ్ నమోదు అయ్యింది. మొత్తం ఏడు దశల్లో జరిగిన పోలింగ్ కు సంబంధించిన ఫలితాలు జూన్ 4న విడుదల కానున్నాయి. ఆరోజు తేలనున్నది ఏ పార్టీ కేంద్రంలో అధికారంలోకి రానున్నది అనేది. అయితే, ఇప్పటికే ఇటు బీజేపీ, అటు ఇండియా కూటమి తమకంటే తమకు ఎక్కువ సీట్లు వస్తాయి.. తామే కేంద్రంలో అధికారంలోకి రాబోతున్నామంటూ పేర్కొన్న విషయం తెలిసిందే.
దశాబ్దాల తర్వాత కేంద్రంలో పూర్తి మెజారిటీతో ప్రభుత్వం ఏర్పాటుకు సమయం ఆసన్నమైందని ప్రధాని నరేంద్ర మోడీ ప్రకటించారు. ఆధ్యాత్మిక గురువు రవిదాస్‌ను స్మరిస్తూ పేద ప్రజల సంక్షేమం కోసం పనిచేయడానికి తనకు ఆయనే స్ఫూర్తిదాయకుడని మోడీ తెలిపారు. ఏడు దశల ఎన్నికల ప్రచారం ముగింపు రోజున ఒక ఎన్నికల ప్రచార సభలో ప్రధాని ప్రసంగిస్తూ గడచిన పదేళ్లలో దేశం ఎవరూ ఊహించనంత అభివృద్ధిని సాధించిందని తెలిపారు. పేదల సంక్షేమమే తన ప్రభుత్వ ప్రధాన ప్రాధాన్యతగా ఆయన ప్రకటించారు. ఇదే తాను గురు రవిదాస్ నుంచి పొందిన అతి గొప్ప స్ఫూర్తని ఆయన చెప్పారు. జలంధర్, హోషియార్‌పూర్ ప్రజలకు ఉపయోగపడే ఆదంపూర్ విమానాశ్రయానికి గురు రవిదాస్ పేరు పెట్టాలన్నదే తన ఆకాంక్షని ఆయన చెప్పారు. ప్రస్తుత లోక్‌సభ ఎన్నికలకు సంబంధించి ఇదే తన చివరి ప్రచార సభని మోడీ తెలియచేస్తూ హోషియార్‌పూర్‌ను చిన్న కాశీగా పిలుస్తారని, ఇది గురు రవిదాస్ తపోభూమి అని చెప్పారు. వారణాసి నుంచి తాను ఎంపీగా ఉన్నానని, గురు రవిదాస్ ఇక్కడ జన్మించారని, అందువల్ల ఈ పుణ్యభూమి తన ఎన్నికల ప్రచారాన్ని ముగించడం గర్వకారణమని ఆయన తెలిపారు.కాంగ్రెస్, ఇండియా కూటమిపై ఆరోపణలు గుప్పిస్తూ సర్జికల్ స్ట్రైక్‌కు వారు సాక్ష్యాలు అడిగారని, సైన్యం గ9ఉరించి వారు ఏనాడూ ఆలోచించలేదని అన్నారు. ఆ పార్టీలు అధికాంలో ఉండగా ప్రభుత్వ ఖజానాను ఖాళీ చేశాయని ఆయన విమర్శించారు. అవినీతిలో కాంగ్రెస్ డబుల్ పిహెచ్‌డి చేసిందని ఆయన ఆరోపించారు. పంజాబ్‌లో అధికారంలో ఉన్న ఆప్‌పై కూడా ఆయన ధ్వజమెత్తారు. పరిశ్రమలు, వ్యవసాయాన్ని ఆ పార్టీ నాశనం చేసిందని ఆయన ఆరోపించారు. వికసిత్ భారత్ స్వప్నం కోసం ప్రతి భారతీయుడు కట్టుబడి ఉన్నారని, ప్రజలు తనకు ఆశీస్సులు అందచేస్తున్నారని ప్రధాని తెలిపారు. జూన్ 1న పంజాబ్‌లోని 13 లోక్‌సభ స్థానాలకు ఏడవ దశ ఎన్నికలలో పోలింగ్ జరగనున్నది.

## తెలంగాణ పీజీఈసెట్ హాల్‌టికెట్లు విడుదల

తెలంగాణ స్టేట్ పోస్ట్ గ్రాడ్యుయేట్ ఇంజినీరింగ్ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ (పీజీఈసెట్) 2024 పరీక్షకు సంబంధించిన హాల్‌టికెట్లు విడుదల అయ్యాయి. ఈ పరీక్షకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు తమ రిజిస్ట్రేషన్ నంబర్, పుట్టిన తేదీ వివరాలను అధికారిక వెబ్‌సైట్‌లో నమోదు చేసుకుని హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. తెలంగాణ పీజీఈసెట్ 2024 పరీక్ష జూన్ 10 నుంచి 13వ తేదీ వరకు నిర్వహించనున్న సంగతి తెలిసిందే. రోజుకు రెండు సెషన్ల చొప్పున పరీక్ష జరుగుతుంది. మొదటి సెషన్ పరీక్ష ఉదయం 10 నుంచి 12 గంటల వరకు ఉంటుంది. రెండో సెషన్ పరీక్ష మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఉంటుంది. ఉదయం 8.30 గంటలకు, మధ్యాహ్నం సెషన్‌లో 12.30 గంటలకు పరీక్ష కేంద్రాల్లోకి అనుమతిస్తారు. ఈ ఏడాది జేఎన్‌టీయూ హైదరాబాద్ పీజీఈసెట్ పరీక్ష నిర్వహిస్తోంది.

## పాలప్యాకెట్ కోసం వెళితే ప్రాణం తీసిన డిసిఎం

- బైక్‌ను ఢీకొన్న వ్యాన్
- వ్యక్తి ప్రసాద్ అక్కడిక్కడే మృతి..చిన్నారి బాబు సేఫ్

**హైదరాబాద్:** నగరశివారు ప్రాంతంలో దారుణ ప్రమాదం చోటుచేసుకుంది. ఉదయం పాలప్యాకెట్ కోసం వెళ్లిన ఓ వ్యక్తి డిసిఎం రూపంలో వచ్చిన మృత్యువుకు బలయ్యాడు. పాల ప్యాకెట్ కోసం ఉదయాన్నే ఆ తండ్రి తన రెండేళ్ల చిన్నారితో కలిసి వెళ్లాడు. ఇంతలోనే డీసీఎం రూపంలో మృత్యువు అతన్ని కబళించింది. ఏం జరుగుతుందో తెలియని ఆ చిన్నారి గాయాలతో తండ్రి మృతదేహం వద్దే కన్నీళ్లు ఏడుస్తూ కూర్చున్నాడు. స్థానికులు సదరు చిన్నారిని ఆస్పత్రికి తరలించారు. ఈ క్రమంలో హైవేపై వీరు వెళ్తున్న బైక్‌ను విజయవాడ నుంచి వచ్చిన డీసీఎం వ్యాన్ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో అక్కడికక్కడే ప్రసాద్ మృతి చెందారు. బాలుడికి గాయాలు కాగా.. తండ్రి మృతదేహం వద్దే ఏడుస్తూ కూర్చున్నాడు.

# రాజన్న ఆలయ అభివృద్ధికి నిధులొచ్చేనా?

- ఏటా 100 కోట్లు ఇస్తామన్న నెరవేరని మాజీ సిఎం కేసీఆర్ హామీ
- ఆలయ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామన్న ప్రస్తుత సిఎం రేవంత్, విప్ ఆది శ్రీనివాస్



*దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయాన్ని రూ 500 కోట్లతో అభివృద్ధి చేయడంలో భాగంగా ఆలయానికి ఏటా రూ100 కోట్లు కేటాయిస్తామని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జూన్ 18, 2016లో ఆలయాన్ని సందర్శించిన సమయంలో హామీ ఇచ్చారు . 8 యేళ్లు అధికారంలో ఉన్నప్పటికీ కేవలం 60 కోట్లు మాత్రమే ఆలయ అభివృద్ధికి బారాస ప్రభుత్వం వెచ్చించింది. కెసీఆర్ హామీ నీటి మూటలుగా మారాయి. ప్రతిపక్ష హెూదాలో వేములవాడకు వచ్చిన సందర్భంలో శ్రీ రాజరాజేశ్వర స్వామిని దర్శించుకున్న ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి, విప్ ఆది శ్రీనివాస్ కెసిఆర్ వందకోట్లు ఇస్తానని ఇవ్వలేదని తాము అధికారంలోకి వస్తే ఆలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండడం, ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ఉండడంతో రాబోయే బడ్జెట్లో ఆలయానికి నిధుల కేటాయింపు ఉంటుందని భావిస్తున్నారు. నిధులు కేటాయిస్తేనే పనులకు మోక్షం లభించనుంది.*

*– రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి మే 30 (జనంసాక్షి) :*

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి రాష్ట్రముతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తుంటారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో స్వామివారికి కోడె మొక్కు చెల్లింపు ఉంది. సామాన్య రోజుల్లో సుమారు 30 వేల వరకు స్వామివారిని భక్తులు దర్శించుండగా సోమవారం విశేషమైన రోజున భక్తుల సంఖ్య లక్ష వరకు ఉంటుంది. ఆలయంలో స్వామివారికి అభిషేకాలు,అన్న పూజలు స్వామి వారి కళ్యాణంతో పాటు సత్యనారాయణ స్వామి వ్రతం , బాల త్రిపుర సుందరి అమ్మవారికి కుంకుమ పూజలు ఉంటాయి. ప్రస్తుతం ఉన్నటువంటి ఆలయాల్లో భక్తులకు సరైన వస్తువులు లేకపోవడం క్యూలైన్లో ఇబ్బందులు ఎదురవుతూ ఉన్నాయి. అభిషేకాలు నిర్వహించేటువంటి మండపం స్వామివారి కల్యాణ జరిపించుకునే భక్తులకు ఉండే మండపం ఇరుకుగా ఉండడంతో భక్తులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. భక్తుల రద్దీ అధికంగా ఉంటుండడంతో సరిపడా టికెట్లు అందుబాటులో ఉంచడం లేదు.

**నీటి మూటలుగా మారిన ఏటా కేసీఆర్ 100 కోట్ల హామీ**

2016 జూన్ 18న శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి ముఖ్యమంత్రి హెూదాలో వచ్చిన కేసీఆర్ రాజన్న దర్శించుకున్న అనంతరం స్వామివారి ఆలయానికి 500 కోట్ల అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ఇందులో భాగంగా రాష్ట్ర బడ్జెట్లో ఏటా 100 కోట్లు కేటాయిస్తామని ప్రకటించారు. శృంగేరి పీఠాధిపతుల ఆదేశాల మేరకు ఆలయాన్ని అభివృధి చేస్తామన్నారు. ఆర్కిటెక్ట్ లు సైతం ఆలయాన్ని సందర్శించి ఆలయ నమూనాలు రూపొందించారు. ఆలయ అభివృద్ధిలో భాగంగా ఆలయ చెరువును పూడ్చి,చెరువు కొరకు రైతుల నుంచి భూమిని సేకరించారు. 8 ఏళ్లు అధికారంలో ఉన్న భారాస ప్రభుత్వం బడ్జెట్లో 800 కోట్లు కేటాయిస్తామని కేవలం 60 కోట్లు మాత్రమే కేటాయించి చేతులు దులుపుకున్నారు. ఆలయ అభివృద్ధిని మాత్రం విస్మరించారు. మధ్య మానేరు నిర్వాసితులకు రూ 5.04 లక్షలు చెల్లిస్తామన్న హామీ ఇచ్చి మాట తప్పారు.

**బడ్జెట్లో నిధుల కేటాయింపు ఉండేనా...**

ప్రతిపక్ష హెూదాలో వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామిని దర్శించుకున్న ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం, ప్రభుత్వ విప్ శ్రీనివాస్ అప్పటి బారాస ప్రభుత్వం ఆలయ అభివృద్ధికి ఏడ వంద కోట్లు కేటాయిస్తామని మాట తప్పిందని ధ్వజమెత్తారు. తాము అధికారంలోకి వస్తే ఆలయాన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండడం రాబోయే రోజుల్లో బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు. ఏ మేరకు రాష్ట్ర బడ్జెట్లో రాజన్న ఆలయానికి నిధులు కేటాయిస్తే అభివృద్ధి పనులకు మోక్షం కలిగేనా అని భక్తులు ఎదురుచూస్తున్నారు. వీటితోపాటు మధ్య మానేర్ నిర్వాసితులకు సైతం కాంగ్రెస్ ప్రభుత్వం రూ 5 లక్షల నాలుగు వెలు చెల్లిస్తామని హామీ ఇచ్చింది. నిర్వాసితులు సైతం తమ సమస్యలు పరిష్కారం అవుతుందని ఆశగా చూస్తున్నారు.

**మంత్రి, విప్ పైనే ఆశలు..**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి నిధుల కేటాయింపుపై ఉమ్మడి జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పైనే భక్తులకు ఆశలు ఉన్నాయి. మంత్రి,విప్ ప్రత్యేక చొరవ తీసుకొని ఆలయానికి నిధులు కేటాయించే విధంగా చొరవ తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు.

# జూన్ 3 నుండి 19 వరకు బడిబాట

- బడీడు పిల్లల్ని బడిలో చేర్పించాలి
- మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మే 30 (జనంసాక్షి) :** మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ లో గురువారం రోజున బడి బాట కార్యక్రమం పై జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టొప్పో తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు . ఈ సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లు పెంచేందుకు విద్యా సంవత్సరం ప్రారంభం లో జూన్ 3 నుండి 19 వరకు బడి బాట కార్యక్రమాన్ని విజయ వంతం చేయుటకు సంబంధిత శాఖల అధికారులతో దిశ నిర్దేశం చేశారు.రానున్న విద్యా సంవత్సరం లో ఉన్న డ్రాప్ ఔట్స్ లేకుండా ప్రభుత్వ పాఠశాలలో బడీడు పిల్లలని బడిలో చేర్పించుటకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు తో పాటు సంబంధిత లైన్ అధికారులు ప్రభుత్వ పాఠశాలల అడ్మిషన్లు పెంచేలా ప్రతిపాదనలు తయారు చేసి బడి బాటను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.బడి బాట నిర్దేశించిన ప్రతిపాదనల ననుసరించి సంబంధిత లైన్ డిపార్ట్మెంట్స్ నిర్దేశిత లక్ష్యాలను సాధించేందుకు దిశా నిర్దేశం చేసి విద్యార్థుల భవిష్యత్ కు బంగారు బాటలు వేసేలా బడి బాట కార్యక్రమం లక్ష్యాలను సాధించేందుకు సంబంధిత శాఖల అధికారులు జిల్లాను విద్యలో ప్రగతి సాధించేందుకు కృషి చేయాలని అన్నారు.తెలంగాణ సాంస్కృతిక కళకారులు ఈ బడి బాట కార్యక్రమంలో పాల్గొని చదువుకుంటే కలిగే ప్రయోజనాలను పాటల రూపంలో విద్యార్థులకు అర్థం అయ్యే లా అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఈఓ నర్మద, డిడబ్ల్యుఓ వరలక్ష్మి, డిపిఓ హరిప్రసాద్, ట్రైబల్ వెల్ఫేర్ డిడి ఎర్రయ్య, డీఈఓ రామారావు, ఈడిఎస్సి కార్పొరేషన్ బాలరాజు, బిసి సంక్షేమ అధికారి నరసింహస్వామి డి.ఎం.హెచ్.ఓ డాక్టర్ కళావతి బాయి, మైనారిటీ శాఖ అధికారి శ్రీనివాస్, కార్మిక శాఖ అధికారి రమేష్, కెజిబివి అధికారి విజయకుమారి, మెప్మా అధికారులు నళిని, అడిషనల్ డి ఆర్డిఓ జయశ్రీ, మునిసిపల్ డీఈ ఉపేందర్ పాల్గొన్నారు.

# రాంగ్ పార్కింగ్ చేస్తే ఇంతే మరి!



**వరంగల్ ఈస్ట్, మే 30 (జనం సాక్షి) :** ప్రధాన రహదారుల వెంట వాహనాలను అనాథరైజ్డ్, రాంగ్ పార్కింగ్ చేస్తే ట్రాఫిక్ పోలీసులు చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నారు. గురువారం సాయంత్రం వరంగల్ చౌరస్తాలో పలు ద్విచక్ర వాహనాలు ట్రాఫిక్ అంతరాయం గా ఉండే విధంగా రాంగ్, అనాథరైజ్డ్ చేయడం వల్ల సంబంధిత ట్రాఫిక్ పోలీసులు ఆయా వాహనాలను లిఫ్టింగ్ వెహికల్స్ ఎక్కించడం జరిగింది అంతేకాకుండా పలు కేసులు కూడా నమోదు చేస్తున్నట్లు వారు తెలిపారు. సంబంధిత వెహికల్ యజమానులు కోర్టుకు వెళ్లి ఫైన్ కట్టాల్సి ఉంటుందని తెలిపారు.

# జూన్ 9న వానాకాలం సాగుపై సెమినార్

- తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.సాగర్, అరిబండి ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ అరిబండి ప్రసాద్‌రావు



**హైదరాబాద్, మే 30 (జనంసాక్షి) :** అరిబండి ఫౌండేషన్, తెలంగాణ రైతు సంఘం సంయుక్తంగా అరిబండి లక్ష్మీనారాయణ 6వ సార్మకోపన్యాసం, వానాకాలం సాగు సెమినార్ జూన్ 9న హైదరాబాద్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయం వాటర్ టెక్నాలజీ సెంటర్ ఆడిటోరియంలో జరుగుతుందని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. సాగర్, అరిబండి ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ అరిబండి ప్రసాద్‌రావులు తెలిపారు. స్థానిక జవహర్‌నగర్‌లోని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కార్యాలయంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.సాగర్, అరిబండి ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ అరిబండి ప్రసాద్‌రావు, సీనియర్ నాయకులు సారంపల్లి మల్లారెడ్డి, ఉపాధ్యక్షులు పి. జంగారెడ్డి, సహాయ కార్యదర్శి మూడ్ శోభన్, నాయకులు రాహుల్‌లు సెమినార్ పోస్టర్‌లను ఆవిష్కరించారు. అనంతరం టి.సాగర్, అరిబండి ప్రసాద్‌రావు మాట్లాడుతూ... ఈ సెమినార్‌కు నార్మ్ డైరెక్టర్ శ్రీనివాసరావు, యూనివర్సిటీ మాజీ డైరెక్టర్ రాజిరెడ్డి, రిటైర్డ్ ప్రొఫెసర్ అల్దాఫ్ జానయ్య పాల్గొంటారు. వ్యవసాయ శాఖ నుండి అధికారులు భాగస్వాములవుతారని తెలిపారు. రైతాంగానికి అవసరమైన విత్తనాలను సబ్సిడీ మీద తగినంతగా సరఫరా చేయాలని అన్నారు. సాగుకు అవసరమైన విత్తనాలను కూడా అందుబాటులో ఉంచాలన్నారు. జిల్లాలో నకిలీ, రాసిరకమైన విత్తనాలు పట్టుబడుతున్నాయి. దీన్ని పూర్తిగా నివారించే దిశగా చర్యలు చేపట్టాలన్నారు. రాష్ట్రానికి అవసరమైన పంటల్ని వేసే విధంగా ప్రణాళికలు రూపొందించాలని, సన్నరకం వడ్లకు మాత్రమే బోనస్ ఇస్తామని ప్రభుత్వం చెప్పిందని, కానీ, అన్ని రకాల వడ్లకు బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. బోనస్ విషయంలో ప్రభుత్వం స్పష్టత ఇస్తే రైతాంగం ఏ పంటలు వేసుకోవాలో అంచనాకు వచ్చే అవకాశం ఉందని, పంటల బీమాకు సంబంధించిన దానిలో ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన పథకంలో చేరుతున్నట్లు ప్రకటించారని తెలిపారు. బీమా ప్రీమియంను వానాకాలం సీజన్ ప్రారంభం అయ్యేలోపు ప్రభుత్వమే చెల్లించాలి. వీటితోపాటు సెమినార్‌లో వచ్చే సూచనలను ప్రభుత్వం దృష్టికి తెస్తామని అన్నారు. సెమినార్ విజయవంతానికై రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని అన్నారు.

# జెడ్పీ, మండల పరిషత్‌లకూ స్పెషల్ ఆఫీసర్లేనా?

- రిజర్వేషన్లు పెంచాకే స్థానిక ఎన్నికలు?
- గ్రామాల్లో మొదలైన ఎన్నికల సందడి!




**వనపర్తి టౌన్, మే 30 (జనం సాక్షి):** వచ్చే జూలై 4న మండల పరిషత్, 6న జిల్లా పరిషత్ ల పదవీ కాలం ముగియనుంది. అంతకంటే ముందే కొత్త పాలక వర్గాల కోసం ఎన్నికలు నిర్వహించే ప్రక్రియను ప్రభుత్వం చేపట్టటడం లేదు .దీంతో జిల్లా పరిషత్ లకు మండల పరిషత్ లకు కూడా స్పెషల్ ఆఫీసర్లను నియమిస్తారనే సమాచారం ప్రభుత్వ వర్గాల ద్వారా వెల్లడవుతున్నది .నిర్ణీత గడువులోనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలనుకుంటే ఇప్పటికే రిజర్వేషన్లను ప్రకటించాల్సింది. అందుకు తోడు తాము అధికారంలోకి వస్తే సర్పంచులు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీల రిజర్వేషన్లను పెంచుతామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ప్రజలకిచ్చిన హామీని నిలబెట్టుకోవాలంటే రిజర్వేషన్లు పెంచక తప్పదని, లేకుంటే ప్రజాగ్రహం తప్పదన్న భయాందోళనలు అధికార పార్టీని వెంటాడుతున్నాయి. పార్లమెంటు ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ పార్టీ ఊహించిన మేరకు రాకుంటే రాజకీయ స్థితిగతుల్లో అలజడి రేగుతుందేమోనన్న గుబులు కూడా తోడవుతుండడంతో స్థానిక ఎన్నికలను పొడగిస్తారన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఒకవేళ ఎన్నికల ప్రక్రియ ఆలస్యమైతే ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని 5 జిల్లా పరిషత్ లకు, 74 మండలాలకు పరిధి స్పెషల్ ఆఫీసర్లను నియమించాల్సి ఉంది. సుమారు రెండు నెలల క్రితం గ్రామ పంచాయతీ పాలక వర్గాల పదవీకాలం ముగియడంతో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని వనపర్తి జిల్లాలో 255, జోగులాంబ గద్వాలలో 255, నాగర్ కర్నూల్ లో 461, మహబూబ్ నగర్ లో 468, నారాయణపేట జిల్లాలో 280 గ్రామ పంచాయతీలకు స్పెషల్ ఆఫీసర్లు పని చేస్తున్నారు.

**స్థానికంలో బీసీలకు న్యాయం జరిగేనా..?**

50శాతానికి పైగా ఉన్న తమకు అధికారంలో జనాభా దామాషా ప్రకారం వాటా లేదని బీసీ వర్గాలు కొన్ని దశాబ్దాలుగా ఆందోళన వ్యక్తం చేస్తూనే ఉన్నారు. బీసీ కుల గణన చేస్తామని కాంగ్రెస్ అధిష్టానం తమ ఎన్నికల మానిఫెస్టోలో ప్రకటించడంతో ఆ వర్గాల్లో ఆశలు రేకెత్తాయి. దానికి తోడు రాష్ట్రంలో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని టీపీసీసీ నేతలు చేసిన వాగ్దానాన్ని అమలు చేస్తారన్న నమ్మకంతో బీసీలు ఉన్నారు .కాగా రెండు టర్మ్ లు అంటే పదేళ్ళ పాటు ఒకటే రిజర్వేషన్ ఉండాలని కేసీఆర్ నాయకత్వంలోని గత తెలంగాణ ప్రభుత్వం పంచాయతిరాజ్ చట్ట సవరణ చేసిన దరిమిలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో అన్న సందేహాలు వ్యక్తం అవుతున్నాయి .ఈ నేపథ్యంలో స్థానిక సంస్థలకు ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయో వేచి చూడాల్సిందే.

# పదో తరగతి చదివి ఫార్మసిస్టులవుతున్నారు!

- మెడికల్ స్టోర్‌లో క్వాలిఫైడ్ ఫార్మసిస్టు లేకుండానే మందులు విక్రయాలు
- పెయిన్ కిల్లర్ యాంటీబయాటిక్ మందుల విక్రయాలు
- ఫార్మసి చట్టాలకు విరుద్ధంగా మెడికల్ షాపులు
- ఇక్కడ మందులు ఇవ్వడానికి ప్రిస్క్రిప్షన్ అవసరం లేదు
- బరితెగించిన మెడికల్ షాప్ యజమానులు
- పుట్టగొడుగుల వెలుస్తున్న మెడికల్ షాపులు
- నిద్రమత్తులో డ్రగ్ ఇన్స్పెక్టర్, జిల్లా వైద్యాధికారులు



*పదవ తరగతి చదువుతే చాలు ఇక్కడ డాక్టర్లుగా అవతారం ఎత్తవచ్చు అనే నానుడి జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంతో పాటు ఆయా మండల కేంద్రాలు ప్రతి గ్రామంలో మెడికల్ షాప్ లో పనిచేసుకుంటూ నకిలీ డాక్టర్లు గా చలామణి అవుతున్న పట్టించుకునే నాథుడే లేడు. నడిగడ్డగా పిలువబడే గద్వాల, అలంపూర్ తాలూకాలోని మండల కేంద్రాలతో పాటు ప్రతి గ్రామంలో విచ్చలవిడిగా తమకు తోచిన మందులను ఇస్తూ ప్రజల జీవితాలతో ఆటలాడుతున్న ఏనాడు కూడా జిల్లా వైద్యాధికారులు, డ్రగ్ ఇన్స్పెక్టర్ వారి ఆగడాలను అరికట్టలేదని విమర్శలు ఉన్నాయి.*

*– గద్వాల నడిగడ్డ, మే 30 (జనం సాక్షి) :*

తెలంగాణ రాష్ట్ర రాజధానికి చివరగా ఉన్న నడిగడ్డ ప్రాంతాన్ని ఏ అధికారి కూడా ఇక్కడ వచ్చి తనిఖీలు చేసిన పాపన పోలేదనే విమర్శలు ఉన్నాయి. ప్రజారోగ్య పరిరక్షణ కోసం నకిలీ వైద్య వ్యవస్థ ద్వారా వైద్య పరంగా ఎటువంటి విద్యార్హతలు లేకుండా పేద ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకుని నిలువు దోపిడీ చేస్తున్న వచ్చి రాని వైద్యం చేస్తున్న నకిలీ వైద్యులను గుర్తించకుండా, డ్రగ్ ఇన్స్పెక్టర్ తో సహా జిల్లా అధికారులు మామూళ్ల మత్తులో మునిగి ఏనాడు కూడా తనిఖీలు నిర్వహించలేరని ఆరోపణలు ఉన్నాయి. మెడికల్ షాప్ యజమానులు పదవ తరగతి చదివిన పిల్లల్ని మెడికల్ షాప్ లో పెట్టి ఎవరైనా పేషెంట్లు తమకు ఈ రోగం ఉందంటే ఆ రోగానికి సంబంధం లేని డిక్సోనా, డిక్లాఫోనిక్ టాబ్లెట్ ఇంజక్షన్ లను, హై యాంటీబెటిక్ ఇంజక్షన్ లైనా మోనోసిఫ్, మేరొపెనెము లాంటివి డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా అక్కడ పదవ తరగతి చదివిన వారే ఈ మందులను విక్రయిస్తుంటారు. ఇలాంటి మందులు డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా విక్రయిస్తే

ఐ సి ఎం ఆర్ గైడెన్స్ ప్రకారము క్వాలిఫైడ్ డాక్టర్స్ బ్లడ్ కల్చర్ రిపోర్ట్స్ ప్రకారము ఇలాంటి హైడ్రక్స్ రాస్తారని, ఇలాంటి మందులను క్వాలిఫైడ్ డాక్టర్స్ సిఫారసు చేయాలంటే జగ్గుతారని కానీ ఇక్కడ అలాంటి నిబంధనలు ఏమీ లేవని అలా అమ్మితే ఆరు నెలల జైలు శిక్ష పడుతుందని తెలిసినా కూడా మెడికల్ షాప్ యజమానులు విచ్చలవిడిగా డ్రగ్స్ అమ్మి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న పట్టించుకునే నాథుడు లేదని విమర్శలు ఉన్నాయి. చిన్న జ్వరం వచ్చిన మెడికల్ షాప్ యజమానులు వారికి జెంటామైసిన్ లాంటి మందులను కట్టబెడుతూ లాభార్జన చేసుకుంటున్నారు. కానీ దీనివల్ల కిడ్నీలు చెడిపోయి జిల్లాలో చాలామంది ఆసుపత్రిలో పాలవుతున్నట్లు తెలుస్తుంది. మెడికల్ స్టోర్ నిర్వాహకముల వలన జిల్లాలో రోజురోజుకు కిడ్నీ, లివర్ పేషెంట్లు ఎక్కువ అవుతున్నారని ఆరోపణలు ఉన్నాయి.

జిల్లా కేంద్రంలో ని కృష్ణవేణి చౌక్, పాత బస్టాండ్,గాంధీ చౌక్, కిష్టారెడ్డి బంగ్లా, అలంపూర్,ఐజ, మల్దకల్,గట్టు,ధరూర్, ఎర్రవల్లి శాంతినగర్, ఉండవెల్లి ,మానవపాడు మండల కేంద్రాలతో పాటు ఆయా గ్రామాలలో విచ్చలివిడిగా విక్రయిస్తున్న మెడికల్ షాప్ లో జిల్లా వైద్యశాఖ ఆరోగ్య శాఖ అధికారులు, డ్రగ్ ఇన్స్పెక్టర్, వైద్య మండలి అధికారులు చొరవ తీసుకొని వారిపై మెరుపు దాడులు చేసి పేద, బలహీన కొడుకు వర్గాల ప్రాణాలను కాపాడాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ను జిల్లా ప్రజలు కోరారు. ఈ సందర్భంగా జనం సాక్షి డ్రగ్ ఇన్స్పెక్టర్ వివరణ కొరకు ఫోన్ చేయగా అందుబాటులోనికి రాలేదు.

# గౌడ కుటుంబాలను ఆదుకుంటాం


- ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్
- దగ్ధమైన ఈతవనం పరిశీలన



**జగిత్యాల్ బ్యూరో, మే 30 (జనంసాక్షి) :** ఇటీవల అగ్ని ప్రమాదంలో ఈత చెట్లు కాలిపోయి గౌడ జీవనోపాధి కోల్పోయిన గౌడ కుటుంబాలను ప్రభుత్వపరంగా ఆదుకుంటామని, రాష్ట్ర ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హామి ఇచ్చారు. బుగ్గారం మండలం సిరికొండ గ్రామంలో ఇటీవల ప్రమాదవశాత్తు జరిగిన అగ్ని ప్రమాదంలో సుమారు 1200 కి పైగా ఈత చెట్లు దగ్ధంకాగా విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గురువారం దగ్ధమైన ఈత వనాన్ని మండల నాయకులతో కలిసి పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ షేక్ యాస్మీన్ భాషా, ఎక్సైజు సూపరింటెండెంట్ సత్తయ్యతో నష్టపరిహారంగురించి మాట్లాడారు. అగ్ని ప్రమాదంలో సిరికొండ గ్రామంలో సుమారు 1200 పైగా ఈత చెట్లు కాలిపోవడం చాలా బాధాకరమని,దీనిపై ఆధారపడ్డ కుటుంబాలు జీవనోపాధి కోల్పోయారని ఆవేదన వ్యక్తంచేశారు.నష్టపోయిన గౌడ కులస్తులను ప్రభుత్వం తరపున ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్అధ్యక్షులు వేముల సుభాష్, జెడ్పిటిసి రాజేందర్, మాజీ సర్పంచులు తిరుపతి, అశోక్ రావు, ఎన్నం కిషన్ రెడ్డి, పార్టీ నాయకులు సిగిరి అంజిత్, మహేష్, సత్తయ్య, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గుర్తింపు పొందిన డీలర్ల వద్దే విత్తనాలు కొనుగోలు చేయాలి

- ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**ములుగు బ్యూరో,మే30(జనం సాక్షి):** వ్యవసాయ శాఖ గుర్తింపు పొందిన డీలర్ల దగ్గరే విత్తనాలు కొనుగోలు చేయాలని,జిల్లాలో నకిలీ విత్తనాలు నియంత్రణకు జిల్లా స్థాయిలో 2 టాస్క్ ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వ్యవసాయ శాఖ గుర్తింపు పొందిన డీలర్ల దగ్గరే విత్తనాలు కొనుగోలు చేయాలని, విడిగా ఉన్న సంచుల్లోని విత్తనాలను కొనుగోలు చేయరాదని, సంబంధిత కంపెనీ లేబుల్ ఉన్న ప్యాకెట్లను కొనాలని తెలిపారు. కొనుగోలు చేసిన విత్తనాల ఖాళీ ప్యాకెట్లను,బిల్లులను పంటకాలం పూర్తయ్యే వరకు భద్రంగా ఉంచుకుంటే ఒకవేళ నకిలీ విత్తనాల కారణంగా దిగుబడి రానప్పుడు సంబంధిత డీలర్లపై చర్యలు తీసుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. నకిలీ విత్తనాల నియంత్రణ కోసం సహాయ వ్యవసాయ సంచాలకులు ములుగు, ఏటూరు నాగారం, విత్తన ధ్రువీకరణ అధికారి పోలీసు అధికారులతో టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేశామని, వీరు 24 గంటల పాటు అందుబాటులో ఉంటారని, రైతులు ఎవరైనా బిజి-3, హెచ్.టి ప్రతి విత్తనాలు రాత్రి వేళల్లో గ్రామాల్లో తిరిగి అమ్మే విత్తనాలు గురించి సమాచారం తెలిస్తే టాస్క్ ఫోర్స్ అధికారులు సమాచారం అందించాలని, అధికారులకు సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

# నిశ్శబ్దంలో శబ్దం

ఊరుకున్న ఉపన్యాసాలు
అలిసిపోయిన ఆవేశాలు
ఆగిపోయిన ఆరాటాలు
మూగబోయిన ప్రచారాలు!
బరువులు తగ్గినాయి
లెక్కలు మొదలయ్యాయి
అయిపోయిన నోట్లెన్ని
పెట్టెలో పడిన ఓట్లెన్ని?
తెల్ల బట్టలు మాసిపోయాయి

తిరిగిన చెప్పులు
తీరికచేసుకున్నాయి
ఉత్కంఠ మొదలయింది
ఊపిరి శబ్దం వినిపిస్తుంది!
నిన్నటి వరకు నిద్రలేని రాత్రులు
నేటి నుండి నిద్రరాని రాత్రులు
అన్నీ తెలిసిన ఓట్ల పెట్టె
ఓట్లను తన కడుపున పెట్టుకొని!
తనకు కాపలా పెట్టుకొని

హాయిగా నిద్రపోతుంది
తెరిచినప్పుడు తెర పడుతుంది!
పందెంలో ఓడిన కోడి కోతకు
గెలిచిన కోడి మేతకు!
శబ్దాన్ని తనలో దాచుకున్న నిశ్శబ్దం
గెలుపు ప్రజాస్వామ్యానిదే!
చట్టసభలు ఎదురుచూస్తున్నాయి
మా చుట్టాలు ఎవరని!!

జగ్గయ్య.జి
9849525802

# ఉపాధ్యాయులకు ఆర్జిత సెలవులు నిలువ చేయడంలో వ్యత్యాసాలెందుకు?

రాష్ట్రంలో పాఠశాలలోని ఉపాధ్యాయులందరికీ వేసవి సెలవులు ఇస్తారు. ఈ వేసవి సెలవుల్లో ఎస్ఎస్సి పరీక్షల రిజల్ట్ వచ్చిన తర్వాత పాఠశాల ప్రధానోపాధ్యాయులకు, జూనియర్ అసిస్టెంట్కు, ఆఫీస్ సబార్డినేట్ కు సెలవుల్లో పని చేసినందుకు గాను ఆర్జిత సెలవులు నిల్వ చేస్తారు. అదేవిధంగా జూన్ మూడవ తేదీ నుండి బడిబాట కార్యక్రమము నిర్వహించు సందర్భంలో ప్రధానోపాధ్యాయులతోపాటు,పాఠశాలలోని ఉపాధ్యాయులు అందరూ పాల్గొంటారు. జూన్ 12వ తారీకు వరకు ప్రభుత్వమే వేసవి సెలవులు ప్రకటించి సెలవుల్లో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించే క్రమంలో హై స్కూల్ల ప్రధానోపాధ్యాయులకు మాత్రమే వేసవి సెలవులు కోల్పోయారని ఆర్జిత సెలవులు నిల్వ చేస్తారు. వేసవి సెలవుల్లో అమ్మ ఆదర్శ కమిటీ ఆధ్వర్యంలో పాఠశాలల కరెంటు పనులు సివిల్ వర్క్ లను ప్రతిరోజు పర్యవేక్షణ కొరకు విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులకు మరియు బడిబాట కార్యక్రమంలో పాల్గొంటున్న పాఠశాల ఉపాధ్యాయులకు మాత్రమే ఎలాంటి ఆర్జిత సెలవులు నిల్వ చేయకుండా మొండి చేయి చూపిస్తున్నారు. వేసవి సెలవులు కోల్పోయి పనిచేస్తున్న వారికి అందరికీ ఆర్జిత సెలవులు నిలువ చేసుకునే విధంగా రాష్ట్ర విద్యాశాఖ ఉత్తర్వులు ఇవ్వాలని, లేనియెడల విద్యాశాఖలోని పాఠశాలలను నాన్ వెకేషన్ డిపార్ట్మెంట్ గా ప్రకటిస్తూ, మిగతా ఉద్యోగుల మాదిరిగా ఆర్జిత సెలవులు నిలువ చేయాలి.



- జాలి మహేందర్ రెడ్డి, రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు

# మహాత్ముడి గురించి తెలియని పీఎం!

*భారతదేశం జాతిపితగా పిలిచే మహాత్మా గాంధీ గురించి ఆయన పేరిట గాంధీ సినిమా వచ్చిన తర్వాతే ప్రపంచానికి తెలిసిందని, మన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ తాజాగా సెలవిచ్చారు. భారతదేశం స్వాతంత్రం కోసం త్యాగాలు, పోరాటాలు, ఉద్యమం చేసిన వారందరిని చరిత్ర లో లేకుండా చేయాలనే గాంధీ ని చంపిన గాడ్సే వారసులు భావిస్తున్నారు. ఇందులో బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం కూడ ఉన్నది.పీఎం మోడీ గాంధీ గురించి చేసిన వ్యాఖ్యలు అందులో భాగమే!*







ఎండి.మునీర్
సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు
9951865223

ప్రపంచం లోని 40 కి పైగా దేశాల్లో గాంధీ విగ్రహాలు ఉన్నాయి. నెల్సన్ మండేలా లాంటి వారు ఎందరో గాంధీని ఆదర్శంగా పేర్కొన్న దాఖలాలు ఉన్నాయి. దేశానికి శాంతి యుతంగా స్వతంత్రం సాధించిన ఘనత ఆయనది, లండన్ లో, అమెరికా, దక్షిణ ఆఫ్రికా, లలో గాంధీ అంటే ఎంతో గౌరవం మన పీఎం మోడీ పుట్టక మునుపు నుంచి ఉన్నది. చరిత్రను వక్రీకరించి భారతదేశం నిజమైన చరిత్రను లేకుండా చేయాలని, ఆర్ఎస్ఎస్ ఎజండా పెట్టుకున్నది, అందులో భాగమే ఇదంతా, అంటే అతిషయోక్తి కాదు. ముస్లిం లీగ్, పాకిస్తాన్, ఖలీస్థాన్, హిందూ, ముస్లిం, ఈసాయి అంటూ దేశంలోని 20 శాతం జనాభాను అవమానించడం, రెచ్చగొట్టే విద్వేషపు ఉపన్యాసాలు, అబద్దాలు, కూడ ఆర్ఎస్ఎస్ ఎజండాను పీఎం మోడీ ద్వారా అమలు చేయించే క్రమం లో భాగంగానే భావించవచ్చు!

## క్రిమినల్స్ ఎక్కువే!

ఈ పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న 430 మంది అభ్యర్థుల్లో 292 మంది కోట్లాధికారులు గా ఉన్నారు.ఎవరేజి 36 కోట్ల విలువ గల ఆస్తిపాస్తు లు ఉన్నాయి.43 శాతం మంది క్రిమినల్ కేసులలో ఉన్నారు.రేప్, మర్డర్ కేసులలో ఉన్నవారు కూడ పోటీ చేస్తున్నారు. ఇతర పార్టీ లలోనూ క్రిమినల్స్, క్రోర్స్ ఉన్న అభ్యర్థులు, క్రిమినల్స్ లేరని కాదు కానీ, బీజేపీ లాంటి, తామే దేశభక్తులమని, చెప్పుకునే వారి గురించి ఇప్పుడు దేశమంతా చర్చిస్తున్నారు. పొలిటికల్ సైన్స్ చదువుకున్నాము, పీజీ చేసాము అని చెప్పుకునే వారే మహాత్మా గాంధీ పేరిట సినిమా వచ్చేంత వరకు గాంధీ ప్రపంచానికి తెలియడనే విషయంను కావాలనే ప్రచారం లోకి రావాలని మాట్లాడారు.సినిమా వచ్చాకే గాంధీ గురించి ప్రపంచం అంతా తెలిసిందని పేర్కొనడం ఏమిటి? ఎవరిని మూర్ఖులు చేసే లక్ష్యం ఇది!

## అంధభక్తుల నమ్మకం!

ఇలా తమని తాము తన పుట్టుక బయాలజికల్ కాదని, పరమాత్మ తనని పంపాడని తన అంధ భక్తులను నమ్మించి, ఎన్నికల్లో గెలువడానికి ఏది బడితే అది మాట్లాడొచ్చా? దేశానికి ఆయన పీఎం కాబట్టి ఆయన వ్యాఖ్యలు ఎన్నికల నిబంధనల ఉల్లంగింపు కిందికి రావా? ఇవే మాటలు, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ,ఆర్జెడి నేత తేజస్వి యాదవ్, బెంగాల్ సీఎం మమతా బెనర్జీ, ఢిల్లీ సీఎం కేజీరీ వాల్,యూపీ మాజీ సీఎం అఖిలేష్ యాదవ్ అని ఉంటే ఊరుకునే వారా? హంగామా చేసే వారు! కేవలం అధికారం ఉందని ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఎట్లా? ఈ నెల 4 వరకు, ఆగండి, ఓటర్లు కర్రు కాల్చి వాత పెట్టిన ఓటు ఫలితం రానున్నది!ఇంకా నాలుగు రోజుల మాటే, నాలుగు రాత్రులు గడచి తెల్లారితే చాలు! అంతా తేలిపోతుంది!జూన్ ఒకటిన ఏడవ విడుత పోలింగ్ కోసం ప్రచారం గురువారం ముగిసింది!ఇక పోలింగ్ అనంతరం కౌంట్ డౌనే!

# ఎన్నికల పండుగలు -సామాజిక అసమానత్వం

ఎన్నికలు ప్రజలకు ఎలాంటి న్యాయం ఇస్తున్నాయన్న విషయంలో నేడు ఎన్నో ప్రశ్నలు వస్తున్నాయి. 1990 కి ముందు ఎన్నికలు ఒక ఎత్తు అయితే, 2014 తర్వాత మరో ఎత్తు. 1990కి ముందు 1950 తర్వాత ధనిక వర్గం నియంత్రించిన ఎన్నికల పర్వాల్లో కనీసంగానైనా చిన్న చిన్న పార్టీలు, ఇండిపెండెంట్ అభ్యర్థులు, వామపక్షాలు పోటీ చేయగలిగే ఒక అవకాశం ఉండేది. పార్లమెంటులో అత్యధిక సీట్లలో ఇతర పార్టీలు కూడా ఉండేవి. వామపక్షాలు కూడా ఉండేవి. న్యూక్లియర్ డీల్ కు ముందు కూడా వామ పక్షపార్టీల అభ్యర్థులు బాగానే ఉన్నారు. ఒక బిల్లు ఆమోదం పొందేలోగా చాలా చర్చలు జరిగేవి. చివరికి, రాజ్యాంగం అమల్లోకి వచ్చే ముందు కూడా ఎన్నో అంశాలమీద చర్చలు జరిగాయి. కానీ, 1990 తర్వాత ప్రపంచీకరణ అనే ఒక కొత్త రకం ఆర్థిక విధానంతో ప్రజా జీవితంలో పెనుమార్పు రాసాగింది. బయటి పెట్టుబడులు విపరీతంగా రాసాగాయి. ఆ పెట్టుబడులకు అనుకూలమైన ఆర్థిక సామాజిక సాంస్కృతిక రంగానికి పునాదులు పడ్డాయి. ప్రజల ఆలోచనా స్రవంతిలో మార్పు వచ్చింది, రాజకీయ రంగంలో మార్పు వచ్చింది. సామాజిక, సాంస్కృతిక జీవితాల్లో మార్పు వచ్చింది. కంజుమరిజం విపరీతంగా పెరిగింది. ఎన్నికల నిర్వహణ లో మార్పు వచ్చింది. పబ్లిక్ సెక్టార్ మెల్లమెల్లగా తెర వెనక్కి జరిగి, ప్రైవేటు సెక్టార్ ఆ స్థానాన్ని ఆక్రమించింది. తొంబైకి ముందు కాస్తా కూస్తా ఉన్న సమిష్టి వాదం పక్కకు తొలగసాగింది. విద్యార్థి సంఘాలు, యువ సంఘాలు అత్యంత ప్రభావాన్ని సామాజిక జీవితాల్లో చూపించాయి. ఎస్ ఎఫ్ ఐ , డి వై ఎఫ్ ఐ లాంటి విద్యార్థి సంఘాల్లో యువత సామాజిక పాత్రని పోషించింది. బెంగాల్ లో కూడా ఈ సంఘాలు అన్యాయాన్ని ప్రశ్నించడంలో ముందుండేవి. సామాజిక, రాజకీయ, సాంస్కృతిక జీవితాల్లో సమిష్టివాదం కనిపించేది. ఉద్యమాలు కనిపించేవి. ధరల పెరుగుదల కోసం, ప్రజల జీవితాల్ని ప్రభావితం చేయగలిగే అంశాల మీద ప్రజల నినాదాలు, ప్రజల పోరాటాలు కనిపించేవి. మెల్లమెల్లగా ప్రపంచీకరణ పతన విలువలు సమాజాన్ని ఆక్రమించ సాగాయి.

విద్యలో ప్రైవేటీకరణ విపరీతంగా పెరిగి విద్యను ఒక సరుకుగా మార్చి, విపరీతమైన వ్యాపారం చేసుకోవడానికి కార్పొరేట్ల పండగ ఆరంభమైంది. ఇదిలా ఉంటే, సాధారణ మనిషి జీవితాన్ని ప్రభావితం చేయగలిగే ఎన్నో అంశాలు పక్కకు తొలగాయి. హక్కుల కోసం బంద్ అనేది అభివృద్ధి కోరుకోని పార్టీల, యూనియన్ల చర్యగా విమర్శించారు. ఏమాత్రం అవసరం లేని విషయాలు, అప్రధానమైన విషయాలు, మతాలు, మతాల మధ్య సంఘర్షణలు, ప్రజలు, సమూహాలు తినే ఆహార పదార్థాలు,కట్టుకునే బట్టలు,సాంస్కృతిక చిహ్నాలు ప్రధాన స్రవంతిని ఆక్రమించాయి. మెల్లమెల్లగా పౌరుడు మరో పౌరుడి నుంచి వేరు కావడం ఆరంభం అయింది. అమర్త్యసేన్ ఆర్గ్యుమెంటేటివ్ ఇండియన్ స్థలం లో ట్రోల్స్ ఆక్రమించారు. వీరు చర్చించడం లేదు. దూషిస్తున్నారు. ప్రశ్నను అభివృద్ధి నిరోధక చర్యగా చూస్తున్నారు. మనలోంచి మన మనిషి మనకు శత్రువు కావడం చూస్తున్నాం. ఫలానా సమయంలో నువ్వు ఎక్కడున్నావు? ఫలానా నాయకుడిని నువ్వు ఏమీ అనవు.. అంటూ తర్కాన్ని హైజాక్ చేసి ఎమోషనల్ సెంటిమెంట్ ను ముందుకు తేవడం చూస్తున్నాం.

ధరల పెరుగుదల, నిరుద్యోగ సమస్య, కార్మికుల, రైతుల హక్కులు పక్కకు జరిగాయి. ఇదంతా ఏదో ఒక్క రోజో, ఒక్కనెలలోనో యాదృచ్ఛికంగా జరిగిన సంఘటన కాదు. ఎంతో ప్రణాళికాబద్ధంగా, ఎంతో వ్యూహంతో ప్రధాన స్రవంతిలోకి పంపింగ్ చేసిన భావజాలం. ఒక వ్యవస్థ ధనిక వర్గం కోసం పని చెయ్యాలి అంటే, ఆ వర్గం కోసం అర్పితం కావాలి అంటే ఆ వ్యవస్థకు ఒక ప్రత్యేక భావజాలం కావాలి. ఫాసిస్టు భావజాలం ముందుకు రావాలి అంటే ప్రగతిశీల భావజాలం మొదట నశించాలి. ప్రజాస్వామ్య భావజాలం నశించాలి. వ్యక్తి పూజ పెరగాలి. సమాజం కోసం పనిచేసే యువత తమకోసం మాత్రమే



ఆలోచించే కేరిరిస్టులు కావాలి. మరోవైపు, పురాతన గ్రంథాలను గ్లోరిఫై చెయ్యాలి. సర్వస్వం అందులోనే ఉందని సైన్సుని చిన్న చూపు చూడాలి. మెజారిటీ మతం ప్రమాదంలో ఉందని ప్రజల దృష్టిని మరల్చాలి. అదే జరుగుతోంది. ఇదే దారిలో సామాజిక సమస్యలు యువత పరిష్కారం చెయ్యాల్సినవి కావనీ, వారు బుద్ధిగా చదువుకోవాలి అనీ, రాజకీయాల్లో వారి పాత్ర ఏమీ లేదనీ, సామాజిక, సాంస్కృతిక వేదికలలో వారి పాత్ర ఏమీ లేదనీ యువత మెదళ్ళలో ఇంజెక్ట్ చేసే ప్రక్రియ ఆరంభం అయింది. ఫలితంగా మెజారిటీ యువత ప్రధాన స్రవంతి నుంచి పక్కకు జరిగింది. అలా జరిపారు. ఒక పెద్ద సామాజిక శక్తిని సామాజిక సమస్యల నుంచి పక్కకు జరపడం తో ధనిక వర్గాలు, బూర్జువా వర్గాలు హాయిగా ఫీలయ్యాయి.దోపిడీ మరింత పెరిగింది. ఆశ్చర్యకరంగా, యువతరం ఈ దోపిడీకి స్పందించకుండా చెయ్యడానికి హిందూ ముస్లిం నెరేటివ్ ప్రధాన స్రవంతిలోకి వచ్చింది. వాస్తవమైన అంశాలు మరచిపోయి,యువత బుద్ధిగా చదువుకున్నారు. 2014 తర్వాత ఉద్యోగాలు దొరుకుతాయనీ, 2014 కు ముందు జరగని అభివృద్ధి ఏదేదో జరుగుతుందని ఆశ పడ్డారు. కానీ ఎంతమందికి ఉద్యోగాలు లభించాయన్నది గణాంకాలు చూస్తే అర్థం అవుతుంది. ఎద్దేలు కర్ణాటక వారి అధ్యయనం ప్రకారం, ఉత్తర ప్రదేశ్ లో 2023 లో 16 వేల పోస్టులకు 50 లక్షల దరఖాస్తులు వచ్చాయి. కానీ, మరోవైపు,బిలియనైర్ల సంఖ్య 56 నుండి 169 మందికి చేరింది. 2013 లో అదానీ ఆస్తి 25 వేల 792 కోట్లు. 2022 లో అది 7 లక్షల 48 వేల 800 కోట్లు. 2014 లో అంబానీ ఆస్తి లక్ష 54 వేల 742 కోట్లు . 2022 లో 7 లక్షల 54 వేల 620 కోట్లు. వీరంతా చాలా శ్రమిస్తున్నారనీ , అందుకే వారు అలా అభివృద్ధి అయ్యారనీ, యువతరం అలానే ప్రయత్నిస్తే, వారిని ఆదర్శంగా తీసుకుంటే ముందుకు వెళతారని వ్యక్తిత్వ వికాస నిపుణులు ప్రవచనాలు పలుకుతారు. మరి దేశంలోని కోట్ల కొలది యువత ప్రైవేటు విద్యా సంస్థల్లో లక్షలు పెట్టి నడుము నొప్పి చేసుకొని శ్రమిస్తున్నారనీ మనకు తెలుసు., వారికీ సరయిన దారి ఎందుకు దొరకడం లేదు? అనే ప్రశ్నకు సమాధానం నాయకుల నుంచి దొరకదు. యువతలో, రైతుల్లో ఆత్మహత్యలు ఎందుకు పెరుగుతున్నాయి? సమాధానం ఎవరూ చెప్పలేదు . పౌరుల జీవితాలకీ, దేశం అమలు చేస్తున్న ఆర్థిక విధానాలకీ సంబంధం ఉంటుందనేది యువతకూ, నిరుద్యోగులకూ, ప్రజలకూ తెలియజేసే మార్గాలు లేవు.

2014 ఎన్నికల పర్వం భారతదేశ చరిత్రలో కనీవినీ ఎరగని స్థాయిలో కొనసాగింది. ఎన్నికలు ఒక రాజకీయపరమైన, ప్రజలకు సంబంధం లో ఉన్న చర్యగా కాకుండా ఒక పరిశ్రమ యొక్క ఈవెంట్ మేనేజ్మెంట్ గా మారిపోయాయి. ఇందుకోసం ఎన్నికల నిర్వహణను ఈవెంట్ మేనేజ్మెంట్ గా మార్చేసే ప్రశాంత్ కిషోర్ల అవసరం పార్టీలకు వచ్చింది. వీరు, వీరు నడిపే సంస్థలు విప్లవాత్మక స్థాయిలో మేనేజ్మెంట్ రంగంలో వచ్చిన అభివృద్ధికర మార్పుల్ని ఎన్నికల కోసం ఉపయోగించి నాయకులను గెలిపించడమే అతి ముఖ్యమైన ఆశయంగా తీసుకొని పనిచేశాయి. అవసరమైతే ప్రత్యర్థి వ్యక్తిగత జీవితాల్లోకి జొరబడి బయటి దేశాల్లో ఉన్నతమైన విద్యా సంస్థల్లో చదివిన నాయకుల్ని కూడా దద్దమ్మలుగా మార్చేసే వాట్సాప్ యూనివర్సిటీ ప్రయోగాలు కొనసాగాయి. చదువు లేని వాళ్ళ మాట పక్కన పెడదాం. చదువుతున్న కోట్లకొలది ప్రజలు ఇప్పుడు మనువాద భావజాలం పఠిస్తున్నారు. ఎన్నికల సమయాల్లో విపరీతమైన డబ్బు నీళ్లలా ప్రవహిస్తుంది. ఎన్నికల కమిషన్ ఎన్ని లెక్కలు అడిగినా, ఎంత గట్టి నియమాలను అమలు చేసినా ఎన్నికలు అత్యంత విలాసవంతమైన వ్యవహారంగా మారిపోయాయి. ఇటీవల ప్రఖ్యాత ఆర్థిక వేత్త ప్రభాత్ పట్నాయక్ అన్నట్టు ఎన్నికలు సరుకుగా మారిపోయాయి. పెట్టుబడిదారీ వ్యవస్థలో అన్నీ సరుకుగా మారినట్టే ఎన్నికలు కూడా సరుకుగా మారిపోయాయి. సోషలిజం విలువలు ఇంకా పనికి రానివని, సోషలిస్టు వ్యవస్థలు ఊహాగానాలు మాత్రమే అనీ, వాస్తవం లో అవి నిలదొక్కుకోలేవనీ నమ్మించారు . నేడు, పర్సు బరువుగా ఉన్న నాయకులూ, పార్టీలే గెలవగలిగే పరిస్థితి నెలకొంది అని ప్రముఖ ఆర్థికవేత్త ప్రభాత్ పట్నాయక్ అన్నారు. వామపక్ష ప్రభుత్వాన్ని పక్కకు తోసి వచ్చిన తృణమూల్ అత్యంత అవినీతి లో కూరుకుపోయింది. ఉద్యోగాల నియామాలలో వినిపిస్తోన్న అవినీతి ఇంతకుముందు బెంగాల్ లో వినలేదు. ప్రజలకు మరో దారి కనిపించడం లేదు. కానీ, దేశం మొత్తం మీద మార్పు కోరుతున్నారు.కానీ, దాన్ని డీ రెయిల్ చేసే కుట్ర ఆధిపత్య భావజాలంతో, మనువాద భావజాలం తో , కార్పొరేట్ల ఆశీర్వాదంతో కొనసాగుతోంది. 2019 ఎన్నికలు కూడా అంతకు మరింత ఎక్కువ స్థాయిలో ముందుకు జరిగి ఎన్నికలను మరింత కాస్ట్ లీ సరుకుగా మార్చేశాయి. రాజకీయ నాయకుల్ని సెలబ్రిటీలుగా మార్చేశారు. నాయకులని కల్ట్ ఫిగర్ గా మార్చేశారు. ఆరాధ్య దైవంగా మార్చేశారు.

2024 పార్లమెంటరీ ఎలక్షన్ విషయంలో ఆలోచించినా సరే కథ అలానే ఉంది. ఎలక్టోరల్ బాండ్ల విపరీతమైన కొనుగోళ్లు, దానధర్మాలు సుప్రీంకోర్టు ద్వారా మనకు తెలిసాయి. అత్యంత భారీ స్థాయిలో కార్పొరేట్లు రాజకీయ పార్టీలకు దానధర్మాలు చేశాయి. చేస్తున్నాయి. చాప కింద నీరులా కొనసాగుతున్న ఈ కార్పొరేట్ ఫండింగ్ అనేది ఎప్పటినుంచో కొనసాగుతున్నా ఇటీవలే బయటపడింది. ఈ ఎలక్టోరల్ బాండ్లలో అత్యధికంగా ప్రయోజనం పొందింది కేంద్రంలోనూ, కొన్ని రాష్ట్రాల్లోనూ ఉన్న బిజెపియే. ఆ తర్వాత, ఇతర పార్టీలు కూడా ప్రయోజనం పొందాయి. మొత్తం మీద 2019 ఏప్రిల్ 12 నుంచి 2024 ఫిబ్రవరి 15 వరకు దాదాపు 1300 కార్పొరేట్ సంస్థలు దాదాపు ఇరవై పార్టీలకు 12 వేల 145 కోట్ల విరాళాలు అందించారు.2018 జనవరి నుంచి కూడా కలుపుకుని చూస్తే 12 వేల 769 కోట్లకు చేరుతుంది. ఒక్క ఫ్యూచర్ గేమింగ్ అండ్ హొటల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ అనే సంస్థ మొత్తంగా 1368 కోట్ల రూపాయల ఎలక్టోరల్ బాండ్లు కొని వివిధ రకాల పార్టీలకు అందజేసింది. తృణమూల్ కాంగ్రెస్ పార్టీకి 542 కోట్లు, డిఎంకె కి 509 కోట్లు, వై ఎస్ ఆర్ సి పి కి 149 కోట్లు, బిజెపి కి వంద కోట్లు, కాంగ్రెస్ పార్టీ కి 50 కోట్లు ఫండింగ్ చేసింది. ఒక లాటరీ కంపెనీ ఇంత అధిక స్థాయిలో బాండ్లను కొని రాజకీయ పార్టీలకు సంతోష పెట్టడంలో ఏ రకమైన ప్రయోజనాలు ఉంటాయి అనేది మనం అర్థం చేసుకోవచ్చు. ఒక

*రెండు వందల సంవత్సరాల స్వాతంత్ర్య పోరాటం తర్వాత మన దేశాన్ని ఒక గొప్ప ప్రజాస్వామ్య దేశంగా రూపొందించాలని అనుకున్నాం. స్వేచ్ఛ, సమానత్వం, ప్రాథమిక హక్కులు అని ఎన్నో గొప్ప విషయాలు రాజ్యాంగంలో రాసుకున్నాం. సాధారణ మనిషికి, రైతుకు, కార్మికునికి ఒక ఉన్నతమైన జీవితాన్ని ఇవ్వాలని అనుకున్నాం,. కులాలు, మతాలకు అతీతంగా దేశాన్ని ముందుకు తీసుకుపోవాలని అనుకున్నాం. ఆధిపత్య భావజాలాన్ని పక్కకు జరిపి, అంటరానితనం రూపుమాపి ఇన్నాళ్లుగా, ఇన్నేళ్ళుగా అణగారిన జాతులకు సమాజంలో ఉన్నతమైన స్థానం ఇచ్చి దేశ ప్రగతికి పాటుపడాలని అనుకున్నాం. ఇటీవలి 'దేశస్తులంతా కలిసి నడువవలనోయ్' అని ఆశపడ్డాం. కానీ, ఎన్నికలు సరుకులైపోయాయి. ఇటీవలి ఎలక్టోరల్ బాండ్ల కుంభకోణం మన ఆశల్ని నిరాశలుగా మార్చేస్తోంది.*

ప్రైవేటు ఆసుపత్రి, 36 ఫార్మా కంపెనీలు 93 కోట్ల రూపాయల ఎలక్టోరల్ బాండ్లు కొని పార్టీలకు దానం చేశాయి. ఇది మరింత ఆశ్చర్యం కలిగించే విషయం. ఫార్మా కంపెనీలు మందుల ధరలను సాధారణ మనిషికి అందుబాటులో ఉంచి, సామాజిక న్యాయం ఇవ్వాల్సి ఉండగా, అలా ప్రభుత్వాలు ఆయా కంపెనీలకు సూచనలు ఇవ్వాల్సి ఉండగా ఇంతేసి డబ్బు దానధర్మాలు చేసే ఫార్మా కంపెనీలు ఆయా మందుల ధరలను తగ్గించాల్సింది విడిచి ధరలు ఆకాశానికి అంటేలా చేస్తాయి కదా. ఇవే కాకుండా, మైనింగ్, ఇంజినీరింగ్ కంపెనీలు కూడా ఈ దారిలోనే రేసుగుర్రంలా పయనించాయి. ఇదిలా ఉంటే, పశ్చిమ బెంగాల్లోని తృణమూల్ కాంగ్రెస్ పార్టీ కూడా బాగానే ప్రయోజనం పొందింది. లాటరీ రారాజు ఇక్కడ కూడా విన్యాసాలు చేశాడు. బీర్ భూమ్ లోని తృణమూల్ పార్టీ నాయకుడు,ఆయన కుటుంబం మూడు సార్లు లాటరీ గెలిచారంటే మాటలా? మార్చి 2018 నుంచి జూలై 2021 వరకు 7380.638 కోట్ల రూపాయల విలువైన 14363 ఎలక్టోరల్ బాండ్లు అమ్మకాలు జరిగాయి. ఇప్పటివరకు అన్ని పార్టీలు కలిసి 12 వేల కోట్ల రూపాయలు సంపాదించాయి. బీజేపీ కి 6566.11 , కాంగ్రెస్ కి 1123.29 కోట్లు ఈ బాండ్లు అందించాయని ఏ డి ఆర్ రిపోర్ట్ ద్వారా తెలుస్తోంది.


ఇంత అధిక స్థాయిలో కార్పొరేట్లు, కంపెనీలు మందుల కంపెనీలు, లాటరీ కంపెనీలు, ఇంజనీరింగ్ కంపెనీలు, రియల్ ఎస్టేట్ కంపెనీలు, మైనింగ్ కంపెనీలు రాజకీయ పార్టీలకు ఫండింగ్ చేయడం వెనుక వారి ప్రయోజనాలు ఏవో ఉండవా అనే ప్రశ్న నాగరిక సమాజానికి వస్తుంది. భారత ప్రభుత్వం ప్రజల కోసం అని చెబుతూ తీసుకున్న ఇటీవలి నిర్ణయాలు, తీసుకోబోతున్న నిర్ణయాలు ఈ ఫండింగ్ ద్వారా ఏదైనా ప్రభావితం అయ్యాయా అనే ప్రశ్నలు రాక మానవు. కార్పొరేట్లకు సునాయాసంగా లభిస్తున్న గనులు, విమానాశ్రయాలు, ప్రభుత్వ ఆస్తులు ఇంకా ఎన్నో చట్టాల్లో సరళీకరణలు ఇదంతా కూడా ఆశ్రిత పెట్టుబడిదారీ విధానానికి ఉదాహరణ కాదా!

ప్రజా ప్రభుత్వాలు, ప్రజల ఎన్నికలు, ప్రజల పండుగలు, ప్రజలే చరిత్ర నిర్మాతలు, ప్రజాస్వామ్యం ప్రజలే నిర్మిస్తారు అనే మాటలు చిన్నప్పటి నుంచి అచ్చు పుస్తకాల్లో చదువుకుంటూ వస్తున్నాం. ఈనాడు విపరీతమైన ఎన్నికల కమాడిఫికేషన్లో ఎంతవరకు ఇవి నిజమవుతాయి? ఎన్నికలు నేడు పరిశ్రమలుగా మారిపోయాయి. గెలవడానికి కోట్ల రూపాయలు ఖర్చు అవుతున్నాయి. ఎన్నికలలో గెలుస్తారా లేదా తర్వాత మాట. ఎన్నికల్లో నిల్చోడానికి కూడా వందల కోట్లు ఉన్న వారు మాత్రమే అర్హులుగా కనిపిస్తున్నారు. సాధారణ ప్రజలు, సాధారణ పార్టీలు, వామపక్ష పార్టీలు ఇంత పెద్ద వ్యాపారంలో ఎక్కడ కనిపిస్తాయి? దారి తప్పుతున్న ప్రజాస్వామ్యాన్ని మరలా సరయిన దారిలోకి మళ్ళించాల్సిన అవసరం ఉంది.



కేశవ్
అధ్యాపకులు, రచయిత, విశ్లేషకులు, సంపాదకులు

# అతి సులభంగా అధిక బరువు తగ్గండి ఇలా!



అధిక బరువు తగ్గించుకోండి అతి సులభంగా.. ప్రపంచవ్యాప్తంగా స్థూలకాయ సమస్య నానాటికీ పెరుగుతూనే ఉంది. స్థూలకాయం వల్ల వచ్చే అనేక సమస్యలు బిపి, కొలెస్ట్రాల్, మధుమేహం, థైరాయిడ్ పి సి ఒ డి ఇంకా అనేక రకాల సమస్యలన్నీ అధిక బరువు వల్లనే వస్తున్నాయి, ముఖ్యంగా చాలామంది అధిక బరువు వల్ల మధుమేహానికి దగ్గరవుతున్నారు. ఇంకా గుండె సమస్యలు, కిడ్నీ సమస్య కూడా విపరీతంగా అధిక బరువు వల్ల పెరుగుతుందని అనేక పరిశోధనలు వెల్లడించాయి. ఆడ మగ చిన్నపెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరూ ఒబేసిటీ తోని అంటే అధిక బరువుతోని బాధపడుతున్నారు. అధిక బరువు నుంచి స్థూలకాయంకు దారి తీసినప్పుడు సమస్య మరింత తీవ్రమవుతోంది. తప్పకుండా ఆహార నియమాలు పాటించుకుంటూ కొన్ని రకాల ఆయుర్వేద ఔషధాలు తీసుకున్నట్లయితే అధిక బరువును కచ్చితంగా సునాయాసంగా తగ్గించుకోవచ్చు, కావలసిందల్లా మనకు గట్టి సంకల్పం ఉండాలి. కచ్చితంగా తగ్గాలనే స్థిర నిర్ణయం ఉంటే అధిక బరువును తగ్గించుకోవడం అసాధ్యం ఏమీ కాదు. తప్పకుండా బరువు తగ్గించుకోవచ్చు, మన వయసు ఎంత ఉంది, మన బరువు ఎంత ఉంది, మన హైట్ ఎంత ఉంది, మన బిఎంఐ (బాడీ మాస్ ఇండెక్స్) ఎంతమంది బిఎంఆర్ ఎంత ఉంది చూసుకొని, తదనుగుణంగా ఆహార నియమాల్లో మార్పులు చేసుకోవాలి. అతి ముఖ్యంగా( కార్బోహైడ్రేట్స్) పిండి పదార్థాలను తగ్గించడం వల్ల అధిక బరువును అతి సులభంగా తగ్గించుకోవచ్చు. ఫైబర్ అధికంగా ఉండి ప్రోటీన్ అధికంగా ఉండే పదార్థాలు తింటూ పిండి పదార్థాలను పూర్తిగా తగ్గించుకుంటూ వస్తే కొవ్వు రోజుకింత తగ్గిపోతూనే ఉంటుంది. బరువు తగ్గాలనే సంకల్పం గట్టిగా ఉంటే బరువు తగ్గడం మాత్రం నిజంగా చాలా సులభం. కాస్త జిహ్వా చాపల్యాన్ని తగ్గించుకొని ప్రకృతి ఉత్పత్తులను లేదా ప్రాకృతిక ఆహార పదార్థాలను యధాతథంగా తీసుకోవాలి , అధిక ఫైబరు అధిక ప్రోటీన్ తక్కువ కార్బోహైడ్రేట్స్ ఉన్న పదార్థాలు తింటూ, సమయానికి వ్యాయామం చేసుకుంటూ, మంచి నిద్రపోతూ మలబద్ధకం లేకుండా చూసుకుంటూ, సాయంత్రం 6 , 7 మధ్యలోనే రాత్రి భోజనం పూర్తి చేసుకుని ఉదయం 11 తర్వాత మాత్రమే ఆహారం తీసుకుంటే క్రమేనా వేగంగా సహజసిద్ధంగా ఎలాంటి ఇబ్బంది లేకుండా బరువు తగ్గడం తప్పకుండా జరుగుతుంది. బరువు తగ్గడానికి ముఖ్యంగా మనము వరి అన్నాన్ని అందులో తెల్ల బియ్యాన్ని, పంచదారను, బెల్లము, తీపి పదార్థాలు అన్నింటిని తేనెతో సహా, తీయగా ఉండే ఫలాలను, మామిడిపండు సీతాఫలము సపోటా అరటిపండు లాంటివి పూర్తిగా మానేసి, వీలైతే (నాన్ వెజిటేరియన్ ) మాంసాహారం తీసుకునే వారైతే ఎగ్స్ కానీ, చికెన్ కానీ, ఫిష్ కానీ, మటన్ కానీ తీసుకోవచ్చు, అయితే తప్పకుండా గుర్తుంచుకునేది ఏంటి అంటే కార్బోహైడ్రేట్స్ కలిగి ఉన్న పదార్థాలను చాలా మట్టుకు తగ్గించాలి, పూర్తిగా మానేస్తే ఇంకా మంచిది. ఫ్యాట్ తీసుకోవడం వల్ల ఫ్యాట్ ఏమీ పెరగదు కొవ్వు తీసుకోవడం వల్ల కొవ్వు పెరగదు, కార్బోహైడ్రేట్స్ తీసుకోవడం వల్లనే కొవ్వు పెరుగుతుంది, ఈ ఒక్క విషయము తెలియక చాలా మంది ఎంత ప్రయత్నించినా బరువు తగ్గక విసిగి వేసారి పోతూ ఉంటారు, అందుకని పిండి పదార్థాలను మానేసి వాటిస్తానంలో హై ప్రోటీన్ ఉన్న మాంసాహారాలు కానీ, లేక మొలకెత్తిన విత్తనాలు కానీ, లేక ఆలస్యంగా జీర్ణమయ్యే హాయ్ ఫైబర్ ఉన్న ఆహారాలు కానీ కూరగాయలు కానీ, విత్తనాలు కానీ, డ్రై ఫ్రూట్స్, డ్రై నట్స్ కానీ ఇలా ఎన్నో రకాల వాడుకోవచ్చు కార్బోహైడ్రేట్స్ తీసుకోవాలనుకుంటే ఎర్ర బియ్యం కానీ, నల్ల బియ్యం కానీ, కినోవా రైస్ కానీ, కొద్ది పరిమాణంలో తీసుకోవడం వల్ల కూడా బరువును తగ్గించుకోవచ్చు. తప్పకుండా ప్రతిరోజూ ఉదయం ఒక రెండు గంటల వ్యాయామం ఉంటే మంచిది. నడక వల్ల కూడా బరువు త్వరగా తగ్గుతారు. ఆహార నియమాలు తప్పకుండా పాటించాలి పంచదార అస్సలు వాడకూడదు. కాఫీ, టీలు మానేయడం ఉత్తమం. ఒకవేళ తాగినా వాటిలో పంచదార లేకుండా మాత్రమే తాగాలి. మానసిక ఒత్తిడి ఉన్నా బరువు తగ్గడం కష్టంగా ఉంటుంది. అలానే థైరాయిడ్ ఉన్న ఇతర మరే దుర్వ్యసనాలు ఏమాత్రం ఉన్న, బరువు తగ్గడం ఇబ్బందికరంగా ఉంటుంది. వాటి వల్ల అనేక ప్రమాదాలు కూడా ఉంటాయి కాబట్టి చెడు వేవ్యసనాలు మానేయడం అత్యుత్తమం.ఇలా సహజ సిద్ధమైన జీవనశైలి, ఆహార నియమాలు అవలంబిస్తే బరువు తగ్గడంతో పాటు గుడ్ కొలెస్ట్రాల్ పెరిగి (మంచి కొవ్వులు) పెరిగి బాడ్ కొలెస్ట్రాల్ తగ్గి (చెడు కొవ్వులు) తగ్గి గుండె ఆరోగ్యం మరింత మెరుగవుతుంది.

అనేక సమస్యలు అధిక బరువు వల్లనే వస్తున్నాయి ఆధునిక జీవనశైలి నడక సరిగా లేకపోవడం సమయానికి తినకపోవడం, అధికంగా తినడం, త్వరగా జీర్ణం అయ్యే ఆహార పదార్థాలు తినడం వల్ల జీవక్రియలు అదుపుతప్పి విపరీతంగా శరీరంలో కొవ్వు పెరిగే ప్రమాదం ఏర్పడుతుంది. తప్పకుండా బరువును అదుపులో ఉంచుకోవాలి ఆరోగ్యమైన రీతిలో. బరువును తగ్గించుకొని అనేక వ్యాధుల నుంచి మనల్ని మనం రక్షించుకోవచ్చు. తప్పకుండా ఈనియమాలు పాటించండి ఎన్నికిలోలైనా బరువు తగ్గుతారు . బరువు తగ్గడానికి మీకు ఎలాంటి సమస్యలు ఉన్నా ఎలాంటి సలహాలు కావాలన్నా మమ్మల్ని కూడా సంప్రదించవచ్చు. అంతేకాకుండా బరువు తగ్గడానికి మేధోహర లేదా మేధోనాశక్ లాంటి ఆయుర్వేద ఔషధాలు కూడా ఎంతో పని చేస్తుంటాయి. వాటితో పాటు ఈ ఆహార నియమాలు పాటిస్తే మరింత త్వరగా వేగంగా ఆరోగ్యంగా బరువు తగ్గవచ్చు. కేవలం 50 రోజుల్లో 10 కిలోల చొప్పున ఎంత కావాలంటే అంత వరకు బరువు తగ్గించుకోవచ్చు. తప్పక ప్రయత్నించి చూడండి అతి సునాయసంగా మీరు బరువు తగ్గడం మీ చేతుల్లోనే ఉంది



డాక్టర్ సింహాచలం లక్ష్మణ్ స్వామి
హైదరాబాద్, 9908289830

## ప్రత్యేక వాహనాన్ని ఏర్పాటు చేయాలి

### కార్పొరేటర్ నవజీవన్ రెడ్డి

ఎల్బీనగర్ మే 30 (జనం సాక్షి)



విరిగిన చెట్ల కొమ్మలు తొలగించడానికి ప్రత్యేక వాహనాన్ని ఏర్పాటు చేయాలని శానిటేషన్ అధికారులకి కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి శానిటేషన్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి శుక్రవారం నాడు డివిజన్లోని హయత్ నగర్ పాత గ్రామం మరియు సాయి కాలనీలో శానిటేషన్ అధికారులతో కలిసి పర్యటించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత రెండు రోజుల ముందు ఈదురు గాలులతో కురిసిన భారీ వర్షం వల్ల డివిజన్లోని ప్రతి కాలనీలోను చెట్ల కొమ్మలు విరిగి ఎక్కడపడితే అక్కడ పడడంతో కాలనీ వాసులకు ఇబ్బందికరంగా మారిందని చెట్ల కొమ్మలను తొలగించడానికి రొండు, మూడు రోజులు ప్రత్యేక వాహనాన్ని ఏర్పాటు చేయవలసిందిగా శానిటేషన్ డిఈ లావణ్యకి వారు తెలపడం జరిగింది. ఈ పర్యటనలు శానిటేషన్ జవాన్ లక్ష్మయ్య, సూపర్వైజర్లు నగేష్, మల్లేష్ కాలనీ వసూలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల జీవితంలో 10వ తరగతి మైలురాయి లాంటిది

### రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక

ఇబ్రహీంపట్నం,మే 30 (జనం సాక్షి)

ప్రతి విద్యార్థిని, విద్యార్థుల జీవితంలో పదవ తరగతి మైలురాయి వంటిందని, విద్యార్థులు సాధించిన విజయంలో పాలుపంచుకోవడం సంతోషంగా ఉందని జిల్లా కలెక్టర్ శశాంక అన్నారు. గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రతిభా పురస్కారాలు 2024 కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శశాంక ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 50 వేల 807 మంది విద్యార్థిని విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాయడం జరిగిందని అందులో 46 వేల 245 మంది విద్యార్థిని విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడం జరిగిందని అన్నారు. 36 ప్రభుత్వ పాఠశాలలు వంద శాతం ఉత్తీర్ణత సాధించడం జరిగిందని, 10/10 గ్రేడ్ పాయింట్స్ ను 50 మంది విద్యార్థిని విద్యార్థులు సాధించడం జరిగిందని తెలిపారు.



82.22 శాతం ఉత్తీర్ణత సాధించడం జరిగిందని అన్నారు. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరము 10/10 గ్రేడ్ పాయింట్స్ ను సాధించిన విద్యార్థుల సంఖ్య పెరిగిందని, వంద శాతం ఉత్తీర్ణత సాధించిన స్కూల్స్ సంఖ్య పెరిగిందని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థిని విద్యార్థులకు, ఉపాధ్యాయులకు శుభాభినందనలు తెలియ చేశారు. ప్రతి విద్యార్థి, విద్యార్థిని జీవితంలో పదవ తరగతి మైలురాయి వంటిందని, విద్యార్థులు సాధించిన విజయంలో పాలుపంచుకోవాలనే ఉద్దేశంతో, విజయాన్ని మరింత మధురంగా మలుచుకోవాలనే ఉద్దేశంతో ఈ సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో టీచర్స్ కష్టపడితేనే ఈ విజయం సాధ్యమైందని, విద్యార్థిని విద్యార్థుల జీవితానికి మనం ఒక రూపాన్ని ఇచ్చుకోగలుగుతున్నాము అని అన్నారు. ముందుగా ఈ విజయం కోసం కృషి చేసిన ఉపాధ్యాయులందరికి ప్రత్యేకంగా పేరు పేరున శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారి సుశీందర్ రావు, ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారులు, సబ్జెక్టు రిసోర్స్ ఉపాధ్యాయులు, కోఆర్డినేషన్ టీం, విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ మహమ్మారి మీద ఉక్కుపాదం

- నకిలీ విత్తనాల సరఫరా, క్రయ విక్రయాలను అరికట్టేందుకు కమిషనరేట్ పరిధిలో ప్రత్యేక టాస్క్ ఫోర్స్ టీముల ఏర్పాటు
- సిపి తరుణ్ జోషి ఐపిఎస్




హైదరాబాద్ మే 30 (జనం సాక్షి):

డ్రగ్స్ కట్టడి, నూతన నేరన్యాయ చట్టాలు, నకిలీ విత్తనాలను అరికట్టడం కోసం తీసుకోవలసిన చర్యల గురించి ఘట్కేసర్లోని ఏస్ ఇంజినీరింగ్ కళాశాలలో కమిషనర్ శ్రీ తరుణ్ జోషి ఐపిఎస్ రాచకొండ డిసిపిలు, అదనపు డీసీపీలు, ఏసిపిలు ఇతర అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ మాట్లాడుతూ.. నిషేధిత మత్తుపదార్థాల వాడకం అనేది సమాజానికి పట్టిన చీడపురుగు వంటిదని, డ్రగ్స్ సరఫరా చేస్తున్న అంతర్రాష్ట్ర ముఠాలను అణచివేయాలని, వారి మీద పిడి చట్టం ప్రకారం కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. డ్రగ్స్ వినియోగాన్ని సమూలంగా ప్రక్షాళన చేయాలని, తెలిసీ తెలియక మత్తుపదార్థాల బారిన పడడం వల్ల యువత బంగారు భవిష్యత్తు నాశనం అవుతోందని, యువత శారీరక మానసిక ఆరోగ్యాన్ని మత్తుపదార్థాలు విచ్ఛిన్నం చేస్తున్నాయని కమిషనర్ పేర్కొన్నారు. ఎన్డీపిఎస్ చట్టం అమలు తీరు పట్ల దర్యాప్తు అధికారులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని, నూతన నేరన్యాయ చట్టాల ప్రకారం దర్యాప్తు విధానాలను పాటించాలని, డ్రగ్స్ సరఫరా చేసే ముఠాల మీద ఎన్డీపిఎస్ చట్టం-1985 ప్రకారం కేసులు నమోదు చేసి నేరస్తులకు గరిష్ఠ శిక్ష పడేలా చేయాలని సూచించారు. ఈ ఏడాది రాచకొండ పరిధిలో ఇప్పటి వరకు 92 కేసులు ఎన్డీపిఎస్ చట్టం ప్రకారం నమోదయ్యాయని, 181 మందిని అరెస్టు చేసినట్టు తెలిపారు. నిషేధిత డ్రగ్స్ వాడడం వల్ల ఎన్నో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, కుటుంబాలు విచ్ఛిన్నం అవుతున్నాయని పేర్కొన్నారు. నిషేధిత డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాల వాడకం పట్ల విద్యార్థులు ఆకర్షితులు కాకుండా చూడాలని, యువతలో మత్తుపదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాల పట్ల అవగాహన కల్పించేలా అన్ని రకాల కళాశాలల్లో ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాచకొండ కమిషనరేట్ పరిధిలో నకిలీ విత్తనాల సరఫరా, క్రయవిక్రయాలను అరికట్టేందుకు తీసుకోవలసిన చర్యల మీద కమిషనర్ అధికారులకు పలు సూచనలు చేశారు. నకిలీ విత్తనాలను అరికట్టడానికి ఏర్పాటు చేసిన ప్రత్యేక టాస్క్ ఫోర్స్ బృందాలు వ్యవసాయ అధికారులతో సమన్వయం చేసుకుంటూ నకిలీ విత్తన, ఎరువుల దుఖానాలపై దాడులు నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి డీసీపీ రాజేష్ చంద్ర ఐపిఎస్, ఎల్బి నగర్ డీసీపీ ప్రవీణ్ కుమార్ ఐపిఎస్, డీసీపీ క్రైమ్ అరవింద్ బాబు, డీసీపీ ఎస్ఓటి మురలీధర్, అదనపు డిసిపిలు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## జూన్ 3 నుంచి చేపట్టిన బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

ఇబ్రహీంపట్నం, మే 30 (జనం సాక్షి)

ప్రస్తుత విద్యా సంవత్సరంలో బడిఈడు పిల్లలను పాఠశాలలో చేర్పించుటకు జూన్ 3 నుండి 11 వరకు ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న బడిబాట కార్యక్రమంలో అందరు భాగస్వాములై విజయవంతం చేయవలసినదిగా జిల్లా కలెక్టర్ శశాంక అన్నారు. గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో జూన్ 3 నుండి 11 వరకు చేపట్టనున్న బడిబాట, అనంతరం జూన్ 12 నుండి 19 వరకు రోజువారీ చేపట్టనున్న కార్యక్రమాలపై ప్రభుత్వం ఇచ్చిన మార్గదర్శకాలను అధికారులకు వివరించి సమర్ధవంతంగా అమలు చేయుటకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 3 నుండి 11 వరకు చేపడుతున్న బడిబాట కార్యక్రమాలలో ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, తహసీల్దార్లు, ఎంపిపిలు, ఎంపిఓలు, హాస్టల్ వెల్ఫేర్ అధికారులతోపాటు ప్రజా ప్రతినిధులను, స్వయం సహాయక సంఘాలు, పంచాయతీ సెక్రటరీలు, పూర్వ విద్యార్థులు, తల్లిదండ్రులను భాగస్వాములను చేస్తూ తమ పరిధిలోని గ్రామాలలో చదువుకు దూరంగా ఉంటున్న బడి ఈడు పిల్లలను గుర్తించి దగ్గరలోని అంగన్వాడీలు, పాఠశాలలో చేర్పించాలన్నారు. ప్రధానంగా ప్రైవేట్ పాఠశాలలు, ప్రభుత్వ పాఠాశాలలో ఉన్న వ్యత్యాసం తెలుపుతూ ప్రభుత్వ పాఠశాలలే ఉత్తమమని తల్లిదండ్రులలో వారిలో నమ్మకం కలిగించాలన్నారు. ప్రైవేట్ పాఠశాలలు దీటుగా ప్రభుత్వ బడులలో మౌలిక వసతులు కల్పిస్తూ డ్యూయల్ డెస్క్ లు, డిజిటల్ తరగతులు నిర్వహిస్తున్నారని, పాఠశాలలు మనకు అందుబాటులో ఉంటాయని, అక్కడ ఉన్నత చదువులు చదివి శిక్షణ పొందిన ఉపాధ్యాయులు ఉంటారని, ఉచిత పాఠ్య పుస్తకాలు, నోటు బుక్ లు, యూనిఫాంలు ఇస్తారని, నాణ్యమైన భోజనం పెడతారని, ఒక్క పైసా ఫీజు కూడా చెల్లించవలసిన అవసరం లేదని, పూర్తిగా ఉచిత విద్య లభిస్తుందని, ప్రభుత్వ బడులలో



చదువుకున్న వారే ఉన్నత స్థానాలలో ఉన్నారన్న విషయం తల్లిదండ్రులకు వివరించాలన్నారు. జూన్ 3న బడిబాట కార్యక్రమంపై విలేజి ఆర్గనైజేషన్లతో సమావేశాలు ఏర్పాటు చేసి పిల్లల నమోదుకు చర్యలు తీసుకోవాలన్నారు. 4న ఇంటింటికి తిరిగి బడిఈడు పిల్లలను గుర్తించాలన్నారు. 5 నుండి 10 వరకు అంగన్వాడీ కేంద్రాలకు సందర్శించి తలిదండ్రులలో చదువు పట్ల అవగాహన కలిగించి పిల్లలను బడికి పంపేలా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. 11న గ్రామ సభ ఏర్పాటు చేసి 3 నుండి 10 వరకు చేపట్టిన కార్యక్రమాలను చర్చించాలన్నారు. 12న పండుగ వాతావరణంలో పాఠశాలు పున: ప్రారంబించి నూతన విద్యార్థులకు స్వాగతం పలకాలన్నారు. 13న తొలిమెట్టు, 14న సామూహిక అక్షరాబ్యాసం, 15న గర్ల్ చైల్డ్ ఎడ్యుకేషన్, 18న డిజిటల్ తరగతులపై అవగాహన, 19న ఆటలపోటీలు నిర్వహించాలన్నారు. చక్కటి కార్యాచరణతో పక్కాగా ప్రణాళిక రూపొందించి అధికారులందరూ సమన్వయంతో బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, డీ ఈఓ సుశీందర్ రావు,పిడి డిఆర్డిఏ శ్రీలత, వైద్య ఆరోగ్య శాఖ అధికారి వెంకటేశ్వర్ రావు, డీపీఓ సురేష్ మోహన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంఘాల ఆర్థిక బలోపేతమే ప్రభుత్వ లక్ష్యం

- త్వరలో మహిళా శక్తి పాలసీ.. నాణ్యతే కొలమానం
- రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానీయా



హైదరాబాద్ మే 30 (జనం సాక్షి):

మహిళా సంఘాల ఆర్థిక బలోపేతానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆదిశగా మహిళా సంఘాలకు మెరుగైన శిక్షణలు కల్పిస్తున్నామని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానీయా అన్నారు. గురువారం ఆత్మకూరు ఎస్ మండలం లో మహిళ స్వశక్తి కుట్టు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్, అదనపు కలెక్టర్ సి.హెచ్. ప్రియాంకతో కలసి సందర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ప్రతి విద్యార్థికి ఏక రూప దుస్తులు అందించే లక్ష్యంతో రాష్ట్రంలో 70 లక్షల జతల దుస్తులు కుట్టిచ్చే బాధ్యతలను మహిళా సంఘాలకు అప్పగించామని అన్నారు. అన్ని జిల్లాలో 45 రోజుల్లో మహిళా స్వశక్తి కుట్టు కేంద్రాల ద్వారా ఎంతో బాధ్యతాయుతంగా దుస్తులు నాణ్యతతో సిద్ధం చేస్తున్నారని సూర్యాపేట జిల్లాలో పర్యటించడం జరిగిందని పేర్కొన్నారు. గతంలో దుస్తులు ప్రయివేట్ సంస్థలకు ఇవ్వడం జరిగిందని తెలిపారు. సంఘాల ఆధ్వర్యంలో కుట్టు కేంద్రాలలో ఒక్కొక్క మహిళా రోజుకు 7 జతలు అందిస్తున్నారని తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ప్రభుత్వ పరంగా మంచి భవిష్యత్ ఉంటుందని అన్నారు. ఇప్పటికే అమ్మ ఆదర్శ పాఠశాల లో మహిళ కమిటీలు చేపట్టామని త్వరలో మహిళ పాలసీ చేపట్టనున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో మండలంలో కట్టింగ్ మిషన్లు అందించడం జరుగుతుందని ఇకపై ప్రతి పనిలో మహిళా సంఘాలకు చేయూత కల్పించనున్నట్లు పేర్కొన్నారు. హైదరాబాద్ వంటి నగరాల్లో మహిళకు మెరుగైన శిక్షణ ఇచ్చి రెడీమేడ్ దుస్తులలో చేయూత కల్పించడం జరుగుతుందని అన్నారు. తదుపరి మహిళలు కుదుతున్న తీరును పరిశీలించి జిల్లాలో 74 శాతం పూర్తి చేసినందుకు మహిళను, జిల్లా యంత్రాంగాన్ని ఈ సందర్భంగా అభినందించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ లక్ష్యం మేరకు జిల్లాలో 23 మండలాల్లో గల 783 ప్రభుత్వ పాఠశాలలో 43245 విద్యార్థుల దుస్తులకు గాను 62 ప్రాంతాల్లో 721 మహిళా సంఘాల సభ్యులచే ఇప్పటి వరకు 31940 మంది విద్యార్థులకు దుస్తులు సిద్ధం చేశామని అలాగే మిగిలిన దుస్తులు నిర్దేశించిన సమయం లోపు అందించడం జరుగుతుందని అన్నారు. ప్రతి సంవత్సరం మహిళా సంఘాలకు ఆదాయ వనరులు పెంపొందే దిశగా మెరుగైన శిక్షణ కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీఓ మధుసూదన్ రాజు, సిఈఓ అప్పారావు, డిఈఓ అశోక్, సురేష్ కుమార్, ఎంపీడీఓ, ఎంపీఓ సంజీవ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శాంతి ప్రగతికై మోదీ మరోసారి ప్రధాని కావాలి



### మాజీ మంత్రి ఈటల రాజేందర్

ఎల్బీనగర్ మే 30 (జనం సాక్షి)

దేశంలో శాంతి, ప్రగతి, పేదల సమస్యల పరిష్కారం కోసం మోదీజీ మరోసారి ప్రధాని కావాలని మాజీ మంత్రివర్యులు ఈటల రాజేందర్ అన్నారు. కాశీలోని కేదార్ ఘాట్ కర్పత్రి మహరాజ్ మట్లో జరిగిన సమావేశంలో కేంద్ర మంత్రి చౌబే జి తో కలిసి ఈటల రాజేందర్, మహేశ్వర్ రెడ్డి, రామారావు పటేల్, రోహిత్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఈటల రాజేందర్ మాట్లాడుతూ: కాశీకి నేను చదువుకునే రోజుల నుండి ఇప్పటివరకు నాలుగు ఐదు సార్లు వచ్చానని . అప్పటికి ఇప్పటికీ భూమికి ఆకాశానికి ఉన్నంత తేడా ఉందని ఇది చాలదు ఇంకా అభివృద్ధి చేయాలి అని మోదీ అంటున్నారని గుర్తు చేశారు. దేశంలో శాంతి, ప్రగతి, పేదల సమస్యల పరిష్కారం కోసం మోదీజీ మరోసారి ప్రధాని కావాలని కాశీ ప్రజలు గెలిపించేది కేవలం మోదీ ని మాత్రమే కాదు దేశాన్ని గెలిపిస్తున్నారని అన్నారు.దేశపురోభివృద్ధి కోసం ఇది అవసరంఅని .తమిళనాడు కేరళ తెలంగాణలో కూడా సీట్లు గణనీయంగా పెరగబోతున్నాయని తెలిపారు. తెలంగాణలో 4 సీట్లు ఉంటే ఇప్పుడు 8 నుండి 10 గెలవబోతున్నంఅని, ఆంధ్రప్రదేశ్ లో కూడా బీజేపీ అకౌంట్ తెరవబోతుందని అన్నారు. బీజేపీ అంటే ఉత్తర భారత దేశ పార్టీ అనేవారు.కానీ ఇప్పుడు అరుణాచల్ ప్రదేశ్ నుండి కచ్ వరకు, కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు దేశంలో ఎక్కడికి వెళ్ళినా మోదీ మా నేత అంటున్నారని అన్నారు. కాశీలో ఏంజరుగుతుందో మేము విన్నాము కానీ మీరు ప్రత్యక్షంగా చూస్తున్నారని భారత దేశాన్ని విశ్వగురు చేయడానికి దేశ ప్రతిష్ట మరింత పెరగడానికి మోదీని మరోసారి ప్రధానిని చేద్దామని విజ్ఞప్తి చేశారు.

## స్ట్రాంగ్ రూమ్ల వద్ద భద్రతను పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

పాలమూరు యూనివర్సిటీలో జూన్ 4న నిర్వహించనున్న మహబూబ్ నగర్ లోకసభ సాధారణ ఎన్నికల ఓట్ల లెక్కింపు ఏర్పాట్లను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జి.రవి నాయక్, ఎస్.పి.హర్ష వర్ధన్ తో కలిసి గురువారం పరిశీలించారు. లోక్ సభ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల లెక్కింపు కేంద్రంలో ఏర్పాట్లను పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అనంతరం ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ ల వద్ద భద్రత ఏర్పాట్లను, స్ట్రాంగ్ రూముల వద్ద ఏర్పాటుచేసిన సీసీ కెమెరాలు వారు పరిశీలించారు. పార్కింగ్ సదుపాయాలతో పాటు, భద్రతాపరమైన అంశాలను పరిశీలిస్తూ, పలు సూచనలు చేశారు. లెక్కింపు టేబుళ్ల కూర్పు, అధికారులు, అభ్యర్థులు, ఏజెంట్ల ప్రవేశం, ఈవీఎంల కదలికలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను, సూచనలను వారు సూచించారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియకు ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని అన్నారు. సీసీ కెమెరాలు, లైటింగ్, బ్యారికేడ్లు, పార్కింగ్ ఏర్పాట్లు పై సూచనలు చేశారు. అకాడమీ భవనంలో ఏర్పాటు చేయనున్న మీడియా సెంటర్లో అన్ని ఏర్పాట్లు చేయాలని అన్నారు. పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు కు చేపట్టిన చర్యలను పరిశీలించారు. జనరేటర్ సదుపాయం ఉండాలని, లెక్కింపు ప్రక్రియ, భద్రతా చర్యల గురించి జిల్లా ఎన్నికల అధికారి జి రవి నాయక్ ఎస్పి. హర్షవర్ధన్తో కలిసి చర్చించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు, డి.ఎస్.పి.రమణా రెడ్డి పాల్గొన్నారు.

## పొంచి ఉన్న ప్రమాదం, కరెంట్ స్తంభం మార్చండి

### కరెంట్ అధికారులకు కౌన్సిలర్, కాలనీ అసోసియేషన్ సభ్యుల వినతి

కీసర, మే 30 (జనం సాక్షి)

విద్యుత్ స్తంభాన్ని మార్చి ప్రమాదాన్ని నివారించాలని కౌన్సిలర్ మాదిరెడ్డి వెంకటరెడ్డి విద్యుత్ అధికారులకు సూచించారు. గురువారం నాగారం మున్సిపల్ పరిధిలోని 15 వ వార్డు లోని ఈస్ట్ గాంధీనగర్ కాలనీ, రోడ్ నెంబర్ 10, రోడ్ నెంబర్ 4 కలిసి చోట విద్యుత్ స్తంభం క్రాక్స్ వచ్చి, స్థంభం ఒకవైపు అంగడం జరిగింది. వర్షాకాలం లో వచ్చే గాలి దుమారాలకు ఎప్పుడైనా పడిపోవచ్చు. కీసర, ఘట్ కేసర్ రోడ్లను కలిపే ఎల్ ఆకారపు రహదారి, నిత్యం రద్దీగా ఉంటుంది, 11కెవి లైన్ కూడా ఉంది కాబట్టి, ఏమైనా ప్రమాదం జరిగితే, ప్రాణనష్టం వాటిల్లే అవకాశం ఉంది. కావున వెంటనే కొత్త విద్యుత్ స్తంభాన్ని మార్చి, ప్రమాదాన్ని నివారించగలరని విద్యుత్ అధికారులకు వినతిపత్రం



అందజేశారు. అలాగే ఎలక్ట్రికల్ లైన్ కింద ఉన్న చెట్ల కొమ్మలను కత్తిరించి, విద్యుత్ అంతరాయం జరగకుండా చూడగలరని, స్థానిక కౌన్సిలర్ మాదిరెడ్డి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో ఈస్ట్ గాంధీనగర్ రెసిడెంట్స్ వెల్ఫేర్



అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వంకోజూ శ్రవణ్ కుమార్, కమిటీ సభ్యులు కె.సుదర్శన్, ఎల్.లక్ష్మణ్ నాయక్, ఆగారం విద్యుత్ సబ్స్టేషన్ లో ఏఈ కి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఏఈకామేశ్వర రావు సానుకూలంగా స్పందించి, త్వరలోనే పోల్ మార్చుతామని తెలిపారని అసోసియేషన్ సభ్యులు తెలిపారు.

## అమ్మ ఆదర్శ పాఠశాల పథకంలో మరమ్మతులు పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

వనపర్తి బ్యూరో మే30 (జనం సాక్షి)

అమ్మ ఆదర్శ పాఠశాల పథకంలో భాగంగా ప్రభుత్వ బడుల్లో చేపట్టిన మారమ్మత్తు పనులు పాఠశాలల పునః ప్రారంభంలోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. గురువారం పెబ్బేరు మండల పరిధిలో గుమ్మడం, యాపర్ల, చిన్నంబావి మండల పరిధిలోని కొప్పునూరు, చిన్న మారురు, వెల్టూర్ గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలను ఆకస్మికంగా సందర్శించారు. ప్రభుత్వ బడుల్లో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు అమ్మ ఆదర్శ పాఠశాల పనుల్ని వేగంగా పూర్తి చేయాలని సూచించారు. పనుల నిర్వహణలో ఎక్కడా అలసత్వానికి తావివ్వకూడదని తెలిపారు. తాగునీటి వసతి, వంట గది, మరుగుదొడ్లు సహా అన్ని పక్కాగా ఉండేలా మరమ్మతులకు చర్యలు తీసుకోవాలన్నారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా యాపర్ల గ్రామంలో రైతులతో మాట్లాడిన కలెక్టర్ ఎరువులు, విత్తనాల విషయంలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఏమైనా సమస్యలు ఉంటే పరిష్కారం చేసే దిశగా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ అధికారులకు సూచించారు. యాపర్ల, కొప్పునూరు గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాల్ని సందర్శించిన కలెక్టర్ రికార్డులను పరిశీలించారు. గుడ్లు, పాలు తదితర సామాగ్రి నిల్వలను పరిశీలించారు. పంచాయతి రాజ్ కార్యనిర్వాహక ఇంజనీర్ మల్లయ్య, పెబ్బేరు తహసీల్దార్ లక్ష్మి, చిన్నంబావి తహసీల్దార్ ఇక్బాల్, ఎంఈఓ లక్ష్మణ్ నాయక్, ఇంజనీరింగ్ అధికారులు తదితరులు ఉన్నారు.

## జూన్ 2న జరగనున్న ఎమ్మెల్సీ ఉప ఎన్నికల కౌంటింగ్కు అన్ని ఏర్పాట్లు

### ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ రవి నాయక్

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో జూన్ 2న జరుగనున్న మహబూబ్ నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక కౌంటింగ్ ఏర్పాట్లు రిటర్నింగ్ అధికారి, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జి.రవి నాయక్, ఎస్పి హర్షవర్ధన్తో కలిసి గురువారం పరిశీలించారు. కౌంటింగ్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్ .మోహన్ రావు




తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తన వ్యాపారంపై అధికారులు పటిష్ట నిఘా పెట్టాలి

- నకిలీ విత్తనాలు విక్రయిస్తే పీడీ యాక్ట్ నమోదు చేయండి
- జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్
- వ్యవసాయ, పోలీసుశాఖ ఆధ్వర్యంలో టాస్క్‌ఫోర్స్ బృందాల ఏర్పాట్లు




**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, మే 30 (జనం సాక్షి):**
నాగర్ కర్నూల్ జిల్లాలో వానాకాలం సాగు సీజన్ ప్రారంభం కానున్న నేపథ్యంలో నకిలీ విత్తన వ్యాపారంపై అధికారులు పటిష్ట నిఘా పెట్టాలని కలెక్టర్ ఉదయ్ కుమార్ వ్యవసాయ, పోలీస్ అధికారులతో కూడిన టాస్క్ ఫోర్స్ బృందాలను ఆదేశించారు. గురువారం నాగర్ కర్నూల్ కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ అధ్యక్షతన వ్యవసాయ పోలీస్ శాఖల అధికారులతో ఏర్పాటు చేసిన టాస్క్ ఫోర్స్ బృందాల అధికారులతో నకిలీ విత్తనాలు, ఎరువులపై తీసుకోవలసిన చర్యలపై సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఉదయ్ కుమార్ మాట్లాడుతూ వానాకాలం సీజన్‌లో జిల్లాలో 4.59 లక్షల ఎకరాల్లో రైతులు వివిధ పంటలు సాగుచేస్తారని, జిల్లాలో అత్యధికంగా 2,73720 ఎకరాల్లో పత్తి సాగు, 1,40082 ఎకరాల్లో వరి సాగు, 45,237 ఎకరాల్లో మొక్కజొన్న సాగు జరుగుతుందని తెలిపారు. జిల్లావ్యాప్తంగా 663 విత్తన విక్రయ కేంద్రాలు ఉన్నాయన్నారు. నకిలీ విత్తనాలు, ఎరువుల విక్రయాలను అరికట్టడానికి జిల్లాలో మండలానికి ఒక్కో ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ బృందాన్ని ఏర్పాటు చేశామన్నారు. పోలీసు, వ్యవసాయశాఖ సంయుక్తాధ్వర్యంలో టాస్క్‌ఫోర్స్ సభ్యులు జిల్లాలోని ప్రాంతాల్లో పర్యటించి సోదాలు నిర్వహించా లన్నారు. రోహిణి కార్తెలో రైతులు దుక్కులు దున్నడం వంటి పనులు చేస్తూ సాగుకు సిద్ధమవుతున్న తరుణంలో ఇదే అదునుగా భావించి విక్రయదారులు నకిలీ, నాసిరకం విత్తనాలు రైతులకు అంటగట్టే ప్రయత్నం చేస్తారని, దీంతో అధికారులు నకిలీలపై ప్రత్యేక నజర్ పెట్టాలని కలెక్టర్ ఆదేశించారు. వానాకాలంలో జిల్లాలో రైతులు పత్తి, మొక్కజొన్న, వరి పంటలను అధికంగా సాగు చేస్తుంటారు. ఇదే సమయంలో అనుమతి లేని విత్తనాలు, బీటీ-3 విత్తనాలు, నకిలీ విత్తనాలను వ్యాపారులు మార్కెటింగ్ చేసుకోవడానికి ప్రయత్నిస్తుంటారన్నారు. నకిలీ విత్తనాలు వల్ల దిగుబడి తగ్గి రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం పొంచి ఉందని, దీనిని అరికట్టేందుకు టాస్క్‌ఫోర్స్ బృందాలు విస్తృతంగా తనిఖీలు చేపట్టాలని సూచించారు. వ్యవసాయ, పోలీసుశాఖ అధికారులు, సీడ్ సర్టిఫయింగ్ ధ్రువపత్రాలను అధికారులు ఎరువులు, విత్తనాల దుకాణాల్లో విత్తనాలు, పురుగు మందుల స్టాకు క్షుణ్ణంగా తనిఖీ చేయాలన్నారు. రోజువారి విక్రయాలను తనిఖీ చేయాలన్నారు. దుకాణాలకు సంబంధించి లైసెన్సులు, విత్తనాల స్టాక్ జాబితాలను క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. విత్తనాలు, ఫర్టిలైజర్ మందుల విక్రయానికి సంబంధించిన రశీదు పుస్తకాలను తనిఖీ చేస్తు గ్రామాల్లో ఏఈవోలు పర్యటించి రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. నకిలీల బారిన పడకుండా రైతులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ కోరారు. లైసెన్సులు పొందిన డీలర్ల నుంచే విత్తనాలు, ఎరువులు, పురుగుల మందు కొనుగోలు చేయాలని, డీలర్ల సంతకంతో కూడిన రశీదు తీసుకోవాలని రైతులకు సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు కుమార్ దీపక్, కే. సీతారామారావు, జిల్లా వ్యవసాయ అధికారి ఎం చంద్రశేఖర్, డీఎస్పీ శ్రీనివాసులు, వ్యవసాయ పోలీస్ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని హంగులతో సైబర్ ల్యాబ్



## జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్

**సంగారెడ్డి ప్రతినిధి, మే 30( జనం సాక్షి)**
అధునాతన హంగులతో కార్పొరేట్ కార్యాలయాన్ని తలపించే విధంగా నూతన సైబర్ ల్యాబ్ డి4సి (జిల్లా సైబర్ క్రైమ్ కో-ఆర్డినేషన్ సెంటర్)ను ప్రారంభించడం జరిగిందని జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఐ.టి సైబర్ సెల్ లను కలుపుతూ అన్ని విభాగాలు ఒకే దగ్గర విధులు నిర్వహించే విధంగా పూర్వం ఉన్నటువంటి ఐటి సెల్‌ను ఆధునికరించి, అన్నిరకాల సధుపాయాలతో కార్పొరేట్ కార్యాలయాన్ని తలపించే విధంగా నూతన సైబర్ ల్యాబ్‌ను ప్రారంభించుకోవడం జరిగిందని వివరించారు. సిబ్బంది అందరు సమన్వయంతో పని చేసి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. సైబర్ ల్యాబ్ నందు అనుభవజ్ఞులైన, శిక్షణ పొందిన సిబ్బంది ఉంటారని, వీరు జిల్లాలోని వివిధ పోలీసు స్టేషన్ లలో తలెత్తిన సమస్యలను నివృత్తి చేయడంతో పాటు టెక్నికల్ సపోర్ట్ అందించడం జరుగుతుందని అన్నారు. ఈ సైబర్ ల్యాబ్ నందు వివిధ పోలీసు స్టేషన్ నుండి వచ్చే టెక్ టీం సిబ్బందికి ట్రైనింగ్ ఇవ్వడానికి అనుకూలంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎ. సంజీవ రావ్, అడ్మినిస్ట్రేషన్ అధికారి ఇ. కళ్యాణి, డియస్పిలు సత్యయ్య గౌడ్, రవీందర్ రెడ్డి, రామ్ మోహన్ రెడ్డి, వెంకట్ రెడ్డి, డి 4సి డియస్పి వేణుగోపాల్ రెడ్డి, యస్‌బి. ఇన్స్పెక్టర్స్, మల్లేష్, విజయ్ క్రిష్ణ, ఐటి సెల్ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్




**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, మే 30 (జనం సాక్షి):**
జూన్ 9న జరగబోయే గ్రూప్ 1 పరీక్షకు కావలసిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లాలోని వివిధ శాఖల అధికారులతో మాట్లాడుతూ జూన్ 9న జరగబోయే గ్రూప్ వన్ ప్రిలిమినరీ ఎగ్జామ్ సంబంధించి అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో 18 గ్రూప్ వన్ పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు, 5221 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రంలో అభ్యర్థులకు కావలసిన కనీస సదుపాయాలను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 1:00 వరకు ఆబ్జెక్టివ్ ప్రశ్నలతో ఓఎంఆర్ పద్ధతిలో పరీక్ష జరగనుందని, అభ్యర్థులను పరీక్ష కేంద్రంలోకి ఉదయం 9 గంటల నుండి అనుమతిస్తామని, అభ్యర్థులు ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలను తమ వెంట తీసుకురావద్దని, బూట్లను ధరించరాదని, పాదరక్షలు మాత్రమే ధరించాలని కోరారు. పరీక్ష కేంద్రం చుట్టూ 144 సెక్షన్ విధించనున్నట్లు తెలిపారు.

# పాఠశాలల ప్రారంభం నాటికి అమ్మ ఆదర్శ పాఠశాలలను తీర్చిదిద్దాలి

## జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్



**మఖ్తల్ మే 30 (జనం సాక్షి)**
పాఠశాలల ప్రారంభం నాటికి అమ్మ ఆదర్శ పాఠశాలలను తీర్చిదిద్దాలని జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్ అన్నారు. గురువారం మక్తల్ మండలంలోని కాచువార్, వనయకుంట గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన అమ్మ ఆదర్శ పాఠశాల పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలల ప్రారంభం నాటికి నిర్మాణపు పనులు పూర్తి చేయాలన్నారు. వర్షాకాలం వస్తున్నందున వర్షపు నీరు ఇంకుడు గుంతలలో ఇంకిపోయేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. పనులను సత్వరం పూర్తిచేసి అప్పగించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విత్తనాలను ఉత్పత్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ సంతోష్



**గద్వాల నడిగడ్డ, మే 30 (జనం సాక్షి)**
రైతులకు నష్టం జరగకుండా మంచి నాణ్యతమైన విత్తనాలు ఉత్పత్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ విత్తన ఉత్పత్తిదారులకు ఆదేశించారు. గురువారం ఐడిఓసి కాన్ఫరెన్స్ హాల్ నందు విత్తన ఉత్పత్తి దారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లడుతూ, రైతులకు ఏలాంటి సమస్యలు తలెత్తకుండా విత్తన ఉత్పత్తిదారులు రైతులకు మేలు జరిగేలా మంచి విత్తనాలు అందజేయల న్నారు. జిల్లాలో పంటలకు అవసరమైన అనుకూల వాతావరణం ఉన్నందున రైతులకు అహగాహన కల్పించి మంచి రకం విత్తనాలు అందజేయలన్నారు. నాసిరకం విత్తనాలు ఇవ్వరాదన్నారు. పంపిణీ అనంతరం రైతులకు అహగాహన కల్పించాలన్నారు. ఎస్ఓపి ఉల్లంగిస్తే చట్టపరంగా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. జిల్లాలో డిమాండ్‌కు అనుగుణంగా మంచి విత్తనాలు పంపిణి చేయాలన్నారు. రైతులు నష్టపోకుండా కంపెనిలు మంచి విత్తనాలు అందజేయాలని, జిల్లా యంత్రాంగం కంపెనీలకు పూర్తి సహకారం అందించడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి గోవింద నాయక్, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు వెంకటలక్ష్మి, విత్తన ఉత్పత్తిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగులు తమ బాధ్యతలను జాగ్రత్తగా నిర్వహించాలి

## అదనపు కలెక్టర్ రెవెన్యూ యం నగేష్



**వనపర్తి బ్యూరో మే30(జనం సాక్షి)**
జూన్ 4న నాగర్ కర్నూల్ మార్కెట్ యార్డులో జరిగే పార్లమెంట్ ఎన్నికల ఓట్ల లెక్కింపులో విధులు కేటాయించిన ఉద్యోగులు తమ బాధ్యతలను జాగ్రత్తగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ యం నగేష్ తహసిల్దార్, ఉప తహశీల్దార్లను ఆదేశించారు. గురువారం ఉదయం ఐడిఓసి సమావేశ మందిరంలో కౌంటింగ్ సిబ్బందికి శిక్షణ, సలహాలు, సూచనలు ఇచ్చారు. అప్పగించిన బాధ్యతలు నిబద్ధతతో పూర్తి చేయాలని అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆర్డీఓ పద్మావతి, తహశీల్దార్లు రమేష్ రెడ్డి, ఆర్. పాండు నాయక్, శ్రీనివాస్, మదన్ మోహన్, ఉప తహశీల్దార్లు ఇతర సాంకేతిక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# డిఆర్‌డిఎ కార్యాలయాన్ని తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**
నారాయణపేట జిల్లా కేంద్రం సమీపంలోని డిఆర్‌డిఎ కార్యాలయాన్ని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్ గురువారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయంలోని వివిధ విభాగాలను పరిశీలించారు. అనంతరం పక్కనే ఉన్న స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్ సెంటర్‌లో కొనసాగుతున్న స్కూల్ యూనిఫాం స్టిచింగ్ ను చూశారు. అంతకుముందు పట్టణంలోని ఐదో వార్డులో గల కమ్యూనిటీ భవనంలోనూ పట్టణ మహిళా సంఘం సభ్యులు కుడుతున్న స్కూల్ యూనిఫాం లను ఆయన పరిశీలించారు. ఆయా కేంద్రాలలో కొనసాగుతున్న యూనిఫామ్‌ల స్టిచ్చింగ్‌ను వేగవంతం చేయాలని సూచించారు. పాఠశాలలు పునః ప్రారంభం అయ్యే నాటికి విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా యూనిఫాంలు అందుబాటులో ఉండాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ రాజేశ్వరి, అడిషనల్ డిఆర్డిఏ అంజయ్య, మున్సిపల్ కమిషనర్ సునీత తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

## అదనపు కలెక్టర్ రెవెన్యూ యం.నగేష్

**వనపర్తి బ్యూరో మే30 (జనం సాక్షి)**
జూన్ 2న జరిగే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ యం.నగేష్ అధికారులను సూచించారు. జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ ఆదేశాల మేరకు గురువారం ఉదయం అదనపు కలెక్టర్ యం. నగేష్ ఛాంబర్‌లో సంబంధిత అధికారులతో ఆవిర్భావ దినోత్సవ వేడుకల సన్నద్ధతపై సమీక్ష నిర్వహించారు. అధికారులకు అప్పగించిన బాధ్యతలు నిబద్ధతతో పూర్తి చేయాలని ఏర్పాట్లలో ఎలాంటి లోటు లేకుండా చూసుకోవాలని సూచించారు.

# తాగునీటి సమస్య తీర్చిన ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి



**వనపర్తి టౌన్, మే 30,( జనం సాక్షి):**
వనపర్తి మండలం కడుకుంట్ల గ్రామ బీసీ కాలనీలో రెండు బోర్లు వేయించి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి తాగు నీటి సమస్యను తీర్చారని టీపీసీసీ అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్ తెలిపారు. ఎంతో కాలంగా గ్రామ ప్రజలు తాగు నీటి సమస్యను ఎదుర్కొంటున్నారని మండల అధ్యక్షులు రవి కిరణ్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందిస్తూ గ్రామంలో రెండు బోర్లు వేయించారని తెలిపారు. తాగు నీటి సమస్య తీర్చినందుకు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు.

# పోలీసు వాహనాలను కండిషన్లో ఉంచుకోవాలి

## జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్



**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**
ఎల్లప్పుడూ పోలీస్ వాహనాలను కండిషన్‌లో ఉంచుకోవాలని జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ అన్నారు. గురువారం జిల్లా పోలిసు హెడ్ క్వార్టర్స్ లోని పరేడ్ గ్రౌండ్లో పోలీస్ వాహనాలను పరిశీలించి వాహనాల మెయింటెనెన్స్ గురించి అడిగి తెలుసుకొన్నారు. వాహనాలు ప్రతిరోజు శుభ్రపరస్తు కండిషన్‌లో ఉంచుకోవాలని తెలిపారు. శాంతి భద్రతలు కాపాడడంలో పోలీసులకు వాహనాల ప్రాధాన్యత ఎంతో అవసరం ఉంటుందని పోలీస్ వాహనాలను ఏప్పుడు అందుబాటులో, కండిషన్లో ఉంచుకోవాలని సూచించారు. వాహనాలకు ఏలాంటి రిపేరు ఉన్న వెంటనే చేయించాలనిఎం టిఓ. శివ శంకర్‌కి సూచించారు. అలాగే ప్రతిరోజు వాహనాలను ఓటర్ సర్వీసింగ్ చేస్తూ శుభ్రపరుస్తూ సమయానుకూలంగా ఆయిల్ సర్వీసింగ్ చేయించాలని, రాత్రి సమయంలో పెట్రోలింగ్ నిర్వహించే పెట్రోలింగ్ వాహనాలను నిరంతరం తిరిగేలా చూడాలని వాటికి జిపిఎస్ కనెక్ట్ చేసి ప్రతిరోజు సమయానుకూలంగా పెట్రోలింగ్ నిర్వహిస్తున్నాయా లేవా అని చెక్ చేయాలని సూచించారు. పోలీస్ వాహన డ్రైవర్లకు వర్క్ షాప్ నిర్వహిస్తూ డ్రైవింగ్‌పై సైన్ బోర్డ్సుపై, వాటి మేకనిజంపై అవగాహన కల్పించాలని డ్రైవింగ్ చేసే సమయంలో అప్రమత్తంగా ఉండాలని తగు జాగ్రత్తలు పాటించాలని, డ్యూటీ లో ఉన్న డ్రైవర్ నీట్ టర్నోట్ కలిగి ఉండాలని ఎస్పీ గారు సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీలు డిఆర్ఏ నాగేంద్రుడు, రియాజ్ హుల్ హక్, ఆర్ ఎస్సై. శివ శంకర్, పోలీసు వాహన డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీధర్ రెడ్డిని హత్య చేసిన నిందితులు ఎవరు



## నిందితులను గుర్తించడంలో పోలీసులు విఫలం

**చిన్నంబావి మే 30 (జనం సాక్షి)**
చిన్నంబావి మండల కేంద్రంలో బిఆర్ఎస్ నాయకులు పత్రిక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీపీ సోమేశ్వరమ్మ, జడ్పిటిసి కేసిరెడ్డి వెంకట్రామమ్మ, సీనియర్ నాయకులు గోవింద్ శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ లక్ష్మీ పల్లి గ్రామంలో గత బుధవారం రాత్రి బిఆర్ఎస్ నాయకుడు శ్రీధర్ రెడ్డి, దారుణహత్యకు గురయ్యాడు. హత్య జరిగి వారం రోజులు కావస్తున్న హంతకులు ఎవరనేది ఇప్పటి వరకు తెలియకపోవడంతో పలు అనుమానాలు దారి తీస్తున్నాయని అన్నారు. పోలీసులు అంతకులను గుర్తించడంలో విఫలమయ్యారని త్వరగా హంతకులను గుర్తించాలని అన్నారు. అలాగే హత్యకు గల కారణాలు తెలియకపోవడంతో బొడ్డు శ్రీధర్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకుడు కావడమే వారు చేసుకున్న పాపమా అని వారు అన్నారు. ఇంత టెక్నాలజీ వున్న ఈ కాలంలో కూడా ఒక కేసును చేదించడానికి నిందితులను గుర్తించ లేకపోవడానికి ఏమిటి కారణమని వారు అన్నారు. దీని వెనక బడా నాయకుల హస్తం ఉందనేది స్పష్టంగా అర్థమవుతుందనీ ఈ హత్యను తప్పు దోవ పట్టించడం కోసమే శ్రీధర్ రెడ్డి, హత్యపై అధికార పార్టీ నాయకులు ఎన్నో అసత్య ఆరోపణలు చేస్తున్నారని వారు అన్నారు. హంతకులను గుర్తించకపోవడం వెనుక మతలబు ఏమిటి అని ఇప్పటి వరకు హంతకులను గుర్తించకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది అని అన్నారు. అధికార పార్టీ అండతోనే హంతకులను కాపాడే ప్రయత్నం చేస్తున్నారని వారు అన్నారు. శ్రీధర్ రెడ్డి, హత్యపై ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు అన్నారు. నిందితుల వెనక ఎంత పెద్ద నాయకులు ఉన్నా వదిలి పెట్టే ప్రసక్తే లేదని, నిందితులను అరెస్టు చేసే వరకు పోరాటం కొనసాగిస్తామని వారు అన్నారు. నిందితులను తొందరగా గుర్తించి అరెస్టు చేయాలని పోలీస్ శాఖ ను ప్రత్యేకంగా కోరుతున్నామని వారు అన్నారు. అలాగే జూన్ రెండవ తేదీన నిర్వహించే శ్రీధర్ రెడ్డి, సంతాప సభకు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి రావాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సోమేశ్వరమ్మ, జడ్పిటిసి వెంకటరమణమ్మ, వైస్ ఎంపీపీ పుష్పావతి, బిఆర్ఎస్ పార్టీ ఉమ్మడి మండల ఇంచార్జ్ గోవింద్ శ్రీధర్ రెడ్డి, బిఆర్ఎస్ మండల సీనియర్ నాయకులు చిన్నారెడ్డి, బిఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ సర్పంచ్ లు మద్దిలేటి, రామస్వామి, వివిధ గ్రామాల బిఆర్ఎస్ నాయకులు జయ గౌడ్, రాజారెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, ప్రకాష్, శివారెడ్డి, శివుడు, దేగ శేఖర్, తగరం నరసింహ, కృష్ణ యాదవ్, బాల పీరు, గోపాల్, బుక్క విష్ణు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

# పబ్బ వంశం సేవలు వెలకట్టలేనివి

## ఎమ్మెల్యే సునీత రెడ్డి


**శివ్వంపేట మే 30 (జనం సాక్షి):**
మండలంలో పబ్బా వంశంవారు నిర్వహిస్తున్న సామాజిక సేవ కార్యక్రమాలు వెలకట్టలేనివని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. మండలంలోని ఎవరైనా మరణిస్తే ప్రజల అవసరాల నిమిత్తం ప్రముఖ సంఘ సేవకుడు, స్థానిక జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా తన సొంత నిధుల నుండి దివంగత పబ్బఅంజయ్య రామవ్వ దంపతుల జ్ఞాపకార్థంగా వైకుంఠ రథం ఏర్పాటు చేయించారు. శివ్వంపేట గ్రామానికి, మండల ప్రజల అవసర నిమిత్తం అందుబాటులోకి వైకుంఠ రథాన్ని తీసుకురావడం జరిగిందని సునీత రెడ్డి అన్నారు. ఈ రథాన్ని గురువారం మండల కేంద్రమైన శివ్వంపేట లో ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు రమణ గౌడ్, శివంపేట మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్, ఉప సర్పంచ్ పద్మ వెంకటేష్ గ్రామ కమిటీ అధ్యక్షుడు లక్ష్మీ నరసయ్య, సీనియర్ నాయకులు కృష్ణారావు, నర్సింగరావు, నాగేశ్వర్ రావు, ప్రభాకర్ రెడ్డి, మోకాళ్ళ నవీన్ ప్రభాకర్ రెడ్డి, బిసి సెల్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, ఎంపిటిసి దశరథ, మగ్దుంపూర్ మాజీ సర్పంచ్ సోము అశోక్ చిన్నగొట్టిముక్ల పాపయ్య చారిలతో పాటుగా వివిధ గ్రామాల మాజీ సర్పంచ్‌లు నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ శతాబ్ది ఉత్సవాలు నిర్వహించాలి

## మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి



**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**
కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జూన్ 2న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది దినోత్సవ వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించాలని మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది దినోత్సవ సందర్భంగా జిల్లా, నియోజకవర్గం, మండల కేంద్రాలతో పాటు గ్రామలలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో, ప్రధాన కూడళ్ల వద్ద జాతీయ జెండా ఆవిష్కరించి ఘనంగా రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా, మండల కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, సేవాదళ్, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొనాలని ఆయన కోరారు.




# స్ట్రాంగ్ రూమ్‌లను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ హర్షవర్ధన్

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**
పాలమూరు యూనివర్సిటీలో ఈవీఎం లను భద్రపరచిన స్ట్రాంగ్ రూమ్‌లను మహబూబ్ నగర్ జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ గురువారం తనిఖీ చేశారు. అధికారులందరూ భద్రతపై నిఘా పెట్టాలని, ఎప్పటికప్పుడు 24/7 మూడంచెల భద్రతా పెట్టాలని అలాగే సిసి కెమెరా అబ్జర్వేషన్ సక్రమంగా వుండేలా అధికారులను ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఐపీఎస్ చిత్తరంజన్, అదనపు ఎస్పీ రాములు, ఏఆర్ అదనపు ఎస్పీ సురేష్ కుమార్, డిసిఆర్‌బి డిఎస్‌పి రమణా రెడ్డి, డిటిసి డిఎస్‌పి నర్సింలు మరియు నారాయణపేట డిఎస్‌పిలు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org

# ఈ పొగా ఆరోగ్యానికి అనర్థమే

ప్రపంచ పొగాకు నిరోధక దినోత్సవం (WNTB - వరల్ నో టొబాకో డే) ని ప్రతిఏటా మే 31న జరుపుకుంటారు. 1987లో ప్రపంచ ఆరోగ్య సంస్థ (WHO) ప్రారంభించిన ఈ కార్యక్రమం పొగాకు వాడకం వల్ల కలిగే దుష్పరిణామాల గురించి అవగాహన కల్పించడం మరియు పొగాకు వాడకం తగ్గించటం లక్ష్యంగా పెట్టుకుంది. దీనికోసం ప్రభుత్వాలు ప్రజలకు సరిఅయిన రీతిలో అవగాహనని పెంచడం, పొగాకు వాడకంతో కలిగే ఆరోగ్య ప్రమాదాలను ఎత్తిచూపడం మరియు ధూమపానం మరియు ఇతర రకాల పొగాకు వినియోగాన్ని తగ్గించే దిశగా ప్రపంచంలోని అన్ని దేశాల ప్రభుత్వ ప్రజలను ప్రోత్సహించాలి.

అసలు పొగాకు వాడకం వల్ల గుండె జబ్బులు, పక్షవాతం, ఊపిరితిత్తుల వ్యాధులు మరియు వివిధ రకాల క్యాన్సర్లతో సహా అనేక ఆరోగ్య సమస్యలకు పొగాకు వాడకమే ప్రధాన కారణం. పొగాకు సంబంధిత వ్యాధుల చికిత్సలో ప్రజలను ఆర్థికంగా కృంగదీసి వారిపై ఆర్థికభారం గణనీయంగా మోపుతోంది. అంతేకాకుండా పొగాకు సాగు వలన అటవీ నిర్మూలన జరిగి నేల క్షీణత, కాలుష్యానికి దోహదం చేస్తుంది అందువలన ప్రజలు పొగాకుకు ఎంత దూరంగా ఉంటే అంతమంచిది. పొగాకు వాడకం వలన ఎన్నో కుటుంబాలు రోడ్డునపడ్డాయి.



ప్రతి సంవత్సరం, WNTD పొగాకు నియంత్రణ యొక్క వివిధ అంశాలపై ప్రపంచం దృష్టి సారించడానికి విభిన్నథీమ్‌లను ఏర్పాటు చేస్తుంది. ఉదాహరణకి ఈ సంవత్సరం ప్రపంచ పొగాకు నిరోధక దినోత్సవం 2024 థీమ్ "పొగాకు పరిశ్రమ జోక్యం నుండి పిల్లలను రక్షించడం", అలాగే 2023 లో థీమ్ "మాకు ఆహారం కావాలి, పొగాకు కాదు".

ఇలా ప్రభుత్వాలు, ప్రభుత్వేతర సంస్థలు తరచూ థీమ్ లు మరియు లక్ష్యాలను ప్రోత్సహించడానికి ప్రజా అవగాహన ప్రచారాలు, విద్యా కార్యక్రమాలు మరియు న్యాయవాద కార్యక్రమాలను నిర్వహించాలి. ఆరోగ్యకరమైన, పొగాకు రహిత ప్రపంచాన్ని సృష్టించడం లక్ష్యంగా పెట్టుకుని ప్రపంచ పొగాకు మహమ్మారిని ఎదుర్కోవడానికి ప్రభుత్వాలు, సంస్థలు మరియు వ్యక్తుల సమిష్టి బాధ్యతను ఈ రోజు నొక్కి చెబుతుంది.

అసలు WNTD అనేది బహిరంగ ప్రదేశాల్లో ధూమపాన నిషేధాలు, ప్రకటనలపై పరిమితులు మరియు పొగాకు ఉత్పత్తులపై పెరిగిన పన్నులు వంటి బలమైన పొగాకు నియంత్రణ చట్టం మరియు విధానాలను సమర్థించే వేదిక. ఈ వేదిక ద్వారా కమ్యూనిటీ ఎంగేజ్‌మెంట్ కార్యకలాపాలలో భాగంగా ఉచిత ఆరోగ్య పరీక్షలు, విద్యా వర్క్‌షాప్‌లు మరియు పొగాకు వినియోగం యొక్క ప్రమాదాలను హైలైట్ చేసే ప్రజా ప్రదర్శనలు వంటి కమ్యూనిటీ ఈవెంట్‌లు, ప్రజా చైతన్య ప్రచారాలు చేయాలి. 2003లో ఒక అంతర్జాతీయ ఒప్పందం ప్రపంచదేశాల ద్వారా ఆమోదించబడినది ఆ ఒప్పందం పేరు WHO ఫ్రేంవర్క్ కన్వెన్షన్ ఆన్ టొబాకో కంట్రోల్ (FCTC) ఈ ఒప్పందం పొగాకు నియంత్రణ చర్యలను అమలు చేయడానికి ప్రపంచ దేశాలకు సమగ్ర ఫ్రేమ్‌వర్క్‌ను అందిస్తుంది.

ఇది పొగాకు డిమాండ్ మరియు సరఫరాను తగ్గించడం, పొగాకు పరిశ్రమ జోక్యం నుండి ప్రజారోగ్య విధానాలను రక్షించడం వంటి మార్గదర్శకాలను కలిగి ఉంటుంది.

మరి మనదేశం పొగాకుకి వ్యతిరేకంగా పటిష్ఠ చర్యలు చేపట్టిందా? చేస్తే అవి ఎలా వున్నాయి? భారతదేశం అనేక పొగాకు వ్యతిరేక కార్యక్రమాలను అమలు చేసింది అని చెప్పవచ్చు. ఈ ప్రయత్నాలలో శాసనపరమైన చర్యలు, ప్రజా చైతన్య ప్రచారాలు చాలా వున్నాయి. ముఖ్యంగా 2007-2008లో ప్రారంభించబడిన జాతీయ పొగాకు నియంత్రణ కార్యక్రమం (NTCP) పొగాకు వాడకం వల్ల కలిగే హానికరమైన ప్రభావాల గురించి ప్రజలకు అవగాహన కల్పించడం, పొగాకు ఉత్పత్తులకు సరఫరా మరియు డిమాండ్‌ను తగ్గించడం లక్ష్యంగా పెట్టుకుంది. అంతేకాకుండా క్షేత్ర స్థాయిలో అనగా రాష్ట్ర పొగాకు కంట్రోల్ సెల్స్ ద్వారా పొగాకు నియంత్రణ కార్యకలాపాలను అమలు చేయడానికి రాష్ట్ర మరియు జిల్లా స్థాయిలలో ఏర్పాట్లు చేయబడింది. పాఠశాల కార్యక్రమాల ద్వారా యువతలో పొగాకు వాడకాన్ని నివారించే లక్ష్యంతో విద్యా కార్యక్రమాలు ఏర్పాటు చేసారు. ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ టెలివిజన్, రేడియో మరియు డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లలో పొగాకు వ్యతిరేక ప్రచారాలను క్రమం తప్పకుండా నిర్వహిస్తుంది. పొగాకు వాడకం వల్ల కలిగే తీవ్రమైన ఆరోగ్య ప్రమాదాలను ఎత్తిచూపేందుకు "టీయర్స్ యు ఎపార్ట్" మరియు "పొగాకు రహిత భారతదేశం" వంటి ప్రచారాలు ఉన్నాయి. కానీ ఎన్ని ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ చౌకైన పొగాకు ఉత్పత్తుల లభ్యత, సామాజిక మరియు సాంస్కృతిక ఆమోదం మరియు కొన్ని ప్రాంతాల్లో పకడ్బందీగా చట్టాలు అమలు చేయకపోవడం వంటి కారణాల వల్ల పొగాకు వినియోగం ప్రపంచ వ్యాప్తంగా ఒక ముఖ్యమైన ప్రజారోగ్య సవాలుగా మిగిలిపోయింది.

మనదేశం మాత్రం పొగాకు వినియోగాన్ని తగ్గించడంలో గణనీయమైన పురోగతి సాధించింది అని చెప్పవచ్చు. ఈ విజయాలను నిలబెట్టుకోవ దానికి మరియు వాటిని నిర్మించుకోవడానికి నిరంతర ప్రయత్నాలు మరియు పటిష్టమైన అమలు అవసరం.



ఇట్లు
ఇమ్మడి సంధ్య సతీష్
కోదాడ

# ధూమపానం ప్రాణానికే ప్రమాదం

World NO SMOKING Day

ఏదో సరదాకి.. ఒక్కసారి అంటూ మొదలైన ధూమపానం వ్యసనంగా మారి ఎందరో బలి అవుతున్నారు. అది ప్రమాదకరమని తెలిసినా చాలామంది ఆ అలవాటు నుంచి బయటపడలేక ప్రాణాలను పణంగా పెడుతున్నారు. ఈ ప్రాణాంతకమైన పొగాకును నియంత్రించాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ 1987లో నిర్ణయించింది. మే 31వ తేదీన ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవంగా జరుపుకోవాలని 1988లో పిలుపునిచ్చింది. అప్పట్నుంచి పొగాకు నియంత్రణ కోసం ప్రచారాలు చేస్తూనే ఉంది.. ఎంతోమంది వైద్యనిపుణులు కూడా అవగాహన కల్పిస్తూనే ఉన్నారు. అయినా సరే పొగాకు వినియోగం తగ్గకపోగా.. రోజురోజుకీ పెరుగుతూనే ఉంది.

ధూమపానం కారణంగా ఎంతోమంది క్యాన్సర్, గుండె జబ్బుల బారిన పడుతూనే ఉన్నారు. ఈ క్రమంలో బుధవారం నో టొబాకో డేను పురస్కరించుకుని సికింద్రాబాద్ కారానాలోని రెనోవా సౌమ్య క్యాన్సర్ సెంటర్ డైరెక్టర్ , చీఫ్ ఆఫ్ మెడికల్ ఆంకాలజీ సర్వీసెస్, డాక్టర్ పాలంకి సత్య దత్తాత్రేయ చెప్పిన పలు సూచనలు, సలహాలు మీకోసం..




ఊపిరితిత్తుల క్యాన్సర్ సోకేందుకు ఎన్నో కారణాలు ఉన్నప్పటికీ.. 90 శాతం కేసులకు ప్రధాన కారణం మాత్రం సిగరెట్ తాగడమే. భారత్‌లో దాదాపు 267 మిలియన్ల జనాభా ఉంటే వారిలో దాదాపు 2.70 కోట్ల మంది నిత్యం పొగాకును వినియోగిస్తున్నారు. దేశ జనాభాలో 15 ఏళ్లకు పైబడ్డ వారు 28.6 % మంది ప్రస్తుతం పొగాకు ఉత్పత్తులను ఉపయోగిస్తున్నారని పలు అధ్యయనాలు చెబుతున్నాయి. అందులో పురుషులు 42.4 %, మహిళలు 14.2 % మంది ఉన్నట్లు రిపోర్టులు సూచిస్తున్నాయి. ఇక.. మన రాష్ట్రం విషయానికొస్తే.. వచ్చే ఐదేళ్లలో తెలంగాణలో క్యాన్సర్ భారం 12.5 శాతం పెరిగే అవకాశం ఉందని తాజాగా చేసిన పరిశోధనలో వెల్లడైంది. తెలంగాణ రాష్ట్ర క్యాన్సర్ ఫ్యాక్ట్ షీట్ ప్రకారం, ICMR, నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ ఇన్ఫర్మేటిక్స్ అండ్ రీసెర్చ్ (NCDIR) విడుదల చేసిన రీసెర్చ్ రిపోర్ట్ ప్రకారం.. ప్రస్తుతం వినియోగమవుతున్న పొగాకు ట్రెండ్ ఆధారంగా 2020లో 47,620 కేసులు నమోదవ్వగా అవి 2025 నాటికి 53,565కు పెరుగుతాయని అంచనా వేసింది.

ఒక్క సిగరెట్‌లో దాదాపు 600 పదార్థాలు ఉంటాయి. దాన్ని కాల్చినప్పుడు 7 వేలకు పైగా రసాయనాలను సృష్టిస్తాయి. వాటిలో కనీసం 69 రసాయనాలు క్యాన్సర్‌కు కారణం అవుతున్నాయని వైద్యనిపుణులు చెబుతున్నారు. అందుకే ధూమపానానికి దూరంగా ఉండాలని సూచిస్తున్నారు. సిగరెట్ మానేసిన వెంటనే చిరాకు, కోపం, మలబద్ధకం, మగత నిద్ర వంటి ఇబ్బందులు ఉంటాయి. కానీ అవి తాత్కాలికమే. ధూమపానం మానేయడంతో ఆరోగ్యకరమైన జీవనశైలిని అవలంబించడం ద్వారా మెరుగైన జీవితం గడపవచ్చు. ధూమపానం అలవాటు మానేయడం వల్ల క్యాన్సర్ ముప్పు తగ్గడమే కాదు.. మధుమేహం వచ్చే ప్రమాదం కూడా తగ్గుతుంది. పొగ తాగడం మానేసిన వారిలో రక్తనాళాలు చురుగ్గా పనిచేస్తాయి. గుండె, ఊపిరితిత్తులు ఆరోగ్యంగా ఉంటాయి. ధూమపానం మానేస్తే వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది. మానసికంగా బలంగా మారతారు. జీవితంపై నమ్మకం పెరుగుతుంది. తద్వారా కుటుంబ, సంసార బంధాలు బలపడతాయి. ధూమపానం అలవాటు మానేస్తే దాదాపు 20 నిమిషాల్లోనే రక్తపోటు, గుండె కొట్టుకోవడం వంటివి సాధారణ స్థితిలోకి వస్తాయి.

- 128 గంటల్లోపు రక్త ప్రసరణ సాధారణ స్థితికి వచ్చేస్తుంది.
- 24 గంటల్లో నికోటిన్ శరీరం నుంచి వైదొలుగుతుంది.
- 48 గంటల్లో వాసన, రుచి చూడటం మెరుగవుతుంది.
- 78 గంటల్లో శ్వాసక్రియ బాగా అభివృద్ధి చెందుతుంది.
- 9 నెలలలోపు దగ్గు 10 శాతం తగ్గిపోతుంది.
- 12 నెలల లోపు గుండె జబ్బుల ప్రమాదం 50 శాతం తగ్గిపోతుంది.
- 10 సంవత్సరాలలోపు ఊపిరితిత్తుల క్యాన్సర్ 50 శాతం తగ్గిపోతుంది.

కురమ మమత, హన్మకొండ

# ఆదిలాబాద్‌లో పత్తి రైతుల ఆందోళన

- విత్తనాల కోసం మూడోరోజూ రోడ్డెక్కిన రైతులు
- పంజాబ్ చౌక్‌లో ఆందోళనతో ట్రాఫిక్ జామ్
- రైతులకు న్యాయచేస్తామని అధికారుల హామీతో విరమణ



**ఆదిలాబాద్, మే 30 (జనం సాక్షి) :**
పత్తివిత్తనాల కోసం రైతుల ఆందోళన కొనసాగుతోంది. ఆదిలాబాద్‌లో వరుసగా మూడోరోజూ రైతులు విత్తనాల కోసం రోడ్డెక్కారు. అయితే పలు జిల్లాల్లో విత్తన సంక్షోభం నెలకొన్నది. విత్తనాల కోసం రైతుల వెతలు అన్నీ ఇన్నీ కావు. పచ్చిరొట్ట విత్తనాలనే పంపిణీ చేయలేక రాష్ట్ర ప్రభుత్వం చేతులెత్తేసింది. జనుము, జీలుగ, పచ్చి రొట్ట విత్తనాలు ఇవ్వలేని ప్రభుత్వం ఎరువులు, విత్తనాలు సరిపడా ఇస్తుందా..అని రైతులు ప్రశ్నిస్తున్నారు. తాజాగా పత్తి విత్తనాలకొరతపై రైతుల ఆగ్రహం వ్యక్తంగా చేస్తున్నారు. ఆదిలాబాద్ జిల్లాలో వరుసగా మూడో రోజు విత్తనాల కొరతతో అన్నదాతలు ఇబ్బందులు పడుతున్నారు. వ్యాపారులు ఒక్కో రైతుకు రెండు ప్యాకెట్లు మాత్రమే సరఫరా చేస్తున్నారు. విత్తనాల పంపిణీ, ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ ఆదిలాబాద్ పట్టణంలోని పంజాబ్ చౌక్‌లో రైతులు ధర్నా చేపట్టారు. దీంతో ఎక్కడికక్కడ వాహనాలు నిలిచిపోయాయి. సమస్యను పరిష్కరించే వరకు ఆందోళన విరమించే ప్రసక్తే లేదని రైతులు తేల్చి చెప్పారు. ప్రభుత్వం వెంటనే స్పందించి విత్తనాల కొరత తీర్చాలని డిమాండ్ చేస్తున్నారు. డిమాండ్ ఉన్న ప్రముఖ కంపెనీ పత్తి విత్తనాలను హోల్‌సేల్ వ్యాపారి మరో దుకాణానికి తరలించడం ఆదిలాబాద్‌లో తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది. మూడు రోజులుగా రైతులు బారులు తీరి ఆ కంపెనీ విత్తనాల కోసం ఇబ్బందులు పడుతుండగా గురువారం ఆదిలాబాద్ పట్టణం కిసాన్ చౌక్‌లోని నిఖిల్ ట్రేడర్స్ విత్తనాల దుకాణం నుంచి వాహనంలో 160 బ్యాగులను ఇచ్చోడ కేంద్రానికి తరలిస్తుండగా రైతులు అడ్డుకున్నారు. రోజంతా లైన్లో నిల్చుంటే రెండు పత్తి విత్తన బ్యాగులు కూడా దొరకడం లేదని, ప్రైవేట్ డీలర్లు కృత్రిమ కొరత సృష్టించి బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తున్నారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రైవేటు డీలర్‌ను నిలదీసిన రైతులంతా పంజాబ్ చౌరస్తా రహదారిపై బైఠాయించడంతో ఉద్రిక్తత నెలకొంది. వెంటనే డీఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి,జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య అక్కడికి చేరుకొని రైతులను సముదాయించే ప్రయత్నం చేశారు. హోల్ సేల్ దుకాణం నుంచి ఇచ్చోడ రిటైల్ డీలర్‌కు వే బిల్లుతో సహా పత్తి విత్తనాల ప్యాకెట్లు పంపుతున్నట్టు డీలర్ తెలిపాడు. దీంతో ఆగ్రహించిన రైతులు దొంగచాటుగా విత్తనాల అక్రమ వ్యాపారం సాగిస్తున్నారని నిలదీశారు. నిఖిల్ ట్రేడర్స్ నుంచి పత్తి విత్తనాల తరలింపు వ్యవహారంపై లోతుగా విచారణ జరుపుతున్నామని, కేసు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని డీఎస్పీ జీవన్ రెడ్డి తెలిపారు. నిజంగానే బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ హామీ ఇవ్వడంతో రైతులు శాంతించారు. విత్తనాల కొరత, డీలర్ల ఆగడాలపై సమగ్ర దర్యాప్తు జరిపిస్తామని వ్యవసాయ అధికారి పుల్లయ్య భరోసా ఇవ్వడంతో రైతులు రాస్తారోకో విరమించారు.

# విద్యార్థుల జీవితాలతో ఐటీడీఏ చెలగాటం

**తప్పిదాలపై విచారణ చేపట్టాలి : గిరిజన సంఘాలు**



**వరంగల్, మే 30 (జనం సాక్షి) :**
హన్మకొండ, జనగామ,ములుగు, మహబూబాబాద్, భూపాలపల్లి, వరంగల్ జిల్లాల ఐటీడీఏ పరిధి పాఠశాలలో, హాస్పిటల్స్, సెల్ఫ్ మేనేజ్‌మెంట్, హాస్టల్స్, వైటీసీఎస్, పీఈటీసీలలో డీటీడీవోల డిపుటేషన్స్ దందా అంతా ఇంత కాదని గిరిజన సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఈ డిప్యుటేషన్స్‌కు ప్రధాన కారణం గిరిజన సంక్షేమ శాఖ కమిషనరేనని ఆ సంఘం ప్రతినిధులు ఆరోపిస్తున్నారు. ఈ ఆరు జిల్లాలోని పాఠశాలల పరిస్థితి అగమ్యగోచరంగా ఉందంటున్నారు. అక్కడి పాఠశాలల పరిస్థితిని తెలుసుకోకుండ క్రిందిస్థాయి అధికారులు ఇచ్చే తప్పుడు నివేదికలు చూసి ఇదే వాస్తవమని ప్రకటించడం విచారకమని గిరిజన సంఘాల నేతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ నియబంధనలకు విరుద్ధంగా డిప్యూటేషన్స్ కొనసాగుతున్నా యని అనేక మార్లు గిరిజన సంఘాలు ఫిర్యాదు చేసిన గిరిజన సంక్షేమం ఉన్నతాధికా రులు నోరుమెదపక పోవడం విడ్డూరంగా ఉందని వారు వాపోతున్నారు. ఈ డిప్యూటేషన్స్ కారణంగా ఈ ఆరు జిల్లాల్లోని గిరిజన బాలుర, బాలికల పాఠశాలలో ఎన్‌రోల్‌మెంట్, 10వ తరగతి ఫలితాలపై ప్రభావం చూపుతున్నాయని వారు అంటున్నారు. దీంతో పాఠశాలలపై నమ్మకాలు పోతున్నాయి. ఇలా గిరిజన సంక్షేమశాఖ అధికారులు ఇష్టారాజ్యంగంగా వ్యవహరించటం మూలంగా గిరిజన విద్యార్థుల భవిష్యత్తు గందరగోళంలో పడుతుందని ఆదివాసి, గిరిజన సంఘాలు వాపోతున్నాయి.

# రాష్ట్రంలో ఇంజనీరింగ్ కాలేజీల అడ్డగోలు దందాను కట్టడి చేయాలి





- 'బీ' కేటగిరి సీట్లు అమ్ముకుంటున్న ఇంజనీరింగ్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలి
- ఉన్నత విద్యామండలి చైర్మన్ అధ్యాపకులు లింబాద్రికి ఏఐవైఎఫ్ రాష్ట్ర బృందం వినతి
- ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి డిమాండ్

**కాప్రా, మే 30 (జనంసాక్షి) :**
ఇంజనీరింగ్ కౌన్సిలంగ్ కంటేముందే ఒక్కో సీటుకు రూ.12-25 లక్షలను వసూళ్లు చేస్తూ ప్రైవేటట్ కన్సల్టెన్సీల ద్వారా సీట్లను రిజర్వ్ చేసుకుంటున్నారు. రాష్ట్రంలో ఇంజనీరింగ్ కాలేజీల అడ్డగోలు దందాను కట్టడి చేయాలని, ఇంజినీరింగ్ ఫలితాలు వచ్చి వారం రోజులు కాకముందే 'బీ' కేటగిరి సీట్లను అమ్ముకుంటున్న ఇంజినీరింగ్ కళాశాల యాజమాన్యాల పై చర్యలు తీసుకోవాలని, ఇంజనీరింగ్ విద్య పూర్తయిన విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వకుండా మోసగిస్తున్న కళాశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత యువజన సమాఖ్య (ఏ ఐ వై ఎఫ్) తెలంగాణ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్ అధ్యాపకులు లింబాద్రి కి రాష్ట్ర బృందం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా లిఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ, కల్లూరు ధర్మేంద్రలి లు సంయుక్తంగా మాట్లాడుతూ కౌన్సిలింగ్ కంటే ముందే ఇంజనీరింగ్ కాలేజీల సీట్ల దందా జోరందుకుందని, ప్రైవేట్ ఎడ్యుకేషన్ కన్సల్టెన్సీల మధ్యవర్తిత్వంతో సీట్ల రిజర్వేషన్ ప్రక్రియకు తెరలేచిందని వివిధ బ్రాంచ్ ల సీఎస్సీ, ఐటీ, ఈఈఈ కోర్సుల సీటుకు సగటున రూ.15 లక్షల నుంచి రూ.25 లక్షల చొప్పున అమ్ముకుంటున్నాయని వారు ఆరోపించారు. కన్వీనర్ కోటా కటాఫ్ కంటే అధిక ర్యాంకులు సాధించిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు సీట్ల టెన్షన్ పట్టుకుందని, ఇదే అంశం ఇంజనీరింగ్ కాలేజీలకు కాసులు కురిపిస్తోందన్నారు. టాప్ టెన్ అంటూ కాలేజీల్లో సీట్లు ఇప్పిస్తామని గాలం వేస్తున్నాయన్నారు. ఏకంగా కాలేజీలకు తీసుకెళ్లి సీట్లు రిజర్వ్ చేయించడం బహిరంగ రహస్యంగా మారిందని ధ్వజమెత్తారు. సీటు రిజర్వేషన్ చేసుకొని మరో 20 రోజుల్లో మొదటి సంవత్సరం ఫీజు చెల్లిస్తే సీటు ఇస్తామని స్పష్టం చేస్తుండగా, ఇంకొన్ని కాలేజీలు మాత్రం మొత్తం ఒకేసారి నగదు రూపంలో చెల్లిస్తేనే సీటు, విడతలవారీగా చెల్లిస్తే ఆ డొనేషన్ పెరుగుతుందని తేల్చి చెప్తున్నారన్నారు. అందులో సైతం కేవలం నగదు రూపంలోనే చెల్లించాలని, ఆన్లైన్ చెల్లింపులను నిరాకరిస్తూ విద్యను అంగడి వస్తువుగా మార్చిందని వాపోయారు. సీటు అంశం మాట్లాడేటప్పుడు మాత్రం యాజమా న్యాలు జాగ్రత్తపడుతున్నాయి. సదరు పేరెంట్స్ అడ్మిషన్ల కోసం కళాశాలలకు వస్తే మొబైల్ ఫోన్లను సెక్యూరిటీలో పెట్టి లోపలికి వచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నాయన్నారు.

బేర సారాలు ముగియగానే తక్షణమే రూ. 50 వేలు చెల్లించి రిజర్వేషన్ చేసుకునే విధంగా ఒత్తిళ్లు తీసుకొస్తున్నట్లు ఈ విషయాలను తమకు తల్లిదండ్రులు చెప్పినట్లు వారు అన్నారు. ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజీలు మెకానికల్, సివిల్ విభాగాల్లో సీట్లు తగ్గించుకుని, కంప్యూటర్ సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూరిటీ, డేటా సైన్స్ కోర్సుల సీట్లు పెంచుకున్నాయని, ఆ సీట్లకున్న డిమాండ్ను సొమ్ము చేసుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నాయన్నారు. తమ పిల్లలతో ఎలాగైనా కంప్యూటర్ సైన్స్ సంబంధిత కోర్సు చేయించాలని తల్లిదండ్రుల ఆశలు కాలేజీలకు కాసుల పంట పండిస్తోందన్నారు. అదే విధంగా ఇంజనీరింగ్ విద్య పూర్తి చేసిన విద్యార్థులకు ఆయా కళాశాలలు సర్టిఫికెట్లు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని, బోధనా రుసుములతో సంబంధం లేకుండా అన్ని సర్టిఫికెట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జేఎన్టీయూ పరిధిలోనే 149 కాలేజీలుండగా ప్రైవేట్ కాలేజీల్లో 70శాతం సీట్లు కన్వీనర్ కోటా ('ఎ' కేటగిరీ) ద్వారా.. మిగిలిన 30శాతం సీట్లు మేనేజ్మెంట్ కోటా ('బి' కేటగిరీ)లో ద్వారా భర్తీ చేసుకోవాల్సి ఉంటుందన్నా రు. కన్వీనర్ కోటా పూర్తయిన తర్వాత మేనేజ్మెంట్ కోటాను భర్తీ చేయాలి.. కానీ కన్వీనర్ కోటా ప్రక్రియ కంటే ముందే.. మేనేజ్మెంట్ కోటా సీట్లు అమ్మకాలపై యాజమాన్యాలు దృష్టి సారించాయని విమర్శించారు. మేనేజ్మెంట్ల సీట్ల భర్తీలో 15శాతం సీట్లను ఎన్నారై/ఎన్నారై స్పాన్సర్డ్ కోటా లో కేటాయించాలి. మరో 15 శాతం సీట్ల భర్తీలో జేఈఈ మెయిన్ ర్యాంకర్లకు మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని, ఎంసెట్ ర్యాంకర్లకు రెండో ప్రాధాన్యం ఇవ్వాలని, ఎవరూ లేకుంటే ఇంటర్మీడియట్ మార్కుల ఆధారంగా సీట్లను కేటాయించాలన్నారు. కానీ ఇవేవీ అమలులేకుండా ఇష్టానుసారం ప్రవేశాల కు తెరలేపిందన్నారు. ఉన్నత విద్యామండలి ఆదేశాలను పాటించని ఇంజనీరింగ్ కళాశాలలపై క్రిమినల్ కేసులు పెట్టి, గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర సమితి డిమాండ్ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్, ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు టి. సత్య ప్రసాద్, శ్రీమాన్... రాష్ట్ర సమితి సభ్యులు షేక్ మహమూద్, మాజీద్, అనీల్, కళ్యాణ్ పాల్గొన్నారు.

# రైలుకిందపడి ఇద్దరు మృత్యువాత

**నల్లగొండ, మే 30 (జనం సాక్షి) :**
నల్లగొండ జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. గూడ్స్ రైలు కింద పడి ఇద్దరు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. వివాహేతర సంబంధమే వీరిని ఆత్మహత్యకు పురిగొలిపిందని అనుమానిస్తున్నారు. నల్లగొండ జిల్లా మిర్యాలగూడలోఇద్దరు రైలుకింద పడి బలవన్మరణానికి పాల్పడ్డారు. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారమిచ్చారు. వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసు లు మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం ప్రభుత్వ దవాఖానకు తరలించారు. మృతులు మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెం దుర్గానగర్ వాసులుగా గుర్తించారు. వివాహేతర సంబంధమే ఆత్మహత్యకు కారణమని అనుమానిస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# తెలంగాణలో మళ్లీ మండుటెండలు

**రెండ్రోజుల్లో వర్షాలు పడతాయన్న వాతావరణ శాఖ**



**హైదరాబాద్,మే 30 (జనం సాక్షి) :** తెలంగాణవ్యాప్తంగా పలు జిల్లాల్లో ఎండలు దంచికొడుతున్నాయి. హైదరాబాద్ సహా అనేక ప్రాంతాల్లో ఎండలు మండుతున్నాయి. అకాల వర్షాలు ముఖం చాటేయడంతో ఉదయం నుంచే భానుడు ప్రతాపం చూపిస్తున్నాడు. మళ్లీ గరిష్ఠ ఉష్ణోగ్రతలు 46 డిగ్రీలకుపైగా నమోదవుతున్నాయి. ఈ క్రమంలో తెలంగాణ ప్రజలకు వాతావరణ శాఖ తీపికబురు చెప్పింది. రాష్ట్రంలో జూన్ ఒకటి నుంచి మూడురోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. జూన్ ఒకటిన భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబాబూబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో వర్షాలు కురుస్తాయని పేర్కొంది. అలాగే, 2వ తేదీ నుంచి 3వ తేదీ వరకు పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాపాతం నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది. శుక్రవారం పొడి వాతావరణం ఏర్పడే అవకాశాలున్నాయని చెప్పింది. మరో వైపు నైరుతి రుతుపవనాలు కేరళను తాకాయని వాతావరణ కేంద్రం పేర్కొంది. రుతుపవనాలు లక్షద్వీప్ ప్రాంతం మీదుగా కేరళలోకి ప్రవేశించాయని పేర్కొంది. రుతుపవనాల విస్తరణకు పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని పేర్కొంది. కర్ణాటక, తమిళనాడులోని కొన్ని భాగాలు, నైరుతి, మధ్య బంగాళాఖాతం, పశ్చిమ బెంగాల్, సిక్కింలోని పలు ప్రాంతాల్లోకి రాబోయే రెండుమూడు రోజుల్లోనే విస్తరిస్తాయని వాతావరణశాఖ తెలిపింది.

# ఐక్య పోరాటంతోనే కార్మికుల సమస్యలు పరిష్కారం : సిఐటియు నాయకులు



**కుత్బుల్లాపూర్ మే 30 (జనం సాక్షి) :**
ఐక్య పోరాటాలతోనే కార్మికుల సమస్యలు పరిష్కారం అవుతాయని సిఐటియు మండల కార్యదర్శి కీలు కానీ లక్ష్మణ్ అన్నారు. గురువారం సిఐటియు 54వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని కుత్బుల్లాపూర్ నియోజక వర్గం పరిధిలోని షాపూర్ నగర్ రైతు బజార్ వద్ద సిఐటియు జెండాను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ 1970 మే 3వ తేదీన భారతదేశంలో ఐక్యత పోరాటం అనే నినాదంతో సిఐటియు ఆవిర్భవించిందన్నారు. నాటి నుండి నేటి వరకు కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సిఐటియు అనేక పోరాటాలు చేస్తుందన్నారు. కార్మిక వ్యతిరేక నిర్ణయాలను ఎప్పటికప్పుడు ఖండిస్తూ న్యాయం కోసం పోరాటం చేస్తున్న కార్మిక సంఘాలలో సిఐటియు ముందుందన్నారు. కార్మికుల హక్కుల కోసం ఎన్నో ఉద్యమాలను చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కమిటీ సభ్యులు దేవదానం, అంజయ్య, సత్యం, కరుణాకర్, శ్రీను, మల్లారెడ్డి, బీరయ్య, తిమ్మప్ప, నర్సింలు, కనకయ్య, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# అడుగడుగునా గుంటలే

**ప్రమాదాలకు నిలవుగా మారిన మధిర రైల్వే ఓవర్ బ్రిడ్జి..**
**పట్టించుకోని అధికారులు ప్రజా ప్రతినిధులు**

# ఆదమరిస్తే ప్రాణాలు గల్లంతే..

**మధిర ఆర్సి,మే 30 (జనంసాక్షి):**
మధిర పట్టణం నడిబొడ్డులో ఉన్న రైల్వే ట్రాక్ పట్టణాన్ని రెండుగా విడదీస్తున్న క్రమంలో దీనిపై అనుసంధానంగా వాహనాల రాకపోకలను కొనసాగించేందుకు ఏర్పాటుచేసిన రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం పూర్తయిన తర్వాత కొంతకాలం వరకు ప్రజలకు సేవనందించింది. గడిచిన పదేళ్ల కాలంగా ఈ బ్రిడ్జిపై ఉన్న స్లాబుల జాయింట్ ప్రాంతాలలో ఏర్పాటుచేసిన రబ్బరు జాయింట్ సీళ్ళు కొన్ని ప్రాంతాల్లో పనికిరాకుండా పోగా మరికొన్ని ప్రాంతాల్లో లేకుండా ఉండడంతో పిల్లలకు పిల్లలకు మధ్య వేసిన స్లాబుల మధ్య గాడీలు కాలువ లాగా ఏర్పడి వాహనాల రాకపోకలకు తీవ్ర విఘాతం కలుగుతోంది. ఈ సమస్యపై పదేళ్ల కాలంగా మధిర లో ఉన్న ఆర్ అండ్ బి అధికారులు నిత్యం చూస్తున్నప్పటికీ వారి వాహనాలు ఇదే రహదారిపై రాకపోకలు సాగుస్తున్నప్పటికీ వీటి మరమ్మత్తులకు అవసరమైన చర్యలు తీసుకోకపోవడం ఆ శాఖ యంత్రాంగం విధి నిర్వహణలో వ్యవహరిస్తున్న నిబద్ధతకు నిదర్శనంగా మారింది. నిత్యం వందలాదిగా ప్రయాణం సాగించే భారీ వాహనాలతో పాటు కార్లు ద్విచక్ర వాహనాలు ఆటోలు ఇతర ప్రయాణ సంబంధ వాహనాలు ఈ రహదారిపై బ్రిడ్జి మీదుగా వెళుతున్న క్రమంలో అనేక ప్రమాదాలకు గురవుతుండడం గమనార్హం. గుంటలు ఏర్పడిన ప్రాంతాలలో వాహనాలను తప్పించబోయి ఎదురుగా వచ్చే వాహనాల ను ఢీ కొట్టి మృత్యువాత పడిన వారితోపాటు క్షేతగాత్రులైన వారి సంఖ్య పదేళ్ల కాలంలో వందల్లో ఉందంటే అతిశయోక్తి కాదేమో. నిన్న రాత్రి మధిర ఆర్టీసీ డిపోలో అద్దె బస్సు డ్రైవర్ గా పనిచేస్తున్న ఎర్రుపాలెం మండలం బనిగళ్ల పాడు గ్రామానికి చెందిన రాజశేఖర్ అనే వ్యక్తి కూడా ప్రమాదానికి గురై తీవ్రంగా గాయపడి మృత్యువాత పడిన సంగతి తెలిసిందే. ప్రమాద సమయంలో సదరు డ్రైవరు తన ద్విచక్ర వాహనాన్ని ముందుకు తోలుతున్న క్రమంలో గుంటగా ఏర్పడిన ప్రాంతం నుండి తప్పించబోయి ప్రమాదానికి గురైనట్లు సమాచారం. ఇదిలా ఉండగా మధిర పట్టణం మున్సిపాలిటీలోని ప్రజలకు ఎన్నికల హామీగా మారిన ఈ రహదారి మరమ్మత్తులు ఆరోబిపై ఏర్పడిన స్పీడ్ బ్రేకర్ల మరమ్మత్తులపై చర్యలు తీసుకోవాలన్న డిమాండ్పై స్థానికంగా ఉన్న అధికారులు సమస్యపై దృష్టిసారించకపోవడం పట్ల ప్రజలు తీవ్ర ఆవేదనతో కూడిన విమర్శలు చేస్తున్నారు. గడచిన పదేళ్ల కాలంలో వందల కోట్లతో అభివృద్ధి పనులు నిర్వహించామని గొప్పలు చెప్పుకుంటున్న ప్రజాప్రతినిధులు నిత్యం పట్టణవై ప్రజలతో పాటు మధిర ప్రాంతం మీదుగా అంతరాష్ట్ర సరిహద్దు ప్రాంతాలకు రాకపోకలు సాగించే ప్రయాణికులు ఎదుర్కొంటున్న ఈ సమస్యపై కనీసం దృష్టి సారించకపోవడం వారి విజ్ఞతకు పాలనదక్షతకు నిదర్శనం అంటూ విమర్శలను ఎక్కు పెట్టడం గమనార్హం. ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మధిర మున్సిపాలిటీ లో డ్రైనేజీ వ్యవస్థలు అస్తవ్యస్తంగా మారగా, అంతర్గత రహదారులు పరిస్థితి కూడా ఎందుకు భిన్నంగా లేకపోవడం గమనించాల్సిన విషయం. ఇప్పటికైనా రోడ్లు భవనాల శాఖ అధికార యంత్రం యంత్రాంగం స్పందించి ఆరోబిపై నెలకొన్న సమస్యను పరిష్కరించే దిశగా తక్షణ మరమ్మత్తులు నిర్వహించాలని, ప్రధాన రహదారిపై వాహనదారులను అలర్ట్ చేసే దిశగా ఏర్పాటు చేయాల్సిన హెచ్చరికల బోర్డులను ప్రజలకు అవగాహన కల్పించేలా ఏర్పాటు చేయాలని అన్ని వర్గాల ప్రజలు కోరుతున్నారు. అద్దె బస్సు డ్రైవర్ రాజశేఖర్ మృతి ఆ మధ్యతరగతి కుటుంబానికి తీరని లోటు విషాదాన్ని మిగిల్చిన దురదృష్టకర పరిస్థితి మరికొందరి కుటుంబాలకు రాకుండా నిలువరించే దిశగా తక్షణ మరమ్మత్తు చర్యలకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చొరవ చూపాలని మధిర పట్టణ ప్రజలు కోరుతున్నారు.








## ప్రభుత్వ స్కూళ్లలో అడ్మిషన్లు పెంచడంపై

# సర్కార్ బడి బాట

**ఖమ్మం బ్యూరో,మే 30 (జనంసాక్షి):** రాష్ట్రం లో ప్రభుత్వ స్కూళ్లలో అడ్మిషన్లు పెంచడంపై సర్కార్ బడి బాట కార్యక్రమాన్ని నిర్వహించ నుంది. జూన్ 3 నుంచి 19వ తేదీ వరకు ఈ కార్యక్రమం తెలంగాణ వ్యాప్తంగా చేపట్టనుం ది. కాగా ఈ బడిబాట కార్య క్రమాన్ని తొలుత జూన్ 1 నుంచి 11వ తేదీ వరకు నిర్వహిం చాలని భావించింది. కానీ ఈ తేదీలను విద్యాశాఖ రీ షెడ్యూల్ చేసింది. బడి బాటలో భాగంగా స్కూల్ ఏజ్ పిల్లలను గుర్తించి వారిని పాఠశాలల్లో చేర్చేలా చూడాల్సి ఉం టుంది. ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లు పెరిగేలా చూడాల్సి ఉంటుంది. చిన్నారులను అంగన్ వాడీ కేంద్రాల్లో కూడా చేర్పించాలని పేర్కొంది. కాగా బడిబాటలో భాగంగా కలెక్టర్ల నుంచి మొదలు డీఈవో, ఎంఈఓ, హెడ్ మాస్టర్, టీచర్ వరకు ప్రతి ఒక్కరికి ఒక్కో బాధ్యత అప్పగించారు.

ఇదిలా ఉండగా జూన్ 3 నుంచి జూన్ 11 వరకు బడి బాట లో భాగంగా ఉదయం 7 గంటల నుంచి 11 గంటల వరకు వీరు పాల్గొనాల్సి ఉంటుంది. జూన్ 12 నుంచి పాఠశాలలు పున: ప్రారంభం కానున్న నేపథ్యంలో 11 వరకు కీలకంగా మారనుంది. జూన్ 3న బడి బాటలో భాగంగా గ్రామాల్లో పలు ఆర్గనైజేషన్లతో సమావేశాలు నిర్వహించి అడ్మిషన్లు పెరిగే లా చూడాల్సిన బాధ్యత సెల్ఫ్ హెల్ప్ గ్రూపు లు, ఏఏపీసీ మెంబర్లు, హెచ్ఎం, టీచర్లు, పేరెంట్స్ పై ఉండనుంది. వచ్చే నెల 4న గ్రామాల్లో డోర్ టు డోర్ ప్రచారం చేపట్టి అడ్మిషన్లు జరిగేలా చేపట్టాల్సి ఉంటుంది. వచ్చే నెల 5 నుంచి 10 వరకు డోర్ టు డోర్ క్యాంపెయిన్ చేపట్టి అంగన్వాడీ తో పాటు ప్రభుత్వ స్కూళ్లలో అన్ని క్లాసుల వారీగా అడ్మి షన్లు పొందేలా చర్యలు చేపట్టాల్సి ఉంటుంది. జూన్ 11న గ్రామ సభ నిర్వహించి పాఠశాల మానేసిన పిల్లలను తిరిగి పాఠశాలలో చేర్చడం వంటి అంశాలపై దృష్టి పెట్టాల్సి ఉం టుంది. ఇదిలా ఉండగా వచ్చే నెల 12న పాఠ శాల పున:ప్రారంభం కానుంది. 13న ఫౌండేషన్ లిటరసీ ప్రోగ్రామ్, లెర్నింగ్ ఇం ప్రూవ్ మెంట్ ప్రోగ్రామ్, 14న సామూహిక అక్షరాభ్యాసం, 15న ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ డే అండ్ గర్ల్స్ ఎడ్యుకేషన్ డే, 18న డిజిటల్ క్లాసులు, ప్లాన్ టేషన్ పై అవేర్ నెస్ కల్పించ నున్నారు. 19న స్పోర్ట్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.

## జిల్లాలో పచ్చిరొట్టె, పత్తి విత్తనాలకు

# ఎలాంటి కొరత లేదు

### జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్



**ఖమ్మం బ్యూరో, మే 30 (జనంసాక్షి):**
జిల్లాలో పచ్చిరొట్టె, పత్తి విత్తనాలకు ఎలాంటి కొరత లేదని, కావాల్సినంత అందుబాటులో ఉన్నాయని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం నుండి జిల్లాకు 21,276 క్వింటాళ్ల పచ్చిరొట్టె విత్తనం కేటాయింపులు జరిగి, జిల్లాకు 14,067 క్వింటాళ్ల విత్తనం చేరుకుందని ఆయన అన్నారు. ఇప్పటి వరకు 8,908 క్వింటాళ్ల పచ్చిరొట్టె విత్తనం అమ్మకం జరగగా, ఇంకనూ 5,159 క్వింటాళ్ల విత్తనం అందుబాటులో వున్నదని, అదే కాకుండా ఇంకా విత్తనాలు వస్తాయని ఆయన తెలిపారు. జిల్లాలో వర్షాకాలంలో 2,01,834 ఎకరాల్లో పత్తి పంట సాగు అంచనా వున్నదని, ఒక ఎకరాకు 2 ప్యాకెట్ల చొప్పున పత్తి విత్తనాలు అవసరం అవుతాయని ఆయన అన్నారు. జిల్లాలో ఇప్పటికే 4,49,347 ప్యాకెట్ల పత్తి విత్తనం అందుబాటులో వున్నదని, బుధవారం నాటికి కేవలం 34,000 ప్యాకెట్ల పత్తి విత్తనాల అమ్మకం జరిగినట్లు ఆయన అన్నారు. కావున రైతులు విత్తనాల విషయంలో ఎలాంటి ఆందోళన చెందవద్దని, కావాల్సిన దానికి అదనంగా విత్తనాలు జిల్లాలో అందుబాటులో ఉన్నాయని, రైతులు ప్రశాంతంగా విత్తనాలు కొనుక్కోవచ్చని కలెక్టర్ అన్నారు.

## భూసార పరీక్షా కేంద్రం సందర్శించి, తనిఖీ చేసిన కలెక్టర్ గౌతమ్

**రఘునాథపాలెం మే 30 (జనంసాక్షి) :**
విత్తన పరీక్షల్లో వేగం పెంచి, విత్తన విక్రయాలకు త్వరితగతిన చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. గురువారం కలెక్టర్, రఘునాథపాలెం లోని భూసార పరీక్షా కేంద్రం సందర్శించి, విత్తన తనిఖీల ప్రక్రియను అడిగి తెలుసుకున్నారు. విత్తనాలు జిల్లాకు చేరగానే, సంబంధిత పరీక్షలు చేపట్టి, శాంపిల్ ఇచ్చిన 4 రోజుల్లోనే నివేదిక ఇవ్వాలన్నారు. పరీక్షల్లో జాప్యం జరిగితే, విత్తనాలు రైతులకు అందడంలో ఆలస్యం అవుతుందని ఆయన తెలిపారు. అనంతరం కలెక్టర్, రఘునాథపాలెం పీఏసిఎస్ సందర్శించి, అక్కడ ఉన్న రైతులతో సంభాషించారు. ఏ పంట సాగు, విత్తనాల సబ్సిడీ, సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. మిర్చి, పత్తి, వరి సాగుచేస్తున్నట్లు, సమస్యలు లేవని రైతులు కలెక్టర్ తో అన్నారు. కలెక్టర్, రైతులకు జీలుగ విత్తనాల పంపిణీ చేశారు. అనంతరం రఘునాథపాలెం లోని జై కిసాన్ విత్తన షాపును కలెక్టర్ తనిఖీ చేశారు. పత్తి విత్తనాల ప్యాకెట్ల గ్రోత్ టెస్ట్, ఇన్వాయిస్, షాపు లైసెన్స్, స్టాక్ రిజిస్టర్, రైతుల రిజిస్టర్, స్టాక్ బోర్డ్ లను తనిఖీలు చేశారు. స్టాక్ వివరాలు బోర్డుపై ప్రదర్శించాలని, రైతులకు విత్తనాల లభ్యతపై అవగాహన కల్పించాలని అన్నారు. ఒకే రకమైన విత్తనాలు కొనకుండా, అన్ని రకాల విత్తనాలు ఒకే దిగుబడి ఇస్తాయని రైతుల్లో చైతన్యం తేవా లన్నారు. అధికారులు విత్తనాల నిల్వలను ఎప్పటి కప్పుడు పరిశీలిస్తూ, ఎక్కడా ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. విత్తన రాయితీలపై రైతుల్లో అవగా హన కల్పించాలన్నారు. కలెక్టర్ పర్యటన సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల, వ్యవసాయ సహాయ సంచాలకులు శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారులు తదితరులు ఉన్నారు.

# ఎన్నికల ఓట్ల లెక్కింపు కు పకడ్బందీగా ఏర్పాట్లు

**ఏర్పాట్ల గురించి అధికారులతో కలెక్టర్ గౌతమ్ సమీక్ష**



**ఖమ్మం బ్యూరో, మే 30 (జనంసాక్షి) :**
లోకసభ సాధారణ ఎన్నికల ఓట్ల లెక్కింపు కు ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో లెక్కింపు కేంద్రంలో ఏర్పాట్ల గురించి అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ, లోకసభ సాధారణ ఎన్నికల లెక్కింపు సజావుగా జరిగేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. ఎన్నికల కౌంటింగ్ సామాగ్రి, స్టేషనరీ సేకరణ పూర్తి చేయాలన్నారు. లెక్కింపు అనంతరం ఇవిఎం యంత్రాలను ఇవిఎం గోడౌన్ కు తరలింపు ప్రక్రియకు వాహనాల, కూలీల ఏర్పాటు చేయాలన్నారు. లెక్కింపు విధుల సిబ్బంది, పోలీసు సిబ్బంది కి అల్పాహారం, భోజనం ఏర్పాట్లు చేయాలన్నారు. పబ్లిక్ కమ్యూనికేషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాల న్నారు. మీడియా కేంద్రం ఏర్పాటుచేసి, ఫలితాల ప్రదర్శనకు ఎల్ఇడి స్క్రీన్, సమాచారం కొరకు టెలివిజన్ల ఏర్పాటు చేయా లన్నారు. అవసరమైన విధంగా బ్యారికెటింగ్ ఏర్పాట్లు చేయాల న్నారు. అభ్యర్థులు, సిబ్బంది, ఏజెంట్లకు పాసుల జారీ చేయాల న్నారు. సెగ్మెంట్ల వారిగా ఫలితాల చేరవేతకు లైజన్ అధికారుల నియామకం చేయాలన్నారు. కౌంటింగ్ కేంద్రం లోకి వచ్చే వారిని ఫ్రిస్కింగ్ చేసి, తనిఖీల అనంతరం లోనికి అనుమతిం చాలన్నారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పార్కింగ్‌కు చర్యలు తీసుకోవాలని అన్నారు. గత అనుభవాల దృష్ట్యా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో డిఆర్డీవో సన్యాసయ్య, జెడ్పి సిఇఓ వినోద్, జిల్లా పౌరసరఫరాల మేనేజర్ శ్రీలత, జిల్లా పరిశ్రమల అధికారి అజయ్ కుమార్, ఆర్ అండ్ బి ఇఇ శ్యామ్ ప్రసాద్, కలెక్టరేట్ ఏవో అరుణ, సూపరింటెండెంట్లు మీనన్, అనురాధ బాయి, సత్యనారాయణ, రాంబాబు, ఇడిఎం దుర్గాప్రసాద్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల పునఃప్రారంభం లోగా అమ్మ ఆదర్శ పాఠశాలల పనులన్నీ పూర్తిచేయాలి

### జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్



**ఖమ్మం బ్యూరో, మే 30 (జనంసాక్షి) :**
పాఠశాలల పునఃప్రారంభం లోగా అమ్మ ఆదర్శ పాఠశాలల పనులన్నీ పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. బుధవారం కలెక్టర్, రఘునాథపాలెం మండలం వేపకుంట్ల లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఖమ్మం నగరం రాపర్తినగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, బురహాన్ పురం విద్యానగర్ కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, ఖమ్మం రూరల్ మండలం కొత్తూరు (వై), చిన్న తాండ లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలు సందర్శించి, అమ్మ ఆదర్శ పాఠశాలల పనుల పురోగతిని క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేశారు. పాఠశాలకు అమ్మ ఆదర్శ పాఠశాల పనుల క్రింద మంజూరు నిధులు, చేపట్టిన పనులు, పూర్తి చేసిన పనులు, ఇంకనూ చేయాల్సిన పనులు, పూర్తికి సమయం అడిగి తెలుసుకున్నారు. రన్నింగ్ వాటర్ తో నూతన టాయిలెట్లు, టాయిలెట్ల మరమ్మత్తులు, పాఠశాల గదుల చిన్న చిన్న మరమ్మత్తులు, త్రాగునీరు, విద్యుత్ పనులు, తరగతి గదుల్లో ఫ్యాన్లు, లైట్లు, పెయింటింగ్ తదితర పనులు పూర్తి కావాలన్నారు. పాఠశాల ఆవరణలో, ప్రవేశం దగ్గర వెలుతురు వుండేలా వీధి లైట్ ఏర్పాటుచేయాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పాఠశాలల్లో మౌళిక సదుపాయాల కల్పనపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గ్రామాల్లోని మహిళా సంఘాల సభ్యులతో అమ్మ ఆదర్శ కమిటీలు ఏర్పాటుచేసి, వారికి ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక సదుపాయాల కల్పన పనులు అప్పగించిందని అన్నారు. అన్ని మౌళిక సదుపాయాలతో పాఠశాలలకు కొత్త హంగులు సమకూరుతున్నాయన్నారు. బడి బాట కార్యక్రమాన్ని గొప్పగా చేపట్టి, నమోదులు పెరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నిష్ణాతులైన ఉపాధ్యాయులతో నాణ్యమైన విద్యాబోధన జరుగుతుందని, ఉచిత విద్య, పాఠ్యపుస్తకాలు, భోజనం, యూనిఫామ్ లు అందిస్తున్నట్లు, తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ అన్నారు. అంతకుముందు కలెక్టర్, రఘునాథపాలెం మండలం, వేపకుంట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన మహిళా శక్తి కుట్టు కేంద్రాన్ని సందర్శించి, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల యూనిఫామ్ తయారీ గురించి అడిగి తెలుసుకున్నారు. ఎన్ని పాఠశాలల విద్యార్థుల యూనిఫామ్ అప్పగించింది, ఎంతమేర పూర్తి చేసింది అడిగి తెలుసుకున్నారు. పూర్తయిన యూనిఫామ్ లను పరిశీలించారు. పాఠశాలల పునఃప్రారంభం లోగా విద్యార్థులందరికీ యూనిఫామ్ అందేలా చర్యలు వేగవంతం చేయాలని కలెక్టర్ అన్నారు. కలెక్టర్ తనిఖీల సందర్భంగా ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, డిఆర్డీవో సన్యాసయ్య, డిఇఓ సోమశేఖరశర్మ, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, అధికారులు, తదితరులు ఉన్నారు.

# ఆడపిల్లలకు ఆత్మ రక్షణ కోసం పెవిలియన్ గ్రౌండ్లో ఉచిత కరాటే ప్రాక్టీస్

**- యం.సాయిరేఖ బ్లాక్ బెల్ట్ (థర్డ్ డాన్)**



**ఖమ్మంటౌన్, మే 30 (జనంసాక్షి):**
ఆడపిల్లలకు ఆత్మ రక్షణ కోసం పెవిలియన్ గ్రౌండ్ నందు ఉచిత సమ్మర్ క్యాంప్ కరాటే ప్రాక్టీస్ ఆడపిల్లలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఝాన్సీ లక్ష్మీబాయి సెల్ఫ్ డిఫెన్స్ అకాడమీ కోచ్ యం.సాయిరేఖ బ్లాక్ బెల్ట్ (థర్డ్ డాన్) తెలిపారు. ఈ రోజు గురువారం పెవిలియన్ గ్రౌండ్ నందు జరుగుతున్న ఉచిత కరాటే ప్రాక్టీస్ గత అనేక రోజులను పెవిలియన్ గ్రౌండ్ నందు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదుకునే ఆడపిల్లలు ఏదో ఒకరకంగా పురుషుల నుండి దాడులు ఎదుర్కొంటూ మానసిక ఆవేదనకు గురి అవుతున్నారని ఆడపిల్లల ఆత్మ రక్షణ కోసం శారీరక దృఢత్వంకై పురుషుల నుండి దాడులు ఎదుర్కొనేందుకు కరాటే నేర్చు కోవడం వల్ల మంచి ఫలితాలు ఉంటాయని తెలిపారు. మానవత్వంతో ఆలోచించి ఆడపిల్లల ఆత్మ రక్షణ కోసం సెల్ఫ్ డిఫెన్స్ పర్ గర్ల్స్ పేరుతో ఝాన్సీ లక్ష్మీబాయి సెల్ఫ్ డిఫెన్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఉచితంగా క్యాంపు ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ నందు కరాటే ప్రాక్టీస్ అనుభవజ్ఞులైన ట్రైనర్లతో నిర్వహించి అనంతరం ఉచిత సమ్మర్ క్యాంప్ లో పాల్గొన్న వారికి సర్టిఫికెట్ లు అంద జేయడం జరుగుతుందని కోచ్ సాయిరేఖ తెలియజేశారు. ఆడపిల్లలు ప్రతి ఒక్కరు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ రోజు సమ్మర్ క్యాంప్ ఉచిత కరాటే ప్రాక్టీస్ కార్యక్రమంలో తెలంగాణ పోలీస్ ట్రైనర్ యం. బాబు, కోచ్ షేక్. షాకీరా, కరాటే నేర్చుకుంటున్న వారిలో తోట పల్లి కాశ్వీ, డి.జాన్సీ, కె. ఆశ్వీత, యు.రామ కృష్ణ, కె.హర్ష, డి.సంగీతా, వి.రుషీకా, పి. సత్యకావలి,యం.వాహిణి వాసిని, యం. నిహారిక, యస్.డి.అలీషా, యస్.డి.అలీనా, యస్.డి. అలీఫా, ఆర్.ప్రసన్న, ఆర్. వరుణ్, పి.యుగేందర్ తదితరులు ఉన్నారు.

# గ్రూప్-1 పరీక్ష పకడ్బందీగా నిర్వహించాలి

**పరీక్షా కేంద్రాల్లోకి సెల్ ఫోన్స్ ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతి లేదు**

**పరీక్షా కేంద్రాల్లో మౌలిక వసతుల కల్పన -జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు**

**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):**
జూన్ 9న నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్ష సజావుగా జరిగేలా పటిష్ట ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు అధికారులను ఆదేశించారు.గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్ష నిర్వహణ ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో అదనపు కలెక్టర్ సిహెచ్.ప్రియాంక, ఏఎస్పీ నాగేశ్వర రావుతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 9న ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిర్వహించనున్న గ్రూప్ వన్ పరీక్ష ప్రశాంత వాతావరణంలో సజావుగా జరిగేలా పకడ్బందీ ఏర్పాట్లను చేపట్టాలని సూచించారు.పరీక్షా కేంద్రాలలో దివ్యాంగుల కొరకు ప్రభుత్వ ఆదేశాల మేరకు సౌకర్యాలను కల్పించాలని సూచించారు.అదే విధంగా స్ట్రాంగ్ రూం నుండి పరీక్షా కేంద్రానికి తిరిగి పరీక్షా కేంద్రం నుండి స్ట్రాంగ్ రూంకు ఎగ్జామ్ మెటిరియల్ తరలించడంలో అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. సూర్యాపేటలో ఏర్పాటు చేయనున్న 32 కేంద్రాల్లో 9745 మంది అభ్యర్థులు పరీక్షను రాయనున్నారని, అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పరీక్ష కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలని ముఖ్యంగా నిరంతర విద్యుత్ , త్రాగునీరు, టాయిలెట్స్ ఉండాలని సూచించారు.ఎట్టి పరిస్థితుల్లో ఉదయం 10.15 గంటల తరువాత అభ్యర్థులను పరీక్షా కేంద్రంలోకి అనుమతించవద్దని ఆదేశించారు.తదుపరి ఏఎస్పీ నాగేశ్వరరావు మాట్లాడుతూ పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీసు బందోబస్తును ఏర్పాటు చేస్తామని,ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ముందస్తు చర్యలు తీసుకుంటామని తెలిపారు.అనంతరం జూన్ 3 నుండి 19 వరకు చేపట్టే బడిబాట బ్రోచర్ ను అధికారులతో కలిసి ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఆర్డిఓ వేణుమాధవ్, ఎస్వీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ వెంకటేశులు, డిఈఓ అశోక్, ఏఓ సుదర్శన్ రెడ్డి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# విపణి



## ఐదోరోజూ నష్టాల్లోనే స్టాక్ మార్కెట్

ముంబయి:

లదేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు మరోసారి భారీ నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి బలహీన సంకేతాలు, లోక్‌సభ ఎన్నికల ఫలితాలు సమీపిస్తుండటంతో మదుపర్లు అమ్మకాల వైపు మొగ్గు చూపడం ఇందుకు కారణం.

దీంతో సూచీలు వరుసగా ఐదో రోజూ నష్టపోయాయి. సెన్సెక్స్ 74 వేల దిగువకు, నిఫ్టీ 22,500 దిగువకు చేరాయి.

సెన్సెక్స్ ఉదయం 74,365.88 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 74,502.90) నష్టాల్లో ప్రారంభమైంది. ఆద్యంతం నష్టాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 73,668.73 పాయిట్ల వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 617.30 పాయింట్ల నష్టంతో 73,885.60 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 216.30 పాయింట్లు కోల్పోయి 22,488.65 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 83.31గా ఉంది.

సెన్సెక్స్ 30 సూచీలో ఐసీఐసీఐ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎల్అండ్‌టీ షేర్లు రాణించడం గమనార్హం. టాటా స్టీల్, టైటాన్, టెక్ మహీంద్రా, విప్రో, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. అంతర్జాతీయ మార్కెట్లలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ చమురు ధర 83.20 డాలర్లుగా ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 2,330 డాలర్ల వద్ద కొనసాగుతోంది.



# ఆర్‌బీఐ వద్ద ఎంత బ్యాలెన్స్ ఉందో తెలుసా?



**ముంబయి:** 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వార్షిక నివేదికను భారతీయ రిజర్వ్ బ్యాంకు గురువారం విడుదల చేసింది. గత ఆర్థిక సంవత్సరంలో ఆర్‌బీఐ బ్యాలెన్స్ షీట్ 11.08శాతం పెరిగిందని వెల్లడించింది.

2023 మార్చి నాటికి కేంద్ర బ్యాంకు వద్ద రూ.63.45 లక్షల కోట్ల బ్యాలెన్స్ ఉండగా.. గత ఆర్థిక సంవత్సరంలో అది రూ.7.02 లక్షల కోట్లు పెరిగి రూ.70.47 లక్షల కోట్లకు చేరిందని తెలిపింది. ఇది పాకిస్థాన్ దేశ జీడీపీ కంటే రెండున్నర రెట్లు ఎక్కువ కావడం గమనార్హం.

2024 మార్చి నాటికి ఆర్‌బీఐ నికర ఆదాయం రూ.2.11 లక్షల కోట్లుగా ఉంది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో ఈ ఆదాయం రూ.87,420 కోట్లు మాత్రమే కావడం గమనార్హం. గత ఆర్థిక సంవత్సరంలో విదేశీ పెట్టుబడులు 13.90శాతం, బంగారం (డిపాజిట్లు, తాకట్టు రూపంలో) 18.26శాతం, రుణాలు, అడ్వాన్సులు 30.05శాతం పెరిగాయి. దీనివల్ల బ్యాలెన్స్ షీట్‌లో ఆస్తుల విలువ అమాంతం పెరిగిందని ఆర్‌బీఐ తమ నివేదికలో వెల్లడించింది. ఇక, కరెన్సీ నోట్ల జారీ 3.88 శాతం, డిపాజిట్లు 27శాతం, ఇతర అప్పులు 92.57శాతం పెరిగాయని తెలిపింది.

గతంలో ఎన్నడూ లేనంతగా 2023-24 ఆర్థిక సంవత్సరానికి రూ.2.11 లక్షల కోట్ల డివిడెండ్‌ను ప్రభుత్వానికి చెల్లిస్తామని ఇటీవల ఆర్‌బీఐ ప్రకటించిన సంగతి తెలిసిందే. 2022-23 ఆర్థిక సంవత్సరానికి ఆర్‌బీఐ రూ.87,416 కోట్లు డివిడెండ్ రూపంలో చెల్లించింది. దీంతో పోలిస్తే 2023-24 ఆర్థిక సంవత్సరంలో 140 శాతం అధికంగా డివిడెండ్ చెల్లిస్తుండటం గమనార్హం. బ్యాలెన్స్ షీట్ పెరిగిన కారణంగా డివిడెండ్ మొత్తాన్ని పెంచినట్లు రిజర్వ్ బ్యాంక్ తాజా నివేదికలో వెల్లడించింది. నోట్ల జారీ, మానిటరీ విధానాలు, రిజర్వ్ మేనేజ్‌మెంట్ లక్ష్యాలు తదితర కార్యకలాపాలను ఆర్‌బీఐ ఈ బ్యాలెన్స్ షీట్‌లో పేర్కొంటుంది.

**26% పెరిగిన అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్లు..**

ఇక, గత ఆర్థిక సంవత్సరంలో ఎవరూ క్లెయిమ్ చేయని డిపాజిట్లు 26శాతం పెరిగాయని ఆర్‌బీఐ వెల్లడించింది. 2023 మార్చి నాటికి ఈ డిపాజిట్లు రూ.62,225 కోట్లుగా ఉండగా.. ఈ ఏడాది మార్చి నాటికి రూ.78,213 కోట్లకు చేరినట్లు తెలిపింది. 10 లేదా అంతకంటే ఎక్కువ సంవత్సరాలుగా క్లెయిమ్ చేయని డిపాజిట్లను బ్యాంకులు.. ఆర్‌బీఐకి చెందిన డిపాజిటర్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్‌నెస్ (డీఈఏ) నిధికి బదిలీ చేస్తాయి.

క్లెయిమ్ చేయని డిపాజిట్ల పరిమాణాన్ని తగ్గించడానికి, అటువంటి డిపాజిట్లను నిజమైన క్లెయిమ్‌దారులకు తిరిగి ఇవ్వడానికి ఆర్‌బీఐ చర్యలు తీసుకుంటోంది. ఇందుకోసం (అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్స్ గేట్‌వే టు యాక్సెస్ ఇన్ఫర్మేషన్)పేరుతో ఓ వెబ్‌పోర్టల్‌ను అందుబాటులోకి తెచ్చింది.

## గుడ్ల ధరలు

| హైదరాబాద్ | వరంగల్ |
|---|---|
| ₹ 4.95 | ₹ 4.92 |

**బంగారం ధరలు (10 గ్రాములు)**
హైదరాబాద్

| | |
|---|---|
| ₹66,700 (22 క్యారెట్లు) | ₹72,760 (24 క్యారెట్లు) |

చెన్నై

| | |
|---|---|
| ₹67,300 (22 క్యారెట్లు) | ₹73,420 (24 క్యారెట్లు) |

**వెండి ధరలు (కేజీ)**
హైదరాబాద్
₹1,01,000

## సెక్యూర్డ్ లోన్‌ల విభాగంలోకి ఫోన్‌పే..



ప్రముఖ ఫిన్‌టెక్ సంస్థ ఫోన్‌పే సెక్యూర్డ్ లోన్‌ల పంపిణీ విభాగంలోకి ప్రవేశించింది. ఇందుకోసం పలు బ్యాంకింగేతర సంస్థలతో భాగస్వామ్యం కుదుర్చుకొంది. బెంగళూరు కేంద్రంగా పనిచేస్తున్న ఈ సంస్థ మొత్తం ఆరు రకాల లోన్లను అందించనుంది. మ్యూచువల్ ఫండ్లు, తనఖా రుణాలతో పాటు బంగారం, ద్విచక్రవాహనం, ఫోర్ వీలర్, గృహ, విద్య రుణాలను పంపిణీ చేయనున్నట్లు ఫోన్‌పే వెల్లడించింది. ఇందుకోసం టాటా క్యాపిటల్, ఎల్ అండ్ టీ ఫైనాన్స్, హీరో ఫిన్‌కార్ప్, ముథూట్ ఫిన్‌కార్ప్, డీఎంఐ హౌసింగ్ ఫైనాన్స్, హోమ్ ఫస్ట్ ఫైనాన్స్, రూపీ, వోల్ట్ మనీ, గ్రాడ్‌రైట్ వంటి సంస్థలతో చేతులు కలిపింది. రాబోయే కొన్ని వారాల్లో మరిన్ని సంస్థలు ఈ జాబితాలో చేరనున్నట్లు ఫోన్‌పే తెలిపింది. యాప్‌లో ఉండే లోన్‌ల విభాగంలోకి వెళ్లి కావాల్సిన రుణ ప్రోడక్ట్‌ను ఎంచుకోవాలి. అనంతరం ఏ సంస్థ నుంచి కావాలో ఎంపిక చేసుకుంటే సరిపోతుంది. అన్‌సెక్యూర్డ్ లోన్‌లపై ఆచితూచి ముందుకెళ్లాలని రుణ జారీ సంస్థలను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇటీవల హెచ్చరించింది. దీంతో బడా బ్యాంకింగేతర సంస్థలు సెక్యూర్డ్ రుణాల కస్టమర్లను ఆకర్షించడం కోసం ఫిన్‌టెక్ సంస్థలను ఆశ్రయిస్తున్నాయి. ఈ తరుణంలో ఫోన్‌పే తాజా నిర్ణయం వెలువడడం గమనార్హం. ఫోన్‌పేకు 53.5 కోట్ల మంది యూజర్లు ఉన్నారు.

## పెరిగిన మోసాలు.. ఈ బ్యాంకుల్లోనే అధికం..!



ముంబయి:

దేశంలో బ్యాంకింగ్ వ్యవస్థలో జరుగుతున్న మోసాలు అంతకంతకూ పెరుగుతున్నాయి. 2023-24 ఆర్థిక సంవత్సరంలో మొత్తం 36,075 మోసాలు నమోదయ్యాయి. 2021-22 ఆర్థిక సంవత్సరంలో 9,046, 2022-23 ఆర్థిక సంవత్సరంలో నమోదైన 13,564 మోసాలతో పోలిస్తే ఈ సంఖ్య చాలా అధికం. అయితే, ఈ మోసాల్లో పోగొట్టుకున్న సొమ్ము మాత్రం గణనీయంగా తగ్గింది. అంతకుముందు ఏడాదితో పోలిస్తే క్రితం ఏడాది రూ.26,127 కోట్ల నుంచి రూ.13,930 కోట్లకు తగ్గిందని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (%=దీ×%) గురువారం వెలువరించిన తన వార్షిక నివేదికలో వెల్లడించింది. గడిచిన మూడేళ్లలో ప్రైవేటు రంగ బ్యాంకుల్లో మోసాలు ఎక్కువగా నమోదవ్వగా.. పోగొట్టుకున్న మొత్తం విషయంలో ప్రభుత్వరంగ బ్యాంకులు ముందువరుసలో నిలిచినట్లు ఆర్‌బీఐ తన నివేదికలో తెలిపింది. డిజిటల్ పేమెంట్స్ (కార్డు పేమెంట్స్, ఇంటర్నెట్ ) మోసాలు అధిక సంఖ్యలో నమోదు కాగా.. లోన్ పోర్ట్‌ఫోలియోలో అధిక మొత్తంలో నగదు మోసగాళ్ల బారిన పడినట్లు నివేదికలో వెల్లడించింది. ఈ విషయంలోనూ ప్రభుత్వరంగ బ్యాంకులే ముందువరుసలో ఉన్నట్లు పేర్కొంది. 2021-22లో 3,596 కార్డు, ఇంటర్నెట్ మోసాలు నమోదు కాగా.. ఆ సంఖ్య 2023-24లో 29,082కు పెరిగినట్లు ఆర్‌బీఐ నివేదిక తెలిపింది. ఇందులో కొద్దిపాటి నగదు మొత్తాలు అధిక సంఖ్యలో ఉన్నట్లు ఆర్‌బీఐ తెలిపింది. ఈ తరహా మోసాల వల్ల కోల్పోయిన మొత్తం గడిచిన రెండేళ్లలో రూ.155 కోట్ల నుంచి రూ.1,457 కోట్లకు పెరిగింది. 2022-23, 23-24 ఆర్థిక సంవత్సరాల్లో నమోదైన మోసాలకు సంబంధించి మరో ఆసక్తికర అంశాన్ని ఆర్‌బీఐ బయటపెట్టింది. మోసం జరిగిన తేదీకి, గుర్తించడానికి మధ్య చాలా గ్యాప్ ఉంటోందని ఆర్‌బీఐ గుర్తించింది.

## పుణె కారు ఘటన..

### నిందితుడి రక్త నమూనాలు మార్చినట్లు ఆరోపణలు

మహారాష్ట్ర లోని పుణె లో టీనేజర్ కారు ర్యాష్ డ్రైవింగ్ ) కారణంగా ఇద్దరు టెకీలు మృతి చెందిన కేసులో పలు విషయాలు వెలుగులోకి వస్తున్నాయి.ప్రధాన నిందితుడైన మైనర్ రక్త నమూనా పరీక్ష నివేదికను వైద్యులు మార్చేసినట్లు ఇదివరకు వెల్లడైన సంగతి తెలిసిందే. దానిని తన తల్లి రక్త నమూనాతో మార్చివేసినట్లు పోలీసులు వర్గాలు వెల్లడించాయి. డాక్టర్ శ్రీహరి హల్నోర్ వాటిని తీసుకున్నట్లు తెలిపాయి.నిందితుడి రక్త నమూనాలు మార్చినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న డాక్టర్ శ్రీహరి హల్నోర్‌పై వేటుపడింది. సాసూన్ జనరల్ ఆస్పత్రి నుంచి తొలగించారు. అతడిని సర్వీసు నుంచి పూర్తిగా డిస్మిస్ చేసినట్లు డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ ఎడ్యూకేషన్ అండ్ రీసెర్చి ఆఫ్ మహారాష్ట్ర ప్రకటించింది. దీంతోపాటు ఈ కేసులో ఉన్న ఫోరెన్సిక్ విభాగం అధిపతి డాక్టర్ తావ్‌డేపైనా సస్పెన్షన్ వేటు వేసింది. హల్నోర్, తావ్‌డేతో పాటు ఒక గుమస్తాను పోలీసులు అరెస్టు చేశారు. బ్లడ్ టెస్ట్ జరిగినప్పుడు మైనర్ తల్లి ఆసుపత్రిలో ఉన్నట్లు, వైద్య సిబ్బంది అరెస్టు తర్వాత నుంచి ఆమె పరారీలో ఉన్నట్లు పోలీసు వర్గాలు వెల్లడించాయి. ప్రస్తుతం ఆమెకోసం గాలిస్తున్నారు.

## మండు వేసవిలో చల్లని కబురు

**ఒకే రోజున కేరళ, ఈశాన్య రాష్ట్రాలకు రుతుపవనాలు..**

**అరుదైన సందర్భానికి కారణమిదే..!**



మండు వేసవిలో చల్లని కబురును మోసుకొస్తూ నైరుతి రుతుపవనాలు దేశంలోకి ప్రవేశించాయి. గురువారం ఉదయం కేరళతీరాన్ని తాకినట్లు భారత వాతావరణ విభాగం అధికారికంగా వెల్లడించింది. అటు ఈశాన్య భారతం లోనూ పలు ప్రాంతాలకు ఇవి విస్తరించాయని తెలిపింది. సాధారణంగా ఈ రెండుచోట్లా వేర్వేరు రోజుల్లో రుతుపవనాలు ప్రవేశించాల్సి ఉండగా.. ఈ ఏడాది అది ఒకే సమయంలో జరిగింది. మరి ఈ అరుదైన సందర్భానికి కారణమేంటో తెలుసా? రేమాల్ తుపానేనట సాధారణంగా జూన్ 1వ తేదీన నైరుతి రుతుపవనాలు కేరళలోకి ప్రవేశిస్తాయి. ఆ తర్వాత జూన్ 5 నాటికి అరుణాచల్ ప్రదేశ్, త్రిపుర, నాగాలాండ్, మేఘాలయ, మిజోరం, మణిపుర్, అస్సాం రాష్ట్రాలకు చేరుకుంటాయి. అయితే, ఈసారి రుతుపవనాల ఆగమనం సమయంలోనే బంగాళాఖాతం లో రేమాల్ తుపాను ఏర్పడింది. ఇది రుతుపవనాల గమనాన్ని బలంగా లాగిందని, అందుకే నిర్ణీత సమయానికి ముందుగానే అవి ఈశాన్య రాష్ట్రాలకు చేరుకున్నాయని వాతావరణ శాస్త్రవేత్తలు అభిప్రాయపడుతున్నారు.

**చల్లని కబురు.. కేరళను తాకిన నైరుతి రుతుపవనాలు**

గతంలో 2017లోనూ ఇలాంటి అరుదైన సందర్భమే చోటుచేసుకుంది. అప్పుడు కూడా రుతుపవనాల ఆగమనానికి కొద్ది రోజుల ముందు బంగాళాఖాతంలో 'మోరా తుపాను' ఏర్పడింది. దీంతో ఒకే సమయంలో కేరళ, ఈశాన్య రాష్ట్రాలను 'నైరుతి' తాకింది.

రుతుపవనాల ప్రభావంతో కేరళలోని పలు జిల్లాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. అటు తమిళనాడులోని పలు ప్రాంతాల్లో చిరుజల్లులు పడుతున్నాయి. రానున్న కొద్ది రోజుల్లో ఇవి తెలుగు రాష్ట్రాలకు విస్తరించనున్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. ఈ ఏడాది లానినా అనుకూల పరిస్థితులు, భూమధ్యరేఖ వద్ద పసిఫిక్ మహాసముద్రం చల్లబడడం వంటి కారణాలతో సాధారణం కంటే ఎక్కువ వర్షం కురుస్తుందని ఐఎండీ అంచనా వేస్తోంది.

## జనంసాక్షి జాతీయం అంతర్జాతీయం

### జమ్మూకశ్మీర్‌లో ఘోర ప్రమాదం...

**బస్సు లోయలో పడి 21 మంది మృతి**

**40 మంది వరకు గాయాలు**

**జమ్మూ-పూంచ్ హైవేపై కాళీ ధర్ మందిర్ సమీపంలో లోయలో పడిన బస్సు**

**కొనసాగుతున్న సహాయక చర్యలు**

జమ్మూకశ్మీర్‌లో ఘోర ప్రమాదం జరిగింది. అఖ్నూర్ వద్ద గురువారం ఓ బస్సు లోయలో పడిపోవడంతో దాదాపు 21 మంది మృతి చెందారు. 40 మంది వరకు గాయపడ్డారు. ఈ బస్సులో ఉత్తరప్రదేశ్‌లోని హత్రాస్‌కు చెందిన ప్రయాణికులు ఉన్నారు. వారు జమ్మూ నుంచి రియాసీ జిల్లాలోని శివ్ ఖోరికి వెళుతున్నారు. జమ్మూ-పూంచ్ హైవేపై కాళీ ధర్ మందిర్ సమీపంలో బస్సు లోయలో పడింది.

క్షతగాత్రులను అఖ్నూర్‌లోని స్థానిక ఆసుపత్రికి, జమ్మూలోని ప్రభుత్వ వైద్య కళాశాలకు తరలించారు. హత్రాస్ నుంచి ప్రయాణికులను తీసుకువెళుతున్న బస్సు ప్రమాదానికి గురైందని... సహాయక చర్యలు కొనసాగుతున్నాయని అధికారులు ప్రకటించారు.

ఈ ప్రమాదంపై ప్రధాని మోదీ సంతాపం తెలిపారు. అఖ్నూర్‌లో బస్సు ప్రమాదంలో చాలామంది ప్రాణాలు కోల్పోవడం బాధ కలిగించిందన్నారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. బస్సు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలకు రూ.2 లక్షలు, క్షతగాత్రులకు రూ.50వేల చొప్పున ఎక్స్‌గ్రేసియా అందిస్తామని తెలిపారు.



## పూరీలో అపశ్రుతి..

### బాణసంచా పేలి ముగ్గురి మృతి

భువనేశ్వర్:

ఒడిశాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పూరీలో అపశ్రుతి చోటుచేసుకుంది. ప్రమాదవశాత్తూ జరిగిన బాణసంచా పేలుడులో ముగ్గురు మృతిచెందారు. మరికొంతమంది భక్తులకు గాయాలయ్యాయి.

పోలీసుల వివరాల ప్రకారం.. బుధవారం రాత్రి పూరీలోని నరేంద్ర పుష్కరిణిలో జగన్నాథుడి చందన ఉత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని వీక్షించేందుకు వందలాది మంది అక్కడికి చేరుకున్నారు. ఈ క్రమంలో కొంతమంది భక్తులు పటాసులు పేల్చారు. ఆ నిప్పురవ్వలు సమీపంలో బాణసంచా నిల్వ ఉంచిన చోట పడ్డాయి. దీంతో పెద్దఎత్తున పేలుడు సంభవించి దాదాపు 15 మంది తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తుండగా.. ముగ్గురు ప్రాణాలు విడిచారు. మృతుల్లో 15 ఏళ్ల బాలుడు కూడా ఉన్నాడు.

ప్రాణాలు కాపాడుకునేందుకు కొంతమంది పుష్కరిణిలోకి దూకినట్లు అనుమానిస్తున్నారు. గురువారం ఉదయం అండర్ వాటర్ సెర్చింగ్ కెమెరాలతో గాలింపు చేపట్టారు. క్షతగాత్రులను పోలీసులు జిల్లా ఆసుపత్రికి తరలించారు. వారిలో కొంతమంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ఈ ఘటనపై ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధితులకు మెరుగైన చికిత్స అందేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. అందుకయ్యే ఖర్చును సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి భరించనున్నట్లు ప్రకటించారు.



# కేరళ రాజకీయాల్లో మళ్లీ స్మగ్లింగ్ కలకలం..

## అరకేజీ బంగారంతో చిక్కిన శశిథరూర్ పీఏ



కేరళ రాజకీయాల్లో మరోసారి బంగారం స్మగ్లింగ్ ప్రకంపనలు సృష్టిస్తోంది. గతంలో రాష్ట్ర ముఖ్యమంత్రిపైనే ఈ ఆరోపణలు వచ్చిన సంగతి తెలిసిందే.తాజాగా కాంగ్రెస్ సీనియర్ ఎంపీ శశిథరూర్ సహాయకుడు బంగారాన్ని అక్రమంగా తరలిస్తూ కస్టమ్స్ అధికారులకు చిక్కడం కలకలం రేపుతోంది.దిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం లో బుధవారం ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా కన్పించడంతో కస్టమ్స్ అధికారులు వారిని కస్టడీలోకి తీసుకున్నారు. తనిఖీలు చేయగా వారి వద్ద 500 గ్రాములకు పైగా బరువున్న మందపాటి బంగారపు గొలుసును గుర్తించారు. దాని విలువ దాదాపు రూ.35లక్షలు ఉంటుందని తెలిపారు. దీనికి సరైన పత్రాలు చూపించనందున అధికారులు వారిని అరెస్టు చేశారు. నిందితుల్లో ఒకరు ఎంపీ శశిథరూర్ సహాయకుడు శివ కుమార్ ప్రసాద్ అని అధికారులు తెలిపారు. అతడి వద్ద ఏరోడ్రోమ్ ఎంట్రీ పర్మిట్ ఉందని పేర్కొన్నారు. అది ఎంపీ ప్రోటోకాల్ బృందంలో భాగంగా తీసుకున్నాడా? అనే కోణంలో పరిశీలిస్తున్నామని వెల్లడించారు.

**థరూర్ ఏమన్నారంటే..?**

తాజా పరిణామాలపై శశిథరూర్ 'ఎక్స్' వేదికగా స్పందించారు. "ఎన్నికల ప్రచారం నిమిత్తం ధర్మశాలలో ఉండగా ఈ విషయం తెలిసి షాకయ్యా. అతడు గతంలో నా దగ్గర పనిచేశాడు. ఉద్యోగం నుంచి రిటైర్మెంట్ తీసుకున్న ఆ 72 ఏళ్ల వ్యక్తి తరచూ డయాలసిస్ చేయించుకోవాల్సిన పరిస్థితుల్లో ఉన్నాడు. అందుకే మానవతా దృక్పథంతో పార్ట్ టైం కింద మళ్లీ విధుల్లోకి తీసుకున్నా. ఎయిర్‌పోర్టు ఫెసిలిటేషన్ విషయంలో నాకు అసిస్టెంట్‌గా సేవలు అందిస్తున్నాడు. అయితే ఇలాంటి తప్పులను క్షమించను. ఈ కేసు దర్యాప్తు కోసం అధికారులకు అన్ని విధాలా సహకరిస్తాను. చట్టం తన పని తాను చేసుకుపోతుంది" అని థరూర్ రాసుకొచ్చారు. ఈ వ్యవహారం కేరళ రాజకీయాల్లో దుమారం రేపింది. తాజా ఎన్నికల్లో తిరువనంతపురం నుంచి థరూర్‌పై పోటీ చేసిన కేంద్రమంత్రి రాజీవ్ చంద్రశేఖర్ దీనిపై స్పందిస్తూ వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు. "అంతకుముందు సీఎం సెక్రటరీ బంగారం స్మగ్లింగ్‌లో చిక్కారు. ఇప్పుడు కాంగ్రెస్ ఎంపీ సహాయకుడు/పీఏను అరెస్టు చేశారు. ఇండియా కూటమిలోని మిత్రపక్షాలైన సీపీఎం, కాంగ్రెస్.. పసిడి అక్రమ రవాణాలోనూ భాగస్వాములయ్యాయి" అని దుయ్యబట్టారు. 2020లో దుబాయ్ నుంచి తిరువనంతపురం వచ్చిన యూఏఈ దౌత్యకార్యాలయ సిబ్బంది బ్యాగుల్లో 30 కిలోల బంగారం బయటపడిన సంగతి తెలిసిందే. ఆ బ్యాగును కేరళ సీఎం పనరయి విజయన్ స్వయంగా నిర్వహించే ఐటీశాఖలో ఓ ప్రాజెక్టులో బిజినెస్ డెవలప్‌మెంట్ ఆఫీసర్‌గా పనిచేసిన స్వప్నా సురేశ్ తెప్పించినట్లు తేలింది. అయితే, ఈ స్మగ్లింగ్ వెనుక సీఎం, ఆయన కుటుంబసభ్యులకూ భాగం ఉందంటూ ఆమె చేసిన ఆరోపణలు అప్పట్లో రాష్ట్ర రాజకీయాలను కుదిపేశాయి.

జనంసాక్షి
www.janamsakshi.org
శుక్రవారం
31 మే 2024
తెలంగాణ



# ధరణి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తాం..!

## మంథని రెవెన్యూ డివిజినల్ అధికారి వి.హనుమ నాయక్

**మంథని, (జనంసాక్షి) :**
ధరణి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తామని మంథని రెవెన్యూ డివిజినల్ అధికారి వి.హనుమ నాయక్ అన్నారు. గురువారం పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ తహశీల్దార్ వారి కార్యాలయములో ఆకస్మిక తనిఖీ నిర్వహించి ధరణి పై సమీక్ష నిర్వహించినారు. కమాన్ పూర్ మండలంలో 36 దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించినారు. తెలంగాణ ప్రభుత్వం ధరణి నందు చేసిన మార్పులలో భాగంగా ఆర్డిఓకి అనుసందానం చేసిన వివిధ మాడ్యుల్ ల దరఖాస్తులను పరిశీలించినారు. కుల,నివాస, ఆదాయ దృవీకరణ పత్రాలు ఎప్పటికప్పుడు జారీ చేయాలనీ, అక్రమ మైనింగ్ పై నిఘా పెట్టాలని సూచించినారు. తహశీల్దార్ ఆరిఫోద్దీన్, నాయబ్ తహశీల్దార్ సుదాటి కోటేశ్వర్ రావు, సీనియర్ సహాయకులు గిర్దావర్లు సందాని,రవీందర్, జూనియర్ సహాయకులు మల్కా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదాలకు నిలయంగా మారిన సెంటర్ లైటింగ్ నిర్మాణం



- పనుల నిర్మాణం పూర్తి కాకపోవడంతో వరుసగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాలు
- బిల్లుల జాప్యంతోనే పనులు ఆపేశామంటున్న కాంట్రాక్టర్లు
- చోద్యం చూస్తున్న అధికారులు, ప్రజా ప్రతినిధులు

**చొప్పదండి ,మే 30 (జనం సాక్షి):**
ప్రమాదాలకు నిలయంగా చొప్పదండి సెంట్రల్ లైటింగ్ డివైడర్ మారింది. చొప్పదండి మేజర్ గ్రామపంచాయతీ నీ పట్టణీకరణలో భాగంగా మున్సిపల్ గా అప్డేట్ చేసిన తర్వాత సుందరీకరణలో భాగంగా గత రెండేళ్ల క్రితం చొప్పదండిలో సెంట్రల్ లైటింగ్ నిర్మాణం కొరకు అప్పటి ప్రభుత్వం 33 కోట్ల నిధులు మంజూరు చేయగా చొప్పదండి పట్టణంలోని గుమ్లాపూర్ ఎక్స్ రోడ్ నుండి మర్లవాడ వరకు పనులు ప్రారంభించారు. పనులు ప్రారంభమైన కొద్ది రోజులు సక్రమంగా సాగాయి. ఎమ్మెల్యే ఎలక్షన్ల అనంతరం పనులు ఎక్కడివక్కడ ఆగిపోవడంతో సెంట్రల్ లైటింగ్ నిర్మాణ పనులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే విధంగా మారి పోయింది. సెంట్రల్ లైటింగ్ నిర్మాణం పనుల్లో భాగంగా చేపట్టిన రోడ్డు వెడల్పులో రోడ్డు పక్కన సెట్ బ్యాక్ 50 ఫీట్ల లోపు ఉన్న కొన్ని ఇల్లు కూల్చి వేసి డ్రైనేజ్ నిర్మాణం పనులు చేపట్టారు. డ్రైనేజీ నిర్మాణ పనులు పూర్తయిన వెంటనే రోడ్డు నిర్మాణ పనులు, కరెంటు పోల్ నిర్మాణ పనులు, ఫుట్పాత్



పనులు చేపట్టకుండా కాంట్రాక్టర్లు డివైడర్ పనులు పూర్తి చేయడంతో రోడ్డు ఇరుగుగా మారిపోయింది. రోడ్డుకు ఇరువైపులా వెళ్లే వాహనాలు ఇరుకు రోడ్డుగా ఉండడంతో వాహనదారులు చాలా ఇబ్బంది పడుతున్నారు. డ్రైనేజ్ పనులలో భాగంగా తీసిన మట్టి ,తొలగించిన చెట్లపొదలు రోడ్డుపై అలాగే ఉండడంతో రోడ్డు ఇరుకుగా మారి పలు ప్రమాదాలకు దారితీస్తుంది. గుమ్లాపూర్ ఎక్స్ రోడ్ వద్ద మర్లవాడ వద్ద డివైడర్ ప్రారంభం ఉండడంతో అక్కడ ఎలాంటి సూచికలు లేకపోవడంతో వాహనదారులు నేరుగా వచ్చి డివైడర్ కు ఢీకొని ప్రమాదాలు చోటుచేసు కుంటున్నాయి. డివైడర్ నిర్మాణం చేసిన ఐదు నెలల్లోనే ఐదారు ప్రమాదాలు చోటు చేసుకోవడం గమనార్హం. అలాగే పాదచారులు రోడ్డు దాటేందుకు ,వాహనాలు వెళ్లేందుకు ఏర్పాటుచేసిన సర్కిల్ వద్ద ఎలాంటి ప్రమాద సూచికలు పెట్టకపోవడంతో రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. సెంట్రల్ లైటింగ్ నిర్మాణ పనులు అసంపూర్తిగా కావడంతో వాహనదారులు, ప్రయాణికులు, ప్రజలు ఇన్ని ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజా ప్రతినిధులు, అధికారులు చోద్యం చూస్తూ ఉంటున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పనుల నిర్మాణంపై కాంట్రాక్టర్ సంప్రదిస్తే సెంట్రల్ లైటింగ్ నిర్మాణ పనులకు చాలా డబ్బులు పెట్టుబడులు పెట్టామని మాకు డబ్బులు వస్తే పనులు ప్రారంభిస్తామని కాంట్రాక్టర్ అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారు లు స్పందించి సెంట్రల్ లైటింగ్ నిర్మాణం పనులు పూర్తి చేసి ప్రజల ప్రాణాలను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

# వొడితల ప్రణవ్ నాయకత్వంలోనే పని చేయాలి

- పార్టీ కోసం కష్టపడి పని చేస్తే పదవులు వస్తాయి
- పాత, కొత్త నాయకులందరూ ఇంచార్జీలను గౌరవించాలి
- ప్రణవ్ కు వ్యతి రేకంగా ఆరోపణలు చేస్తే క్షమించేది లేదు
- కాంగ్రెస్ సీనియర్ నాయకులు మ్యాకల తిరుపతి, కొలిపాక శంకర్

**హుజూరాబాద్, మే 30 ( జనం సాక్షి) :**
హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గానికి ఇంచార్జీగా వ్యవహరిస్తున్న వొడితల ప్రణవ్ నాయకత్వంలోనే నాయకులు, కార్యకర్తలు పని చేయాలని, క్రమశిక్షణతో పార్టీ కోసం కష్టపడితే పదవులు అవే వస్తాయని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మ్యాకల తిరుపతి, కొలిపాక శంకర్ లు అన్నారు. గురువారం తిరుపతి, శంకర్ లు మాట్లాడుతూ...హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ కు నాయకత్వ సమస్యతో తల్లడిల్లి పోతున్న తరుణంలో ఎడారిలో గుక్కెడి నీళ్లు లభించిన విధంగా వొడితల ప్రణవ్ ఆపత్కాలంలో నియోజకవర్గ పార్టీ బాధ్యతలు స్వీకరించడం ఆయనకు కత్తి మీద సాము లాంటిదేనన్నారు. ప్రణవ్ బాధ్యతలు స్వీకరించడానికి ముందు జరిగిన ఎన్నికలలో హుజురాబాద్ నుండి పోటీ చేసిన కాంగ్రెస్ అభ్యర్థికి కేవలం మూడంటే మూడు వేల ఓట్లు మాత్రమే లభించడం నాడు సిగ్గుచేటుగా అనిపించిందని... ఆ ఎన్నికల్లో ఎదురైన పరాభవం బయటకు చెప్పుకోలేక చాలా మంది కార్యకర్తలు మనోవేదనను అనుభవించారని గుర్తు చేశారు. అలాంటి సమయంలో వొడితల ప్రణవ్ నాయకత్వంలో ఇక్కడి కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవంగా తీసుకువచ్చి మొన్నటి శాసన సభ ఎన్నికల్లో ప్రత్యర్థులను ముచ్చెమటలు పట్టిస్తూ రికార్డు స్థాయిలో 56 వేల ఓట్ల మైలురాయిని చేరుకున్న ఘనత ప్రణవ్ బాబుకే దక్కిందన్నారు. కాంగ్రెస్ పార్టీలో బలం పెంచుతూ



ప్రజల కష్టాల్లో ముందుంటూ అభివృద్ధి పథంలో ముందుకు దూసుకెళ్తున్న తరుణంలో జమ్మికుంట మాజీ మార్కెట్ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి లాంటి చీడపురుగులు పార్టీలో తయారవుతుండడం దురదృష్టకరమని, అతడిని శాశ్వతంగా పార్టీ నుండి బహిష్కరించాలని అన్నారు. ఇక ముందు పార్టీలో ఉంటూ సమ్మిరెడ్డి లాగా వ్యవహరించిన నేతలకు ఇదే శాస్తి జరుగుతుందన్న హెచ్చరికలను పార్టీ హైకమాండ్ జారీ చేయాలని కోరారు. ఎంతో మందికి కాంగ్రెస్ లో సముచిత స్థానం కల్పించి తగిన గౌరవం ఇస్తున్నప్పటికీ ప్రత్యర్థుల ప్రలోభాలకు బానిసలా తయారై నీడనిచ్చిన ప్రణవ్ కు వ్యతి రేకంగా ఆరోపణలు చేస్తే సహించేది ఉండదని హెచ్చరించారు. ప్రణవ్ నాయకత్వంలో పనిచేయాలని తపనపడే వారికే పార్టీలో సముచిత స్థానం ఉంటుందని, అలాంటి వారికే పార్టీ పరమైన పదవులు లభించే అవకాశం ఉంటుందని అన్నారు. పాత, కొత్త నాయకులందరూ జిల్లా, నియోజకవర్గ ఇంచార్జీలను గౌరవించాలని, ఎలాంటి పదవులు తెచ్చుకున్న ఇంచార్జీల ఆదేశాలతో పని చేయాలని మ్యాకల తిరుపతి, కొలిపాక శంకర్ లు అన్నారు.

# ఆవిర్భావ వేడుకలను అంగరంగవైభవంగా నిర్వహిస్తాం

## బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవి.రామకృష్ణ రావు..

## కరీంనగర్ లోని బోయినపల్లి వినోద్ కుమార్ క్యాంపు కార్యాలయంలో ఆవిర్భావ వేడుకలపై సమావేశం.



**కరీంనగర్ బ్యూరో మే 30 (జనంసాక్షి) :**
పదేళ్ల తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఆవిర్భావ వేడుకలను మూడు రోజుల పాటు బీఆర్ఎల్ పార్టీ ఆధ్వర్యంలో అంగరంగవైభవంగా నిర్వహిస్తామని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవి.రామకృష్ణ రావు అన్నారు. కరీంనగర్ లోని భగత్ నగర్ లో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్, మేయర్ సునీల్ రావు, మాజీ ఎమ్మెల్యేలు ఒడితల సతీష్ కుమార్, సుంకె రవిశంకర్, మాజీ మేయర్ రవిందర్ సింగ్, జడ్పీ చైర్పర్సన్ విజయ, రాజన్న సిరిసిల్ల జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు చల్ల హరిశంకర్, మాజీ గ్రంథాలయ చైర్మన్లు ఏనుగు రవిందర్ రెడ్డి, పొన్నం అనీల్, మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ , వీర్ల వేంకటేశ్వర్ రావు, బీఆర్ఎస్వీ జిల్లా కో ఆర్డినేటర్ మధుసూదన్ రెడ్డి, జక్కుల నాగరాజు లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జీవి.రామకృష్ణ రావు మాట్లాడుతూ... కరీంనగర్ జిల్లా నుంచి వెయ్యి మంది బీఆర్ఎస్ ముఖ్య నాయకులతో హైదరాబాద్ కు జూన్ 1న సాయంత్రం 5.30 గంటలకు గన్ పార్క్ వద్దకు వెళ్లి అక్కడి నుంచి సెక్రటేరియట్ ఎదురుగా ఉన్న అమరవీరుల స్తూపం వరకు ర్యాలీగా వెళ్లనున్నట్లు పేర్కొన్నారు. జూన్ 2న హైదరాబాద్ తెలంగాణ భవన్ లో బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జాతీయ జెండాతో పాటు గులాబీ జెండాను ఎగురవేసే కార్యక్రమంలో పాల్గొననున్నట్లు పేర్కొన్నారు. జూన్ 3న కరీంనగర్ తీగలగుట్టపల్లిలోని కేసీఆర్ భవన్ ఆవరణలో జాతీయ జెండాతో పాటు బీఆర్ఎస్ పార్టీ జెండాను ఎగురవేయడం జరుగుతుందని అనంతరం వివిధ సేవా కార్యక్రమాలలో పాల్గొనడం జరుగుతుందని పేర్కొన్నారు.పద్నాలుగేళ్లు కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో పదేళ్ల పాటు తెలంగాణ ఉద్యమ నేత కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపారని పేర్కొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి..

## త్వరలో టీ డబ్ల్యూ జెఎఫ్ ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ ప్రారంభం.. - టిడబ్ల్యుజేఎఫ్ జిల్లా అధ్యక్షులు కె.తిరుపతి రెడ్డి..



**కరీంనగర్ బ్యూరో, మే 30 (జనంసాక్షి) :**
నగరంలోని టి డబ్ల్యూ జెఎఫ్ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ కరీంనగర్ నియోజకవర్గ కమిటీ అధ్యక్షులు జయందర్ అధ్యక్షతన శుక్రవారం పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా జిల్లా అధ్యక్షులు తిరుపతిరెడ్డి, నల్లగొండ సత్తయ్య లు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు తిరుపతి రెడ్డి మాట్లాడుతూ... టీ డబ్ల్యూ జెఎఫ్ ఆధ్వర్యంలో నగరంలో నూతనంగా ప్రెస్ క్లబ్ ను జూన్ మొదటి వారంలో ప్రారంభిస్తున్నామని తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం టి డబ్ల్యూ జెఎఫ్ కృషి చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల ముఖ్య డిమాండ్ అయిన నివేషణ స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైల్వే పాసులను పునరుద్దించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఫోర్త్ స్టేట్ అని చెప్పుకునే జర్నలిస్టులకే రక్షణ లేకుండా పోతుందని ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేసే కలం కార్మికులకు గుర్తింపు లేకుండా పోతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించని యెడల రాబోవు కాలంలో మరిన్ని ఉద్యమాలు చేపడుతామన్నారు. ఈ సమావేశంలో సతీష్ , సాగర్, కనుకయ్య, ఎన్.సతీష్ , రమేష్ , శంకర్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# కార్మికుల హక్కుల కోసం పోరాడే సంఘం సిఐటియు..

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి మే 30 (జనంసాక్షి):** సిఐటియూ 54 వ ఆవిర్బవ దినోత్సవము సందర్భంగా గురువారం సిఐటియు వేములవాడ కమిటీ ఆధ్వర్యం లో మున్సిపల్ కార్యాలయం ముందు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పందుల మల్లేశం జెండా ఎగుర వేసి సిఐటియు ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిఐటియు యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుర్రం అశోక్ మాట్లాడుతూ 1970 సంవత్సరంలో ఐక్యత,పోరాటం అనే నినాదం తో దోపిడీ లేని సమాజం నిర్మించడమే లక్ష్యంగా సిఐటియు ఆవిర్భవించడం జరిగిందన్నారు.గత 54 సంవత్సరాలు గా సిఐటియు ఆధ్వర్యంలో సంఘటిత , అసంఘటిత కార్మికుల సమస్యలపై ప్రైవేటు, పబ్లిక్ సెక్టార్ కార్మికుల, ఉద్యోగుల చట్టాలు హక్కుల సాధన కోసం అనేక పోరాటాలు చేపట్టి విజయం సాధించడం జరిగిందన్నారు. ప్రభుత్వాలు విద్యా ,వైద్యం ప్రయివేట్ చేయటం వలన కార్మిక వర్గం ఆర్థికం గా ఇబ్బందులు పడుతున్నారన్నారు. కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న చట్టాలను కార్పరెట్ శక్తుల కొరకు ఆ చట్టాలను నిర్వీర్యం చేసిందన్నారు. ప్రభుత్వరంగ సంస్థలను కేంద్ర ప్రభుత్వం ప్రయివేట్ చేయటం వలన నిరుద్యోగు లకు ఉద్యోగాలు లేవని, ఫలితంగా రిజర్వేషన్ విధానాన్ని ప్రభుత్వము దెబ్బ తీస్తుందన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతన చట్టాన్ని సవరించటంలో ప్రభుత్వాలు విఫలం చెందాయన్నారు. రాబోయే రోజుల్లో కార్మిక వర్గ సమస్యల పరిష్కారం కోసం,కార్మిక చట్టాల హక్కుల పరిరక్షణ కోసం సిఐటియు ఆధ్వర్యంలో చేపట్టబోయే ఐక్య పోరాటాలలో కార్మిక వర్గ ప్రజలందరూ ఐక్యంగా ముందుకు కదలాలని అయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండి సినారుద్దీన్ ,రేగుల శ్రీధర్, ఉప్పర శంకర్, గాజుల వజ్రమ్మ, 30 మంది కార్మికులు పాల్గొన్నారు.

# గ్రూప్ -1 పరీక్ష పకడ్బందీగా నిర్వహించాలి

## కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా



**జగిత్యాల్ బ్యూరో , మే 30,(జనంసాక్షి):**
తెలంగాణ ప్రభుత్వ పబ్లిక్ సర్వీస్ కమీషన్ గ్రూప్ - 1 పరీక్ష ప్రతిష్టాత్మకంగా, పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు. గురువారం రోజున ఐ డి ఓ సి కాన్ఫరెన్స్ హాలులో కోర్ గ్రూప్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రూప్ 1 పరీక్షను టి జి పి ఎస్ సి నిబంధనల ప్రకారం నిర్వహించాలని అన్నారు. పరీక్ష నిర్వహకు 22 మంది చీఫ్ సూపర్ ఇంటెండెంట్ లు, 22 మంది పరిశీలకులు, 22 మంది డిపార్టుమెంటల్ అధికారులను, నలుగురు రూట్ అధికారులు, నలుగురు సహాయ రూట్ అధికారులు, నలుగురు ఫ్లైయింగ్ స్క్వాడ్ లు, 157 మంది ఐడెంటిఫికేషన్ అధికారులను నియమించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 22 పరీక్ష కేంద్రాల్లో జగిత్యాల లో 18, జె ఎన్ టీ యు లో ఒకటి, కోరుట్లలో 3 కేంద్రాలు ఏర్పాటుచేయడం జరిగిందని తెలిపారు. ఈ గ్రూప్ 1 పరీక్షకు 7692 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకానున్నారని తెలిపారు. ఈ పరీక్షకు నోడల్ అధికారిగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దివాకర ను నియమించినట్లు తెలిపారు. జూన్ 9 న జరిగే పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు ఉదయం 9 గంటల నుండి పరీక్ష కేంద్రాలకు నిషిత పరిశీలన చేసి పంపించడం జరుగుతుందని, ఉదయం 9-30 నీ. లకు బయో మెట్రిక్ అటెండెన్స్ తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్తులేవరు అనుమతి లేని వస్తువులు పరీక్ష హాల్ లోకి తీసుక వెళ్లరాదని తెలిపారు. ప్రతీ పరీక్ష కేంద్రం లో కనీసం మూడు సి.సి. కెమెరాలు అమర్చడం, అవసరమైన పక్షంలో అదనంగా ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఆయా పరీక్ష కేంద్రాల్లో ఏర్పాట్లను సంబంధిత తహశీల్దార్లు పరిశీలించాలని పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాలకు గ్రామీణ ప్రాంతం నుండి వచ్చే రూట్లలో సమయానికి ముందే ఆర్.టి.సి. బస్సులను ఏర్పాటు చేయాలని ఆర్.టి.సి. డిపో మేనేజర్ ను ఆదేశించారు. పరీక్ష నిర్వహించి సమయంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతీ కేంద్రంలో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి ను ఆదేశించారు. పరీక్ష కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాటు, కాన్ఫిడెంటల్ మేటరియల్ ను సురక్షింతంగా ఉంచాలని పోలీసు అధికారులను కోరారు. రూట్ అధికారులు ముందే ఆయా రూట్లలో పర్యటించాలని సూచించారు. అభ్యర్థులను ఎలాంటి ఎలక్రానిక్ పరికరాలను పరీక్ష కేంద్రంలోకి అనుమతించ బోమని తెలిపారు. పరీక్ష సమయం నకు ముందే అభ్యర్థులు వారి కేంద్రానికి ఉదయం 9 గంటలకే చేరుకోవాలని తెలిపారు. జూన్ 3 నుండి 11 వరకు జరిగే పదవ తరగతి అడ్వాన్స్డ్ సపాలమెంటరీ పరీక్షను కూడా పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. జిల్లాలో సుమారు 700 మంది విద్యార్థులు మూడు పరీక్ష కేంద్రాల్లో పరీక్ష రాయనున్నారని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దివాకర, రీజనల్ కో ఆర్డినేటర్ వేణుగోపాల్, ఆర్డీఓ లు పి.మధుసూదన్, ఆనంద్ కుమార్, డీఎస్పీ రవీందర్, డి ఎం హెచ్ ఓ శ్రీదర్, ఆర్టీసీ డిపో మేనేజర్ సునీత, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు

## పలు సేవా కార్యక్రమాలు నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు

**కరీంనగర్ బ్యూరో, మే 30 (జనం సాక్షి) :**
రాష్ట్ర ఐటి పరిశ్రమలు , శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలను కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా కరీంనగర్ పట్టణం లో జరుపుకున్నారు. నగరంలోని ఇందిరా చౌక్ వద్ద సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్ర మంత్రిగా ఎంతో మంది అభిమానులను సంపాదించుకున్న శ్రీధర్ బాబు ప్రస్తుతం రాష్ట్ర మంత్రిగా వారి పదవికి వన్నె తెచ్చే విధంగా కృషి చేస్తున్నారని భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. కీర్తి కుమార్, కొట్టే ప్రభాకర్ ఆధ్వర్యంలో ఖారా?న గడ్డ వృద్ధాశ్రమంలో బ్రెడ్, పండ్లు పంపిణీ చేశారు. అబ్దుల్ రెహమాన్, లయక్ ఖాద్రీ, మతీన్ ఆధ్వర్యంలో ఖరీముల్లాషా దర్గాలో ఛాదర్ , ప్రార్థనలు జరిపించారు. పోతారపు సురేందర్ ఆధ్వర్యంలో మాతాశిశు ఆసుపత్రిలో అల్పాహారం , టవర్ సర్కిల్ వద్ద సల్ల ప్యాకెట్ల పంపిణీ కార్యక్రమం జరిపారు. మారంపల్లి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో శాతవాహన యునివర్సిటీ వద్ద కేక్ కట్ చేశారు. నాఖా చౌరస్తా వద్ద ఖంరొద్దిన్, బషీర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమాలలో మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్, ఎండి తాజ్, శ్రవణ్ నాయక్, ఆకారపు భాస్కర్ రెడ్డి, ఎండి చాంద్, సమద్ నవాబ్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, జీడి రమేష్, కర్ర రాజశేఖర్, బత్తినీ చంద్రయ్య, దీకొండ శేఖర్, షబానా మహమ్మద్, ముల్కల కవిత, జ్యోతి రెడ్డి, తిరుమల, హసీనా, మెతుకు కాంతయ్య, కుర్ర పోచయ్య, శేహెన్ష, నిహాల్ అహ్మద్, ఇమ్రాన్, అష్రఫ్, రాజ్ కుమార్, మంద మహేష్, యోన, హనీఫ్, అజయ్, మిరాజ్, పెద్దిగారి తిరుపతి, మామిడి సత్యనారాయణ రెడ్డి, సతీష్ రావు, భరత్ తదితరులు పాల్గొన్నారు.



# కూచిరాజ్ పల్లి బ్రిడ్జి పనులు త్వరగా ప్రారంభించాలి




**మంథని, (జనంసాక్షి) :**
పెద్దపల్లి జిల్లా మంథని మున్సిపాలిటీ పరిధిలోని బోయిన్ పేట నుండి కూచిరాజుపల్లి వెళ్లేందుకు బొక్కల వాగుపై నిర్మించనున్న బ్రిడ్జి పనులను త్వరగా ప్రారంభించాలని బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షుడు బత్తుల సత్యనారాయణ, మున్సిపల్ కౌన్సిలర్ కాయితి సమ్మయ్య కోరారు. గురువారం మంథని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో ఆరు కోట్లతో నిధులు మంజూరు చేసి శంకుస్థాపన కూడా చేయడం జరిగిందని వారు పేర్కొన్నారు శంకుస్థాపన చేసి ఆరు నెలలు గడుస్తున్నా పనులు ఇంకా ప్రారంభించడం లేదని మంథని ఎమ్మెల్యే రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు బ్రిడ్జి నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించేందుకు అధికారులను ఆదేశించాలని వారు కోరారు. ఈ విలేకరుల సమావేశంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరేపల్లి కుమార్ బి ఆర్ ఎస్ నాయకులు మాచిడి రాజు గౌడ్, పుప్పాల తిరుపతి మాచిడి సత్యనారాయణ గౌడ్ గొబ్బూరి వంశీ పర్శవేన పెద్ద శంకర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.



# ఖమ్మం జిల్లాలో ఫోన్ ట్యాపింగ్ ప్రకంపనలు..!!

## ఎవరెవరి ఫోన్లు ట్యాప్ అయ్యాయో.. విస్తృత చర్చ

- ద్వితీయ శ్రేణి నాయకత్వం వరకు బాధితులే..?
- బాధితుల్లో నరేందర్, ముస్తఫా, విక్రమ్ ఉంటారని ప్రచారం
- నిజాలు నిగ్గు తేల్చాలని డిమాండ్

ఖమ్మం జిల్లా ప్రతినిధి (జనంసాక్షి)

రాష్ట్రంలో హాట్‌టాపిక్‌గా మారిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం ఖమ్మం జిల్లాలో విస్తృత చర్చకు దారితీస్తోంది. హైదరాబాద్ కేంద్రంగా జరుగుతున్న విచారణ ఖమ్మంలో ప్రకంపనలు సృష్టిస్తోంది. ఖమ్మం జిల్లావ్యాప్తంగా ఎంతమంది బాధితులు ఉన్నారో అని ప్రజలు అనుమానిస్తున్నారు. ట్యాపింగ్ వ్యవహారంలో కచ్చితంగా ఖమ్మం జిల్లా ప్రజాప్రతినిధుల పాత్ర కూడా ఉండే ఉంటుందని ప్రచారం జరుగుతుంది. అదే నిజమైతే జిల్లా వాస్తవ్యులై ఉండి రాష్ట్రస్థాయి నాయకత్వం వరకు వివిధ పదవుల్లో ఉన్న ప్రతిపక్ష నాయకులతోపాటు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడుతూ కంటిమీద కునుకు లేకుండా చేసిన ద్వితీయ శ్రేణి ప్రతిపక్ష పార్టీల నాయకులు సైతం బాధితులుగా మారే ఉంటారనేది విస్మరించలేని నిజం. అది నిజమైతే ప్రస్తుతం ఆ బాధితులు ఎవరెవరనే చర్చ జిల్లావ్యాప్తంగా పెద్ద దుమారాన్ని రేపుతోంది.

### ఖమ్మంలో ఆ ముగ్గురూ బాధితులేనా..?

ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం లో జిల్లాతో పాటు, ఖమ్మం నియోజకవర్గంలోను మూలాలు ఉండే ఉంటాయని ప్రతి ఒక్కరూ అనుమానిస్తున్నారు. ముఖ్యంగా ఖమ్మం నగరంలో నాడు ప్రతిపక్ష పార్టీలకు చెందిన ఆ ముగ్గురు నాయకులు ఈ ట్యాపింగ్ కు బలై ఉంటారని తెలుస్తోంది. ఈ ముగ్గురు నాడు అధికార పార్టీపై నిర్విరామ పోరాటం కొనసాగించారు. ముఖ్యంగా మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ వ్యవహార శైలికి వ్యతిరేకంగా ఆందోళన బాట పట్టారు. రాష్ట్ర ప్రభుత్వం చేసిన ప్రతి తప్పును ఎండగడుతూ ప్రజల్లోకి వెళ్లారు. వీరిపై నాటి అధికార పార్టీ నాయకులు లెక్కకు మించి కేసులు బనాయించారు. ప్రతిరోజు దినదిన గండంగా రోజులు వెళ్ళదీశారు. ఖమ్మంలో ఎలాంటి రాజకీయ కార్యక్రమం చేయాలన్న వీరు పోలీస్ పర్మిషన్ తప్పనిసరిగా తీసుకోవాల్సి వచ్చేది. వారి రాజకీయ జీవితంలో ఎన్నడూ ఎదుర్కోనంత నిర్బంధాన్ని వీరు ఎదుర్కొన్నారు. వారిలో ప్రముఖంగా వినిపించే పేర్లలో జిల్లా కాంగ్రెస్ నాయకులు మిక్కిలినేని నరేందర్, మహమ్మద్ ముస్తఫా, సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు వై. విక్రమ్ ముందు వరుసలో ఉంటారు. వీరితోపాటు అధికార పార్టీకి కంటిమీద కునుకు లేకుండా చేసిన ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా రిపోర్టర్ సైతం ఈ ఫోన్ ట్యాపింగ్ బాధితుడైనని తెలుస్తోంది. వీరి ప్రతి కదలికను నాటి అధికార పార్టీ నాయకులు పోలీసుల ద్వారా గమనించారు అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. వీరితో ఎవరైనా ఫోన్లో మాట్లాడాలి అంటే భయపడే భయానక పరిస్థితిని నాడు కల్పించారు. కొందరైతే కేవలం వాట్సప్ కాల్ మాత్రమే మాట్లాడారు. దీన్నిబట్టి అర్థం చేసుకోవచ్చు నాడు వీరిపై ఎంతటి నిఘా పెట్టారనేది.

### నిజాలు నిగ్గు తేల్చాల్సిందే..

బిఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలో జరిగిన పోలీసు నిర్బంధకాండను నేడు జరుగుతున్న ఫోన్ ట్యాపింగ్ విచారణను పోల్చి చూస్తే అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఈ ద్వితీయ శ్రేణి నాయకుల ఫోన్లను ట్యాప్ చేసి వారి కదలికలను పసిగట్టి వేధించారు అనే ప్రచారం నేడు ఖమ్మంలో జోరుగా సాగుతుంది. వీరు నాటి అధికార పార్టీ పాలనలో కొన్ని సందర్భాల్లో రాత్రిపూట ఇళ్లలో గడపకుండా బయట ఎక్కడో తలదాచుకోవాల్సిన పరిస్థితులు ఉత్పన్నమయ్యాయి. వీటన్నిటికీ ముఖ్య కారణం ఈ ట్యాపింగ్ వ్యవహారమేనని పలువురు విశ్లేషిస్తున్నారు. ట్యాపింగ్ వ్యవహారంపై లోతైన విచారణ జరిపితే మరిన్ని విస్తు పోయే విషయాలు బయటకు వచ్చే అవకాశం ఉంది. దీనిపై నేటి ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపి నాటి ఆ భయానక పరిస్థితులకు కారణమైన వారిని శిక్షించాలని, వారిపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.





# మరో ఉపద్రవం

- చైనాలో మరో కొత్త వైరస్..
- సోకితే 3 రోజుల్లోనే మరణం
- హెబీ మెడికల్ యూనివర్శిటీ శాస్త్రవేత్తలు వెల్లడి

**న్యూఢిల్లీ, మే 30 (జనంసాక్షి) :** కాని చైనా మాత్రం ఎలాంటి స్పందన ఇవ్వలేదు. పైగా ఈ విషయంపై ఖండించింది కూడా.. ఇప్పుడిప్పుడే ఈ మహమ్మారి నుంచి బయటపడుతుండగా తాజాగా మరో భయంకరమైన విషయం ప్రజల్లో ఒణుకుపుట్టిస్తోంది. ఇప్పుడు మరోసారి చైనా కొత్త వైరస్‌ను సృష్టించినట్లు తెలుస్తోంది. అవును.. ప్రపంచాన్ని నాశనం చేసిన కరోనా వైరస్‌కు పుట్టినిల్లు అని చెప్పుకునే చైనాలో మరో వైరస్ గురించి చర్చ మొదలైంది. తాజాగా చైనాలోని హెబీ మెడికల్ యూనివర్శిటీ శాస్త్రవేత్తలు కేవలం మూడు రోజుల్లోనే ఒక వ్యక్తిని చంపగల కొత్త వైరస్‌ను సిద్ధం చేశారు. 'సైన్స్ డైరెక్ట్' మ్యాగజైన్‌లో ప్రచురించిన ఈ పరిశోధనలో ఈ విషయం వెల్లడైంది. ఎబోలా వైరస్‌ను అనుకరించేందుకు శాస్త్రవేత్తలు సింథటిక్ వైరస్‌ను ఉపయోగించినట్లు సమాచారం. వ్యాధికారక ప్రభావాలను అధ్యయనం చేసేందుకు హెల్త్‌చైనీస్ శాస్త్రవేత్తలు కొత్త వైరస్ ఎబోలాను సృష్టించినట్లు తెలుస్తోంది. ఎబోలా వైరస్‌ను పోలిన ఈ కొత్త సింథటిక్ వైరస్‌ను ఇటీవల దాదాపు 10 చిట్టెలుకలపై పరీక్షించారు. టీకా వేసిన 3 రోజుల తర్వాత చిట్టెలుకలలో తీవ్రమైన లక్షణాలు కనిపించడం ప్రారంభించాయని నివేదికలు చెబుతున్నాయి. మల్టీ ఆర్గాన్ ఫెయిల్యూర్ కారణంగా మూడు రోజుల్లోనే మృతి చెందినట్లు సమాచారం. ఈ చిట్టెలుకలు చనిపోయిన తర్వాత, పరిశోధకులు వాటి అవయవాలను పరిశీలించగా.. వైరస్ ను వాటి శరీరంలోకి పంపించినప్పుడు చిట్టెలుక కళ్లకు ఇన్ఫెక్షన్ సోకిందని, దాని కారణంగా వాటి దృష్టి బలహీనంగా మారిందని గమనించారు. గుండె, కాలేయం, ఊపిరితిత్తులు, మూత్రపిండాలు, ప్రేగులు, మెదడు వంటి కణజాలాలలో వైరస్ పేరుకుపోతుందని.. ఎబోలా వైరస్ లాగా ఇది శరీరంలోని కణాలకు సోకుతుందని తాజా అధ్యయనంలో వెల్లడైంది. ప్రస్తుతం ఈ వైరస్ వల్ల ప్రయోజనాలు, ఇంకా ఎలాంటి ప్రాణహాని కలుగుతుందోనని సర్వత్రా తీవ్ర చర్చ మొదలైంది. ఈ భయంకరమైన వైరస్ బారి నుండి విరుగుడు కనిపెట్టేందుకు అగ్రరాజ్య శాస్త్రవేత్తలు పరిశోధనలు చేస్తున్నారు. ఇదిలా ఉంటే 2014 నుంచి 2016 మధ్యకాలంలో ఆఫ్రికన్ దేశాలలో ఎబోలా వైరస్ ప్రజలపై తీవ్ర ప్రభావం చూపింది. వైరస్ బారిన పడి వేలాది మంది ప్రాణాలు కల్పోయారు.

## ధూమపానం ఆరోగ్యానికి హానికరం వాపింగ్ (ఈ సిగిరెట్) కూడా..

**హైదరాబాద్, మే 30 (జనంసాక్షి) :** ధూమపానం ఆరోగ్యానికి హానికరమని కామినేని హాస్పిటల్స్ (ఎల్బీ నగర్) కన్సల్టెంట్ వైద్యులు శ్రీకృష్ణ రాఘవేంద్ర బొడ్డు తెలిపారు. వాపింగ్ (ఈ సిగరెట్) కూడా ప్రమాదకరమేనని పేర్కొన్నారు. ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం మే 31వ తేదీన పురస్కరించుకొనిఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ రెండూ సమాజంలో ప్రబలంగా ఉన్న అలవాట్లు అన్నారు. ఇవి వ్యక్తుల ఆరోగ్యంపై దుష్ప్రభావం చూపుతాయన్నారు. యువతలో వాపింగ్ అలవాటుగా మారిందన్నారు. దీర్ఘకాలిక ప్రభావాలను అర్థం చేసుకోకుండా పురుషులు, స్త్రీలు వాడుతున్నారన్నారు. ధూమపానం అలవాటు ఉన్న వ్యక్తులు వాపింగ్‌ను మంచి ప్రత్యామ్నాయంగా చూస్తున్నారన్నారు. శాస్త్రీయ అధ్యయనాలు పరిశీలిస్తే వాపింగ్, ధూమపానం రెండూ ఆరోగ్యానికి హానికరమేనన్నారు.

# జుక్కల్ ఎమ్మెల్యేకి మంత్రి పదవి ఇవ్వాలి



**బిచ్కుంద, మే30 (జనంసాక్షి)** కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యేకు క్యాబినెట్లో చోటు ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు తెలిపారు. గురువారం నాడు బిచ్కుందలో వారు మాట్లాడుతూ 1957లో జుక్కల్ అసెంబ్లీ సెగ్మంట్ ఏర్పడగా అప్పటి నుండి ఇప్పటి వరకు జుక్కల్ నియోజకవర్గానికి ఎలాంటి మంత్రి పదవి దక్కలేదని, 1978లో జుక్కల్ ఎస్సీ రిజర్వేషన్ గా నియోజకవర్గంగా గుర్తింపు పొందిందని, గత 46 సంవత్సరాలుగా నియోజకవర్గానికి మంత్రి పదవి దక్కలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెనుకబడిన జుక్కల్ నియోజకవర్గ ప్రాంతం ఎమ్మెల్యేకు మంత్రి పదవి దక్కితే అభివృద్ధి చెందుతుందని హర్షం వ్యక్తం చేశారు. మంత్రి పదవి ఉన్న నియోజకవర్గం అభివృద్ధిపథంలో నడుస్తాయని తెలియజేశారు. ఇందుకోసమే ఇప్పటివరకు జుక్కల్ నియోజకవర్గ అభివృద్ధి వెనుకబడి ఉందని స్పష్టం చేశారు. ఈసారి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలించి క్యాబినెట్ మంత్రి పదవిలో తీసుకోగలరని విజ్ఞప్తి చేస్తున్నామని ప్రకటించారు. జుక్కల్ నియోజకవర్గ పరిధిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువత రాత్రనక పగలనక, గత ప్రభుత్వానికి లొంగకుండా నిర్భయంగా పార్టీ గెలుపునకు అహర్నిశలు శ్రమించి గెలిచేందుకు కృషి చేశామని వారన్నారు. కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ యూత్ కార్యదర్శి భాస్కర్ రెడ్డి, ఖద్గాం తాజా మాజీ సర్పంచ్ జీవన్, సోషల్ మీడియా కాళోజీ విఠల్ రావు, రిజ్వాన్, మసూద్, బిచ్కుంద నిహాల్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బడుల పునఃప్రారంభానికి ముందే పనులన్నీ పూర్తికావాలి

### కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు
### ఆయా పాఠశాలల్లో కొనసాగుతున్న పనుల తనిఖీ



**నిజామాబాద్ బ్యూరో, (జనంసాక్షి, మే 30) :** నూతన విద్యా సంవత్సరం ప్రారంభం అయ్యే నాటికే ప్రభుత్వ బడులలో మౌలిక సదుపాయాల కల్పన పనులన్నీ పూర్తి చేయించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులను ఆదేశించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో ఆయా ప్రభుత్వ పాఠశాలల్లో కొనసాగుతున్న పనులను కలెక్టర్ గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. డిచ్పల్లి మండలం అమృతాపూర్ క్యాంప్ లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలతో పాటు, జక్రాన్పల్లి మండలం అర్గుల్, లక్ష్మాపూర్ గ్రామాల్లోని ప్రైమరీ స్కూళ్లను, మునిపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ సందర్శించి పనులను నిశితంగా పరిశీలన జరిపారు. కిచెన్ షెడ్లు, టాయిలెట్స్, ఫ్లోరింగ్, తరగతి గదులు, పైకప్పు, డిజిటల్ క్లాస్ రూమ్ లు, నీటి సంపు, వాటర్ ట్యాంక్ తదితర వాటిని పరిశీలించా2రు. మంజూరైన వాటిలో ఇప్పటివరకు ఎన్ని పనులను పూర్తి చేశారు, ఎన్ని నిధులు వెచ్చించారు, ఇంకా ఎన్ని పనులు పూర్తి కావాల్సి ఉంది తదితర వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. వివిధ దశలలో కొనసాగుతున్న పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టి వీలైనంత త్వరగా పూర్తి చేయించాలని ఆదేశించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ మరో వారం, పది రోజులలోపు ఏ ఒక్క పని పెండింగ్ లేకుండా పూర్తి చేయించాలని అన్నారు. పాఠశాలల ఆవరణలో మురుగు జలాలు, వర్షపు నీరు నిలువ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పెచ్చులు ఊడిన పైకప్పుకు కెమికల్ ట్రీట్మెంట్ చేసిన మీదట పూర్తి స్థాయిలో మరమ్మతులు జరిపించాలని, లీకేజీలు ఏర్పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ప్రతి బడిలో విద్యార్థిని, విద్యార్థులకు రక్షిత మంచి నీరు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. బడుల పునః ప్రంరభానికి ముందే జిల్లా వ్యాప్తంగా గల అన్ని ప్రభుత్వ పాఠశాలలను గ్రామ పంచాయతీ కార్మికుల సహాయంతో శుభ్రం చేయించాలని అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్, డీఈఓ దుర్గాప్రసాద్, మండల ప్రత్యేక అధికారి యోహాన్, పంచాయతీరాజ్ ఈ.ఈ శంకర్ తదితరులు ఉన్నారు.

# మద్దికుంటలో క్షయ గుర్తింపు శిబిరం



**ముస్తాబాద్, మే 30 (జనంసాక్షి) :** ముస్తాబాద్ మండలం మద్దికుంట ఆరోగ్య ఉపకేంద్రం ఆవరణలో మండల వైద్యాధికారిని డాక్టర్ గీతాంజలీ అద్వర్యంలో క్షయ వ్యాధి గుర్తింపు శిభరం నిర్వహించారు.మద్దికుంట ప్రజలకు పరీక్షలు నిర్వహించగా 05 మందికి వ్యాధి నిర్ధారణ చేసి పలు సూచనలు జాగ్రత్తలు చెప్పారు. సుమారుగా 12 మంది అణిమానితుల నుండి తేమడా సేకరించి పోతుగల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ల్యాబ్ కి పంపించారు. డాక్టర్ గీతాంజలి మాట్లాడుతూ క్షయ వ్యాధి అనేది అంటువ్యాది అని వ్యాధి ఉన్నవారీ నుండి మరొకరికి సోకే అవకాశం ఉంది అని అలాంటి అణిమానితుల నుండి మరొకరికి సంక్రమించకుండా. పేస్ మాస్క్ ధరించాలని అలాగే పౌష్టిక ఆహారం తీసుకుంటూ వ్యాయామం చేస్తూ వ్యాధి నిరోధక శక్తి పెంచుకుంటే క్షయ ను దూరం చేయవచ్చని తెలుపారు. ఈ కార్యక్రమంలో టీబీ నోడల్ సూపర్వైజర్ సిహెచ్. ప్రసాద్ ఎంఎల్‌హెచ్ పి రమ్య, ఏఎన్ఎం విజయ నిర్మల, ఆశ వర్కర్లు రమణ, జమున పాల్గొన్నారు.

# న్యాయం చేయాలని ఆర్డీఓకి వినతి



**ఆర్మూర్, మే 30 (జనంసాక్షి):** కోట ఆర్మూర్‌లో నాగగీత నానమ్మ తొగర్ల రాజు భాయి ద్వారా వచ్చిన వారసత్వ అసైన్మెంట్ భూమిని గోవర్ధన్ అక్రమంగా పట్టా చేసుకున్నందున రద్దుచేసి న్యాయం చేయాలంటూ వారి కుటుంబ సభ్యులు ఆర్మూర్ ఆర్డీవో రాజా గౌడ్‌కి వినతి అందించారు. గురువారం బాధితురాలు ఆర్మూర్ ఆర్డీవో కార్యాలయంలో కలిసి సమస్యకు పరిష్కారం చూపాలంటూ వేడుకున్నారు. కొటార్మూర్‌లోని ఏడవ వార్డులో 202/ఎఫ్ లో 28 గుంటల స్థలం తన నాన్నమ్మ పేరా ఉందన్నారు. వారసత్వం కింద తనకు భూమి రావాల్సి ఉండగా తండ్రి పుచ్చుల గంగాధర్ ఆస్తి ఇవ్వడానికి నిరాకరించాడని చెప్పారు. దీంతో తాను కోర్టును ఆశ్రయించగా 2010లో ఆస్తిని మూడు భాగాలుగా విభజించాలని న్యాయమూర్తి తీర్పు ఇచ్చారన్నారు. తనకు న్యాయంగా రావలసిన వాటా ఇవ్వకుండా తండ్రి గంగాధర్ అక్రమంగా అతని పేరుపై పట్టా మార్పిడి చేసుకుని రియల్ ఎస్టేట్ వ్యాపారికి విక్రయించారన్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారి సర్వేనెంబర్ 202/ఎఫ్ లో ఉన్న సర్వే నంబర్ ను 202/5గా మార్చారన్నారు. అసైన్మెంట్ భూమిలో పట్టాదారు పేరు మార్చడానికి వీలుండదన్నారు. అయితే గోవర్ధన్ పేరు పై అసైన్మెంట్ భూమిని పట్టా చేసుకున్నారని తెలిపారు. సర్వే నంబర్ ను మార్చడం, అసైన్మెంట్ భూమిలో ఏ విధంగా పేరు మార్చుకొని పట్టా చేసుకున్నారో విచారణ జరిపి చర్యలు చేపట్టాలని ఆమెతో పాటు కుటుంబ సభ్యులు కోరారు. ఈ భూమి విషయంలో విచారణ చేసి తన భూమిని ఇప్పించి న్యాయం చేయాలని కోరారు.

# కార్మిక కుటుంబానికి బలరాముడి భరోసా





సింగరేణిలో మొట్టమొదటి సారి ఒక సీఎండీ స్థాయి అధికారి ప్రమాదంలో మృతిచెందిన కార్మికుడి కుటుంబంతో స్వయంగా వచ్చి కలిసి, ఒక తండ్రి, అన్నలా మొదటిసారి భరోసా ఇచ్చారు. జీడీకే 11 ఇంక్లైన్ లో జరిగిన ప్రమాదంలో ప్రతాప్ అనే కార్మికుడు మరణించాడు. వార్త విన్న వెంటనే సీఎండీ ఎన్.బలరాం స్పాట్ కు హడావిడిగా చేరుకున్నారు. కార్మికుడి మృతదేహానికి నివాళులు అర్పించారు. ప్రతాప్ కుటుంబంను కలిసి ముందు కూర్చుని ఓదార్చారు. న్యాయం చేస్తానన్నారు. ఆదుకుంటానన్నారు. ప్రమాదంపై విచారణ, తదితరములు జరుగుతాయి. యూనియన్ నేతల స్టేట్మెంట్లు, ఖండనలు, డిమాండ్లు, పరామర్షలు ఒక ఎత్తు అయితే, ఒక సీఎండీ అధికారి స్థాయిలో నేరుగా వచ్చి కుటుంబానికి భరోసా ఇవ్వడం, కాంగ్రెస్ ప్రభుత్వం లో కొత్త విషయమే!సీఎండీ అంటే బలరాం లా ఉండాలి, అనే టాక్ మొదలు అయి ఐదు నెలలు అయ్యింది. బలరాం అధికారి మాత్రమే కాదు, ఒక మంచి, మానవత్వం ఉన్న మనిషిగా పేరున్న, డౌన్ టూ ఎర్త్ సీఎండీ గా పేర్కొనక తప్పదు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం లో సింగరేణి సీఎండీ గా ఉన్న నడిమెట్ల శ్రీధర్ బతికున్న కార్మికుడినే కలువక పోయేవాడు, ఇక మరణించిన కార్మికుల కుటుంబం కోసం కనీసం సానుభూతి ప్రకటన కూడ చేసే వాడు కాదు!ఆయన ఒక తానా షాహీ లా ఉండేవాడు కాదు,సీఎం రేవంత్ రెడ్డి రాగానే అతన్ని సింగరేణి నుంచి తీసేసారు. ఆయన ను వెనక్కి తీసుకుని ఐఆర్ఎస్ అధికారి అయిన బలరాం ను సీఎండీ గా నియమించారు. చాలా మంచి పని చేశారు. సింగరేణి భవిష్యత్తు బలరాం నేత్రుత్వంలో ఉజ్వలంగా ఉండే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటికే ఆదిశన ప్రణాళికలు మొదలు అయ్యాయి. ప్రమాదాలు అరికట్టే చర్యలు ఏక కాలంలో బలరాం తీసుకోవాలి!అందుకోసం ప్రమాదాల మీద సమీక్ష సమావేశాలు జరుపాలి. సేఫ్టీ కమిటీ సమావేశాలు నిర్వహించాలి! సింగరేణిని ఆక్సిడెంట్ ఫ్రీగా ముందుకు తీసుకుని వెళ్ళాలి! ఆ దిశ న పయనించాలని విజ్ఞప్తి!సీఎండీ బలరాం అంటే ఒక ఆత్మస్థైర్యం, భరోసా కావాలి అని కోరుకుందాం.

**ఎండి. మునీర్**
**సీనియర్ జర్నలిస్ట్,**
**9951865223**



# ఉక్కుపై అంతర్జాతీయ సదస్సు

### రాంచీలో నిర్వహించబడిన క్యాపిటల్ గూడ్స్ (ఐకాన్స్ 24)పై ఫోకస్

**రాంచీ, మే 30 (జనంసాక్షి) :** భారత ప్రభుత్వం ఉక్కు మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో సెయిల్‌తో పాటు మెకాన్ లిమిటెడ్ ఉక్కుపై రెండు రోజుల అంతర్జాతీయ సదస్సును నిర్వహిస్తోంది (ఐకాన్స్-2024): 30, 31 మే 2024న రాంచీలో క్యాపిటల్ గూడ్స్‌పై దృష్టి పెట్టండి. కొత్త భాగస్వామ్యాలను పెంపొందించడానికి, వినూత్న పరిష్కారాలను అన్వేషించడానికి మరియు ఉక్కు పరిశ్రమ భవిష్యత్తును ముందుకు తీసుకెళ్లడానికి సాంకేతిక ప్రొవైడర్లు, ఉక్కు ఉత్పత్తిదారులు, తయారీదారులు, విద్యావేత్తలు మరియు మరిన్నింటితో సహా ఉక్కు పరిశ్రమలోని ప్రకాశవంతమైన మనస్సులను మరియు ప్రముఖ వాటాదారులను ఒకచోట చేర్చడం ఈ సదస్సు లక్ష్యం. మెకాన్ సీఎండి సంజయ్ కుమార్ వర్మ, ప్రముఖులందరికీ స్వాగతం పలికి, సమావేశ సందర్భాన్ని నిర్దేశించారు. కాన్ఫరెన్స్ ప్రారంభ సెషన్‌లో స్టీల్ గోల్ సెక్రటరీ నాగేంద్ర నాథ్ సిన్హా, ఫైనాన్షియల్ అడ్వైజర్, సెక్రటరీ సుకృతి లిఖి, జాయింట్ సెక్రటరీ అభిజిత్ నరేంద్ర, జాయింట్ సెక్రటరీ డాక్టర్ సంజయ్ రాయ్, ఎన్ఎండిసి సీఎండి అమితవ ముఖర్జీ, మొయిల్ సీఎండి అజిత్ కుమార్ సక్సేనా, మెకాన్ డైరెక్టర్ కమర్షియల్ అడిల్ చార్జ్, సీఎండి సంజయ్ కుమార్ వర్మ, సెయిల్ చైర్మన్ అమరేందు ప్రకాష్ తదితరులు ఈ సమావేశంలో ప్రసంగించారు. ప్రత్యేక ఉపన్యాసంలో, గోల్ సెక్రటరీ నాగేంద్ర నాథ్ సిన్హా మాట్లాడుతూ.. భారతదేశంలో నెలకొల్పబడుతున్న ఉక్కు ప్రాజెక్టులకు నేడు ఖచ్చితమైన ప్రాజెక్ట్ ప్రణాళిక, సకాలంలో అమలు చేయడం అతిపెద్ద సవాళ్లలో ఒకటిగా మారిందని అన్నారు. ఉక్కు ప్రాజెక్టులను ఆరోగ్యంగా ఉంచేందుకు, వాటి దీర్ఘకాలిక స్థిరత్వం కోసం మా ప్రాజెక్టులను సకాలంలో అమలు చేయడానికి వినూత్న మార్గాలను కనుగొనాల్సిన అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు. భారీ పరిశ్రమల రంగం పునరుద్ధరణకు కొత్త పని విధానాలు, కొత్త ఆలోచనలు, కొత్త ప్రతిభావంతులను చేర్చుకోవాల్సిన అవసరం ఉందని కూడా ఆయన నొక్కి చెప్పారు. అభిజిత్ నరేంద్ర మాట్లాడుతూ.. ఉక్కు ఉత్పత్తిలో మనం రెండవ స్థానంలో ఉన్నప్పటికీ, ఉక్కు పరిశ్రమ కోసం యంత్రాలను తయారు చేయడంలో మనకు పరిమితులు ఉన్నాయని అన్నారు. అన్ని వాటాదారులతో కూడిన పర్యావరణ వ్యవస్థను రూపొందించాలని ఆయన నొక్కి చెప్పారు. ఎన్ఎండిసీ సీఎండి.. భారతదేశం 5వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ అని, మనది అత్యంత యువ, శక్తివంతమైన దేశం అని పేర్కొన్నారు. భారతదేశం ప్రాథమికంగా సేవా రంగ ఆధారిత దేశం. తయారీ రంగం గణనీయంగా వృద్ధి చెందాలి మరియు ప్రాంతాలను వర్గీకరణగా గుర్తించాలి. మధ్య స్థిరమైన పరస్పర చర్య అవసరమన్నారు.





# ప్రముఖ విద్యావేత్తలతో ఉపాధ్యాయ శిక్షణా తరగతులు

- పారమిత విద్యా సంస్థల అధినేత డా.ఇ.ప్రసాద రావు




కరీంనగర్ బ్యూరో, మే 30 (జనం సాక్షి) : పద్మనగర్ లోని పారమిత విద్యాసంస్థలలో ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న ఉపాధ్యాయ వేసవి శిక్షణా తరగతులలో భాగంగా 2024 - 25 విద్యాసంవత్సరాన్ని పురస్కరించుకుని అనుభవజ్ఞులైన విద్యావేత్తలతో వేసవి శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నామని పారమిత పాఠశాలల అధినేత డాక్టర్ ఇనుగంటి ప్రసాదరావు తెలిపారు. ఈ శిక్షణ తరగతులకు ముఖ్య అతిథులుగా ప్రముఖ విద్యావేత్తలు ప్రొఫెసర్ డాక్టర్ హరీష్ చౌదరి, ప్రొఫెసర్ డా.రాజారాం విచ్చేసి ఉపాధ్యాయులకు సలహాలు సూచనలిచ్చారు. ప్రొఫెసర్ డాక్టర్ హరీష్ చౌదరి ఐఐటి ఢిల్లీలో మేనేజ్‌మెంట్ స్టడీస్ విభాగంలో ప్రొఫెసర్‌గా విధులను నిర్వహిస్తున్నారు. డిపార్ట్‌మెంట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్, డన్‌లప్ ఇండియా లిమిటెడ్, ఎన్ ఐఐటి, ఆర్ ఎఎజి స్టమ్స్ వంటి కంపెనీలలో తన సేవలను అందించారు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, బిహేవియరల్ సైన్సెస్ వంటి రంగాలలో 100కి పైగా శిక్షణా కార్యక్రమాలను నిర్వహించారు. జాతీయ, అంతర్జాతీయ జర్నల్స్‌లో పన్నెండు మంది పరిశోధకులకు మార్గనిర్దేశం చేశారు. ఆస్ట్రేలియా, ఫిన్లాండ్, యుకె, యుఎస్ఎ, జర్మనీ, ఇటలీలోని పాఠశాలలకు పాఠశాల ప్రధానోపాధ్యాయుల ప్రతినిధి బృందాలకు నాయకత్వం వహించారని, ప్రొఫెసర్ రాజారాం మూడు దశాబ్దాలుగా విద్యారంగంలో విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. శిక్షకుడు, పరిశోధకుడుగా అతను చురుకైన అభ్యాస పద్ధతులను అన్వేషించారని, నిపుణుల వ్యవస్థలు, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, బిహేవియరల్ సైన్సెస్ వంటి రంగాలలో 100కి పైగా శిక్షణా కార్యక్రమాలను నిర్వహించారు. ఎన్సిఆర్టి (1996 - 2016) విద్యావిదానానికి ఐసిటి వివిధ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడంలో (రేడియో, టెలివిజన్, ఆడియో , వీడియో, వెబ్ , ఇంటరాక్టివ్ మల్టీమీడియా అప్లికేషన్‌లతో) చొరవ చూపించారని తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులు విధ్యార్థులలో దాగి ఉన్న నాయకత్వ లక్షణాలను, ఆత్మ విశ్వాసాన్ని, మూర్తి మత్వ అభివృద్ధిని ఎలా పెంపొందించాలనే అంశాలతో పాటు ప్రతి విద్యార్థి సామర్థ్యాన్ని సమూలంగా పరీక్షించి తద్వారా వారిలోని నిగూఢ పటిమను వెలికి తీస్తూ విద్యార్థి అన్నీ రంగాల్లో ఏ విధంగా అభివృద్ధి చెందించాలో సూచించారు. సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా విద్యార్థి శక్తి సామర్థ్యాలను ఎలా అంచనా వేయాలో దానికి అనుగుణంగా ఉపాధ్యాయుడు తీసుకోవలసిన జాగ్రత్తలతో పాటు ప్రతి తరగతి గదిని ఏ విధంగా పూర్తి స్థాయిలో సద్వినియోగ పరచుకోవాలో తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఛైర్మన్ డాక్టర్ ఇనుగంటి ప్రసాదరావు మాట్లాడుతూ విద్యావేత్తలు డాక్టర్ హరీష్ చౌదరి, డాక్టర్ రాజారాం ఇచ్చిన శిక్షణ విద్యార్థులకు అత్యున్నతమైన విద్యను అందించడానికి ఉపాధ్యాయులకు మార్గ నిర్దేశం చేస్తుందని సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన విద్యా వేత్తలను పారమిత యాజమాన్యం ఘనంగా సన్మానించారు. ఇట్టి కార్యక్రమంలో పారమిత విద్యాసంస్థల ఛైర్మన్ ఇ. ప్రసాదరావు, పాఠశాలల డైరెక్టర్లు, ప్రధానోపాధ్యాయులు, సమన్వయకర్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో విత్తనాల కొరత లేదు



- సరిపడా విత్తనాలు నిల్వలు ఉన్నాయి
- రైతులు ఎవరూ ఆందోళన చెంద వద్దు
- రాష్ట్ర ప్రభుత్వాన్ని అప్రదిష్టపాలు చేసేందుకు ప్రతిపక్షాల కుట్ర
- రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ చిన్నారెడ్డి
- వానాకాలం పంటలపై ప్రభుత్వ సన్నద్ధతపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో చిన్నారెడ్డి భేటీ

హైదరాబాద్, మే 30 (జనంసాక్షి) : రాష్ట్రంలో అన్ని రకాల పంటల విత్తనాల నిల్వలు సరిపడ ఉన్నాయని, విత్తనాల కొరత లేదని, అయితే రాష్ట్ర ప్రభుత్వాన్ని అప్రతిష్ట పాలు చేసేందుకు ప్రతిపక్ష పార్టీలు కుట్రలు చేస్తున్నాయని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ చిన్నారెడ్డి అన్నారు. రాష్ట్రంలో వానాకాలం సీజన్ (ఖరీఫ్)లో పండించాల్సిన పంటలపై ప్రభుత్వ సన్నద్ధతపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ చిన్నారెడ్డి గురువారం చర్చించారు. బంజారాహిల్స్ మంత్రుల అధికారిక నివాసంలో జరిగిన ఈ భేటీలో వానాకాలం వ్యవసాయ సీజన్ పై డాక్టర్ జీ చిన్నారెడ్డి మంత్రి తుమ్మలతో సుదీర్ఘంగా చర్చించారు. అన్ని రకాల పంటల సాగు కోసం వేయాల్సిన విత్తనాలు నిల్వలు సరిపడ ఉన్నాయని, విత్తనాల కొరతపై ప్రతిపక్ష పార్టీల నాయకులు కుట్ర పూరితంగా వ్యవహరిస్తూ ప్రభుత్వ ప్రతిష్టను దిగ జార్చేందుకు పన్నాగాలు పన్నుతున్నారని చిన్నారెడ్డి ఆరోపించారు. జిల్లాల్లో రైతులకు విత్తనాలు, ఎరువులు సకాలంలో అందించే బాధ్యత ఆయా జిల్లాల కలెక్టర్లు, జిల్లాల వ్యవసాయ అధికారులదేనని, ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షించాలని చిన్నారెడ్డి సూచించారు. ఈ భేటీలో వ్యవసాయ అధికారుల సంఘం జెఏసి చైర్మన్ బొమిరెడ్డి కృపాకర్ రెడ్డి, రిటైర్డ్ వ్యవసాయ అధికారులు పాల్గొని తమ అనుభవాలను పంచుకున్నారు.

# అధికారుల నిర్లక్ష్యం మూలంగానే కార్మికుని మృతి

- బాధ్యులైన అధికారులపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలి
- మృతుడి కుమారుడికి సూటబుల్ జాబు ఇవ్వాలి
- కోటి రూపాయల పరిహారం ఇవ్వాలి
- తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం డిమాండ్



మంచిర్యాల, (జనంసాక్షి) : ఆర్‌జీ-1 ఏరియాలోని లెవెన్ ఇంక్లైన్ గనిలో ప్రతాప్ అనే ఎల్ హెచ్ డి ఆపరేటర్ మృతికి సంబంధిత గాని అధికారులను బాధ్యులుగా చేస్తూ వారిపై హత్యాయత్నం కేసు నమోదు చేసి విచారణ జరపాలని తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దేవి సత్యం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ జైపాల్ సింగ్ నేతలు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం గోదావరిఖనిలోని సింగరేణి ప్రధాన ఆసుపత్రికి వచ్చి మృతుడి కుటుంబాన్ని కలిసి పరామర్శి మృతి చెందిన కార్మికునికి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా సింగరేణి హాస్పిటల్ కి విచ్చేసిన సింగరేణి మేనేజింగ్ అండ్ డైరెక్టర్ ఎన్ బలరాం నాయక్ ను కలిసి కార్మికుడికి వచ్చే బెనిఫిట్స్ అన్ని కూడా ఇవ్వాలని కోరగా దానికి స్పందించిన చైర్మన్ 15 రోజుల్లోగా కార్మికునికి వచ్చే బెనిఫిట్స్ పూర్తిస్థాయిలో ఇస్తామని వారి కుటుంబానికి, సూటబుల్ జాబ్ ఇస్తామని హామీ ఇవ్వడం జరిగింది. దీనికి రాతపూర్వకంగా రాసి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా బాధ్యులైన అధికారుల పైన క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గోదావరిఖని ఏరియా ప్రచార కార్యదర్శి చంద్రశేఖర్ రాయపోషం,తది తరులు ఉన్నారు.

# ఇడ్లీ పిండిలో బొద్దింకలు.. బూజు పట్టిన చికెన్

- హానికరమైన కృత్రిమ రంగులు
- మళ్లీ మళ్లీ వాడిన ఆయిల్
- పలు హెూటల్ యజమానులకు నోటీసులు
- హనుమకొండలో ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు



వరంగల్ బ్యూరో, మే 30 (జనం సాక్షి) : హనుమకొండ జిల్లాలో రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ కమిషనర్ ఆదేశాల ప్రకారం ఫుడ్ సేఫ్టీ స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా జ్యోతిర్మయి జోనల్ ఫుడ్ కంట్రోలర్ ఆధ్వర్యంలో వివిధ జిల్లాలో ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్స్ బృందంతో కలిసి గురువారం తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలో పలు ఆసక్తికరమైన విషయాలు బయటపడ్డాయి. పట్టణంలోని అరణ్య మరియు జంగల్ తీమ్ రెస్టారెంట్ నందు రిఫ్రిజిరేటర్ లో ఫుడ్ సేఫ్టీ ప్రమాణాల ప్రకారం సరైన ఉష్ణోగ్రతను మైంటైన్ చేయకపోవడమ్, ఫుడ్ గ్రేడ్ లేని ప్లాస్టిక్ కవర్లలో భారీగా మాంసపు ఉత్పత్తులను నిలువ చేసి, హానికర ప్రమాదకరమైన రంగులను కలిపిన పన్నీరు, తుప్పుపట్టిన వంట పాత్రలను వంటలు తయారు చేయడానికి ఉపయోగించి ఫంగస్ బూజు పట్టిన కూరగాయలను గుర్తించారు. ఈ క్రమంలో హెూటల్ యాజమాన్యం పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ అప్పటికప్పుడు 26 కేజీల మాంసపు ఉత్పత్తులను ధ్వంసం చేసి నోటీసులు జారీ చేశారు. బస్టాండ్ సమీపంలోని శ్రేయ హెూటల్ నందు తనిఖీ చేయగా కృత్రిమ హానికరమైన రంగులను చికెన్ కబాబ్స్ మరియు తదితర మాంసపు ఉత్పత్తులకు తదితర ఆహార పదార్థాలలో కలిపి, అపరిశుభ్ర వాతావరణంలో ఆహారం తయారు చేసి అమ్ముతూ ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్న సదరు హెూటల్ యాజమాన్యంకు ఎఫ్ ఎస్ ఎస్ ఏ చట్టానికి సంబంధించిన నోటీసులను జారీ చేసి, సుమారు 11 కేజీల రంగు కలిపిన, బూజు పట్టిన చికెన్, ప్రిపేర్ ఫిష్ టిక్క,అపరిశుభ్ర వాతావరణంలో నిలువ ఉంచడం గుర్తించారు. బొద్దింకలతో కూడిన ఇడ్లీ పిండి, బెల్లం, ధ్వంసం చేసి నోటీసులు అందజేశారు. అట్లాగే హన్మకొండ చౌరస్తాలోని అశోక హెూటల్( కాకతీయ హెూటల్స్ ప్రైవేట్ లిమిటెడ్) ను తనిఖీ చేయగా హానికరమైన కృత్రిమ రంగులను కలిపిన ఆహారపదార్థాలను గుర్తించడంతోపాటు భారీగా రంగు డబ్బాలను, మళ్లీ మళ్లీ కాల్చిన రీ యూజుడ్ 10 లీటర్ల మంచి నూనెను, కాలం చెల్లిన కసూరి మేతి, ఎవరెస్టు చికెన్ మసాలాలు, కాల పరిమితి చెందిన సాస్ బాటిల్స్ ను గుర్తించి ధ్వంసం చేసి, అనుమానిత కల్తీ ఆహార పదార్థాలైన బ్యాచ్ నెంబర్ మ్యానుఫ్యాక్చరింగ్ డేట్ లేకుండా స్టోర్ రూమ్ లో నిల్వ ఉంచిన 5,500 విలువగల 17 నూడుల్స్ ప్యాకెట్లను, 28 సోంపు ప్యాకెట్లను సీజ్ చేసి, శాంపుల్స్ తీసి ప్రయోగశాలకు తరలించడం జరిగింది. అలాగే ప్లాస్టిక్ కవర్లలో నిలువ ఉంచిన చికెన్ స్వాధీన పరుచుకుని, శాంపిల్ యొక్క రిజల్ట్ ఆధారంగా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించడం జరిగినది. హెూటల్ యాజమాన్యానికి ఇంప్రూవ్మెంట్ నోటీస్ మరియు ఎఫ్ ఎస్ ఎస్ ఏ ఐ నోటీసులు జారీ చేయడం జరిగింది. ఈ స్పెషల్ డ్రైవ్ లో హనుమకొండ ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ పి వేణుగోపాల్ , వరంగల్ ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ సిహెచ్. కృష్ణమూర్తి, మహబూబ్ నగర్ జిల్లా ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ మనోజ్ కుమార్, నల్గొండ జిల్లా ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ పి. స్వాతి మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఏండ్లు గడుస్తున్నా ఎక్కడి సమస్యలక్కడే..!

- శివన్నగూడ రిజర్వాయర్ భూ నిర్వాసితుల దీనగాథ
- ఎకరా భూమికి ప్రభుత్వం ఇచ్చే నష్టపరిహారానికి 100 గజాల ఇల్లు స్థలమూ రాని దౌర్భాగ్య స్థితి
- ప్రాజెక్టు పనులను అడ్డుకుంటే అంతు చూస్తామని బెదిరిస్తున్న బడాయి రాజు



మర్రిగూడ, మే 30 (జనంసాక్షి) : అధికారం లేనప్పుడు అంతన్నారు ఇంతన్నారు.. మరి ఇప్పుడు మీకు ప్రజలు అధికారాన్ని కట్టబెట్టి ఐదు నెలలు కావస్తోంది. శివన్నగూడెం రిజర్వాయర్ భూ నిర్వాసితుల గోడును ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. ప్రాజెక్టు కోసం సర్వం కోల్పోయి రోడ్డున పడ్డ భూ నిర్వాసితులకు ఏమిచ్చినా వారి రుణం తీర్చుకోలేము. కడుపులో పెట్టి చూసుకోవాల్సిన భూ నిర్వాసితులను కాలితో తన్నుతున్న ప్రభుత్వం, ఇప్పుడున్న పరిస్థితులలో ప్రభుత్వం ఎకరానికి ఇచ్చే నష్టపరిహారంతో నేటి బహిరంగం మార్కెట్లో 100 గజాలు ఇల్లు స్థలం కూడా రాదు. మర్రిగూడ మండలంలోని శివన్నగూడెంలో 2015 మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ శంకుస్థాపన చేశారు. డిండి ఎత్తిపోతలో భాగంగా 1500 కోట్లతో 12 టీఎంసీల సామర్థ్యం గల శివన్న గూడ ప్రాజెక్టు నిర్మితమవుతుంది, ప్రాజెక్టు నిర్మాణంలో చర్లగూడెం, వెంకె పల్లి, తండాలు, నర్సిరెడ్డిగూడెం, ముంపుకు గురవుతున్నాయి. ఈ ప్రాంతంలో 2015లో ఒక ఎకరా భూమి నాలుగైదు లక్షలకు మించి లేదు, నష్టపరిహారం 4 లక్షల 15 వేల నుండి ఐదు లక్షల వరకు నష్ట పరిహారం ప్రభుత్వం నిర్ణయించింది, ప్రభుత్వం ఏకకాలంలో నష్ట పర్యాయమిస్తే రైతులు కొద్దిగా గొప్ప లాభపడేవారు, కానీ ప్రస్తుత వ్యవసాయ భూమి ధర 60 లక్షల నుండి కోటి రూపాయలు, ఒక గజం ఇల్లు స్థలం 5000 నుండి 10000 మీరు ఇంకా నష్టపోయారం చెల్లించకుండా కాలయాపన చేస్తే రైతుల ఇంకా పూర్తిస్థాయిలో నష్టపోతారు.

ఆర్‌అండ్‌ఆర్, పునరావసం, వ్యవసాయ భూముల నష్టపరిహారం, ఇండ్లు వాటి స్థలాలు నష్టపరిహారం ఇంకా వందమందికి పైగా లబ్ధిదారులున్నట్లు తెలుస్తుంది,చర్లగూడెం, వెంకె పల్లి, తండాలు, నర్సిరెడ్డిగూడెం, గ్రామాలు కోల్పోయిన వారికి పునరావసం వెంటనే కల్పించాలి, ప్రాజెక్టు పనులను అడ్డుకుంటే మంత్రి పేరు చెప్పి బడాయి రాజు భూ నిర్వాసితులను భయభ్రాంతులకు గురి చేస్తున్నాడు, ఇది మంత్రికి సంబంధించిన ప్రాజెక్టు మీ దిక్కున చోట చెప్పుకుండని భూ నిర్వాసితులపై దౌర్జన్యంగా చేస్తున్న ఆ కంపెనీకి చెందిన ఒక ఉద్యోగి, శివన్నగూడ ప్రాజెక్టు రాఘవ కంపెనీ ప్రస్తుత మంత్రి కి సంబంధించిన కంపెనీ అందువలన అధికారులు ఎవరూ అడ్డు చెప్పడం లేదు, ఇష్టారాజ్యంగా పనులు సాగుతున్నాయి, ప్రశ్నిస్తే అధికారులకు బదిలీల భయం పట్టుకుంది.

గతంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే భూ నిర్వాసితుల సమస్యలు మొత్తం పరిష్కరిస్తామని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చాలా సందర్భాలలో మాట ఇచ్చారు. ఎన్నికలలో భూ నిర్వాసితులను కడుపులో పెట్టుకొని చూసుకుంటానని హామీ ఇవ్వడం జరిగింది, మునుగోడు ఎమ్మెల్యేగా రాజగోపాల్ రెడ్డి గెలుపు పొందారు, అన్నట్టుగానే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది, అయినా నిర్వాసితుల సమస్యలు ఎందుకు పరిష్కారం కావడం లేదు, మునుగోడు ఎమ్మెల్యే ఒకానొక సందర్భంలో శివన్నగూడ రిజర్వాయర్ భూ నిర్వాసితులకు మల్లన్న ప్రాజెక్టు తరహా నష్టపరిహారం ఇస్తామని గతంలో చెప్పారు, ఆ తరహా నష్టపరిహారం భూ నిర్వాసితులకు అందిస్తే ఆ జన్మంతా మీకు రుణపడి ఉంటారని వారు అంటున్నారు. తక్షణమే తమకు రావలసిన నష్టపరిహారాన్ని వెంటనే అందించాలని భూ నిర్వాసితులు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని కోరుతున్నారు.



# స్లాట్ బుక్‌చేసిన రిజిస్ట్రేషన్ చేయని తహసీల్దార్

- తాతల కాలం నాటి ఆస్తిని కొడుకుల పేరు మీదకు మార్చాలంటే పేచీలు పెడుతున్న వైనం
- డాక్యుమెంట్లో సరిగ్గా లేవంటూ కార్యాలయం చుట్టూ తిప్పిస్తున్న వైనం
- ఆర్డీవో దృష్టికి తీసుకువెళ్లిన పట్టించుకోవటం లేదంటూ రైతుల నిరసన
- అనంతగిరి రెవెన్యూ కార్యాలయంలో సుమారు రెండు గంటల పాటు నిరసన
- ఎట్టకేలకు దిగొచ్చి రైతులకు రిజిస్ట్రేషన్ చేసిన అధికారులు



కోదాడ (జనంసాక్షి) : స్లాట్ బుక్ చేసుకున్న 24 గంటలలోపు రిజిస్ట్రేషన్లు చేయాల్సి ఉండగా అలా చేయకుండా కార్యాలయం చుట్టూ తిప్పించుకుంటూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తూ అనంతగిరి మండలం ఆవేదన వ్యక్తం చేస్తూ అనంతగిరి మండలం రెవెన్యూ కార్యాలయం ఆవరణలో రైతులు గురువారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా అనంతగిరి గ్రామానికి కి చెందిన రైతు సైదులు,శాంతినగర్ గ్రామానికి చెందిన రైతు పిచ్చమ్మ మాట్లాడుతూ మండలంలోని శాంతినగర్, త్రిపురవరం, అనంతగిరి మండల కేంద్రానికి చెందిన పలువురు రైతులు ధరణిలో ఉన్న భూమిని స్లాట్ బుక్ చేసుకుని రిజిస్ట్రేషన్ చేయాలని ఎమ్మార్వో వద్దకు వెళ్ళగా మీరు నోటరీ తీసుకురావాలని, ఆర్ఐ రిపోర్టు కావాలంటూ,పేచిలు పెడుతూ కార్యాలయం చుట్టూ గత మూడు రోజులుగా తిప్పిస్తున్నాడని వారు వాపోయారు. స్లాట్ బుక్ చేసుకున్న 24 గంటల లోపు రిజిస్ట్రేషన్ చేయాలని నిబంధన ఉన్నప్పటికీ ఆ నిబంధనను తుంగలో తొక్కి ఒక్కొక్క స్లాట్ కు 10వేల రూపాయలు లంచంగా అడుగుతున్నారని సదరు రైతులు బహిరంగంగానే చెప్పడం గమనార్హం.ఎమ్మార్వో ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని ఇదే విషయమై తనపై అధికారి ఆర్డీవో దృష్టికి తీసుకువెళ్లిన,ఆర్డీవో సైతం సదరు ఎమ్మార్వో పై ఆగ్రహం వ్యక్తం చేసి వెంటనే రైతులకు రిజిస్ట్రేషన్ చేయాలని ఆదేశాలు ఇచ్చిన ఆదేశాలను బేఖాతలు చేస్తున్నారని వారి ఆరోపించారు. పైగా ఆర్డీవోకి నాపై ఫిర్యాదు చేస్తారా మీరు కలెక్టర్ వద్దకు వెళ్లిన సీఎం వద్దకు వెళ్లిన నేను ఇక్కడ ఏం చెప్పానో అదే జరుగుతుందని చెబుతూ రైతుల పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.దీంతో విసుకు చెంది నిరసన కార్యక్రమం చేపట్టినట్లుగా వారు తెలిపారు. ఇదే విషయమై మండల సిపిఐ పార్టీ కార్యదర్శి బద్దం కృష్ణారెడ్డి మాట్లాడుతూ రైతులను ఈ విధంగా ఇబ్బందులకు గురిచేయడం సరికాదన్నారు.స్లాట్ బుక్ చేసుకుని తల్లిదండ్రుల పేరు మీద ఉన్న ఆస్తులను కొడుకులకు మార్చుకోవాలంటే, ఇన్ని రకాల అభ్యంతరాలు తెలపడం రైతులను ఇబ్బందులకు గురి చేయటం, సదరు ఎమ్మార్వో కి అనుకూలంగా ఉన్న వారి స్లాట్ లో వెంటనే బుక్ చేయడం, అనుకూలంగా లేని వారి స్లాట్లను నిలిపివేయడం సరైన విధానం కాదన్నారు. తల్లిదండ్రుల పేరు మీద ఉన్న ఆస్తులను కొడుకుల పేరు మీదకే మార్చడానికి ఎమ్మార్వో తీవ్ర అభ్యంతరం పెట్టడంపై, రైతులకు మద్దతు తెలుపుతూ సిపిఐ తరఫున నిరసన కార్యక్రమంలో పాల్గొన్నట్లుగా తెలిపారు. సుమారు రెండు గంటల పాటు నిరసన కార్యక్రమం చేపట్టిన అనంతరం కార్యాలయంలోని అధికారులు బయటికి వచ్చి సదరు రైతులకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు.ఇదే విషయమై తహసిల్దార్ రవికుమార్ ను వివరణ కోరగా నాపై వచ్చిన ఆరోపణలు నిరాధారమైనవి, నిరూపిస్తే రాజీనామా కైనా సిద్ధమని తెలిపారు. అవాంతరాలు లేకుండా రైతులకు న్యాయం చేసేలా కృషి చేస్తున్నామన్నారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370